www.velthuru.com

RNI TEL TEL/ 2019 / 78609


గురువారం

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి। 1, ఫిబ్రవరి 2024

సంపుటి: 5 సంచిక: 253, పేజీలు: 12, వెల: రూ.5/-




ఐయన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులుగా

## డాక్టర్ మురహరి బుద్ధారం



2లో



## నేడు పార్లమెంట్‌కు మధ్యంతర బడ్జెట్

- కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాకనే పూర్తిస్థాయి బడ్జెట్
- పాతపద్ధతినే తామూ కొనసాగిస్తున్నాం
- అభివృద్ధి చెందుతున్న దేశానికి అనుగుణంగా బడ్జెట్
- మీడియా సమావేశంలో వెల్లడించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి31 (వెలుతురు):** కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తి స్థాయి బ్జడెట్ ను ప్రవేశపెడతామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతుండటం, ఇది ఎన్నికల సంవత్సరం కావడంతో ఈసారి మధ్యంతర

మిగతా.. 2లో

## ఫిబ్రవరి 15 వరకు చలాన్ల గడువు పొడిగింపు

**హైదరాబాద్,జనవరి31 (వెలుతురు):** తెలంగాణలో ట్రాఫిక్ ఛలాన్ల రాయితీ గడువును మరోసారి పెంచారు. ఫిబ్రవరి) 15వ తేదీ వరకు పొడిగిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. తొలుత పొడిగింపు ఉండదని అధికార వర్గాలు వెల్లడించినా.. పొడిగింపు వైపే ప్రభుత్వం మొగ్గు చూపించినట్లు స్పష్టమవుతోంది. ఇదిలా ఉంటే.. గత ఏడాది డిసెంబర్ 27వ తేదీ నుంచి పెండింగ్ చలాన్లను రాయితీతో చెల్లించేందుకు అవకాశమిచ్చారు. తొలుత పదిహేను రోజులపాటు అవకాశమిచ్చిన పోలీసులు ఆ తర్వాత జనవరి 10 నుంచి ఈ నెలాఖరు వరకు పొడిగించారు.




- 15,000 పోలీస్ ఉద్యోగాలు
- త్వరలోనే నోటిఫికేషన్..
- ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం
- టీఎస్‌పీఎస్సీని ఇప్పటికే ప్రక్షాళన చేశాం
- కేసీఆర్‌కు ప్రతిపక్ష హొదా కూడా దండగే
- కవితకు ఉద్యోగం లేకుంటే 'ఎమ్మెల్సీ' ఇచ్చారు
- నిరుద్యోగులకు ఉద్యోగాలను విస్మరించారు
- స్టాఫ్‌నర్సులకు ప్రభుత్వం ఉద్యోగాలివ్వడాన్ని
- ప్రశ్నిస్తున్న హరీశ్‌రావుకు గడ్డిపెట్టాలి
- కేసీఆర్ కుటుంబ సభ్యుల ఉద్యోగాలు తీశారు
- కాబట్టే నర్సులకు ఉద్యోగాలొచ్చాయి: రేవంత్
- ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాల అందజేత
- ట్రాఫిక్ హొంగార్డుల నియామకం
- మూడు నెలల్లోగా ప్రక్రియ పూర్తి చేయండి
- ఆలోగా ఇతర విభాగాల్లోని వారిని వాడుకోండి
- రద్దీ టైంలో లా అండ్ ఆర్డర్ పోలీసులనూ..
- ట్రాఫిక్ నిర్వహణపై ప్రణాళిక రూపొందించండి
- గ్రేటర్ హైదరాబాద్ ట్రాఫిక్‌పై సీఎం సమీక్ష

నిరుద్యోగులకు ఇచ్చినమాట

# నిలబెట్టుకుంటాం...

**హైదరాబాద్, జనవరి 31 (వెలుతురు):** త్వరలోనే 15 వేల పోలీసు ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేపట్టామని, అందులో భాగంగా కొత్తగా చైర్మన్‌ను, సభ్యులను నియమించామని తెలిపారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా నెరవేరుస్తుందని, ముఖ్యమంత్రిగా వారికి భరోసా ఇస్తున్నానని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా



నియమితులైన 6,956 మంది స్టాఫ్‌నర్సులకు బుధవారం ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలను అందించే కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గత కేసీఆర్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "గత ప్రభుత్వం వారి కుటుంబసభ్యుల ఉద్యోగాల గురించే ఆలోచించింది. 2019 ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ కుమార్తె కవితను అక్కడి ప్రజలు ఓడిస్తే.. ఉద్యోగంలేని కవితకు కేసీఆర్ వెంటనే ఎమ్మెల్సీ ఉద్యోగమిచ్చారు.

మిగతా.. 2లో



ఇక నుంచి గద్దర్ పేరుతో

## పురస్కారాలు

- నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు
- గద్దరన్నను సదా మదిలో నిలుపుకునే కార్యక్రమం
- ట్యాంక్‌బండ్‌పై విగ్రహ ఏర్పాటును పరిశీలిస్తాం
- గద్దర్ సంస్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం

**హైదరాబాద్, జనవరి31 (వెలుతురు):** తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి మరో సంచలన నిర్ణయం ప్రకటించారు. సినీ రంగానికి ఇచ్చే నంది అవార్డులపై కీలక నిర్ణయం తీసుకున్నారు. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన గద్దర్ జయంతి కార్యక్రమానికి సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా

మిగతా.. 2లో



## నేడు ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం

- స్పీకర్ ఛాంబర్‌లో ప్రమాణ కార్యక్రమం

**హైదరాబాద్, జనవరి 31 (వెలుతురు):** బీఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు శాసన సభకు చేరుకోనున్నారు. ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో కేసీఆర్ పూజలు చేయనున్నారు. అనంతరం సభాపతి గడ్డం ప్రసాద్ సమక్షంలో కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనున్నారు. తుంటికి ఆపరేషన్ కావడంతో డాక్టర్ల సూచన మేరకు కేసీఆర్ గత కొంతకాలంగా విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల కర్ర సాయంతో నడవగలుగుతున్నారు. ప్రమాణస్వీకార కార్యక్రమానికి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలందరినీ ఆహ్వానించారు. కెసిఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనుండడంతో

మిగతా.. 2లో



## మాజీ సిఎస్ సోమేశ్ కుమార్ భూమాయ..

- రంగారెడ్డి జిల్లా కొత్తపల్లిలో పడావు జాగా
- 25 ఎకరాల 19 గుంటలు కొన్న మాజీ సీఎస్
- రూ. 2 లక్షలకు ఎకరా చొప్పన కొన్నట్టు టాక్
- అక్కడ ఎకరం ధర రూ. 3 కోట్ల పైమాటే
- రైతుబంధులోనూ లక్షలు మింగినట్లు ప్రచారం

**హైదరాబాద్,జనవరి31 (వెలుతురు):** గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన అధికారుల బాగోతాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. తెలంగాణ మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ భూముల వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కొత్తపల్లి గ్రామంలో తాను కొనుగోలు చేసిన భూములపై ఇప్పటి వరకు రూ. 14,05,550 రైతుబంధు తీసుకున్నట్టు తెలుస్తోంది. పంటలుసాగు చేసేందుకు పెట్టుబడి సాయం కింద రైతులకు అందించింది. సోమేష్ కుమార్ ఆ భూమిని సాగు చేయకపోయినా రైతుబంధు తీసుకున్నారని సమాచారం. రెండు పంటలకు కలిపి సంవత్సరానికి రూ. 2,52,750 చొప్పున రైతుబంధు తీసుకున్నట్లు ఆధారాలు లభించాయి. ఆయన కొనుగోలు చేసిన25 ఎకరాల 19 గుంటలు భూమి మొత్తం రాళ్లు, గుట్టలు మాత్రమే ఉన్నట్లు తెలిసింది. సాగుకు అనువుగా లేకపోయినా.. రైతుబంధు కింద సాయం పొందినట్లు వెల్లడైంది. ఆయన కొనుగోలు చేసిన భూములతో పాటు ఆ చుట్టుపక్కల సాగుకు అనువు కానీ మొత్తం 150 ఎకరాలకు రైతుబంధు మంజూరైనట్లు తెలిసింది.

రంగారెడ్డి జిల్లా కొత్తపల్లిలోని 25 ఎకరాల భూమిని సోమేష్ కుమార్ కొనుగోలు చేశారు. 2018లో నలుగురు దగ్గర నుంచి ఈ భూమిని కొన్నట్టు తెలుస్తోంది. అక్కడ ఒక్కో ఎకరం రూ.3 కోట్లు పలుకుతుండగా.. ఎకరాకు రూ.2 లక్షలు మాత్రమే చెల్లించి ఖరీదైన భూమిని కారు చౌకకు దక్కించుకున్నట్టు తెలిసింది. ఈ భూమిని అతి తక్కువ ధరకే కొనుగోలు చేయటం వెనుక ఏదో జరిగి ఉంటుందనే చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో జోరుగా చర్చ సాగుతోంది.

మిగతా.. 2లో



## సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో స్వీకరించాం

- వికసిత భారతావనిని నిర్మించే లక్ష్యం
- గడచిన పదేళ్లలో ఎన్నో మైలురాళ్లు చేరుకున్నాం
- ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా మన బలాలు
- నారీశక్తి వందన్ అధినీయం బిల్లును ఆమోదించాం
- తొలిసారి నమో భారత్ రైలును ఆవిష్కరించాం
- ఆసియా క్రీడల్లో అద్భుత ఫలితాలు సాధించిన క్రీడాకారులు
- తెలంగాణలో గిరిజన వర్సిటీ ఏర్పాటు చేశాం
- 5జి నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తున్నాం
- ఉభయసభలను ఉద్దేశించిన ప్రసంగించిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, జనవరి 31 (వెలుతురు):** వికసిత భారతావనిని నిర్మించే పనిలో గడిచిన పదేళ్లలో ఎన్నో మైలు రాళ్లు చేరుకున్నామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా మన బలాలుగా మారాయని అన్నారు. తమ ప్రభుత్వం సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో చూస్తుందని.. దేశాభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆమె అన్నారు. నూతన పార్లమెంటు భవనంలో తనది తొలి ప్రసంగమని చెప్పారు. భారత సంస్కృతి సభ్యత ఎంతో చైతన్యవంతమైనదని గుర్తు చేశారు. పార్లమెంటు సమావేశాల ప్రారంభం సందర్భంగా ఆమె ఉభయసభలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా గత కొన్నేళ్లలో దేశం సాధించిన పలు విజయాలను రాష్ట్రపతి ప్రస్తావించారు. విజయాలకు సంబంధించి ప్రభుత్వం చూపిన చొరవను ఆమె ప్రశంసించారు. దేశంలో లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం.

మిగతా.. 2లో

## ప్రమాణం చేసిన ఇద్దరు ఎమ్మెల్సీలు

**హైదరాబాద్, జనవరి 31 (వెలుతురు):** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. శాసన మండలిలో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వీరిచేత ప్రమాణం చేయించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి శాసన సభా వ్యవహారాలా మంత్రి శ్రీధర్ బాబు, పలువురు ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నేతలు హాజరయ్యారు. అయితే గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ఎన్నికల ప్రొ.కోదండరామ్, అమిర్ అలీ ఖాన్ ప్రమాణ స్వీకారం ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉండగా.. మంగళవారం హైకోర్టు బ్రేక్ వేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు రెండు ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి యథాతథ స్థితి కొనసాగించాలని హైకోర్టు ఆదేశించింది. గతేడాది నామినేషన్లను గవర్నర్ తిరస్కరించడాన్ని సవాల్



చేస్తూ బీఆర్ ఎస్ నేతలు దాసోజు శ్రవణ్ కుమార్, సత్యనారాయణ దాఖలు చేరసిన పిటిషన్ పై జస్టిస్ అలోక్ ఆరాధే జస్టిస్ ఎస్. నందలతో కూడిన ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

మిగతా.. 2లో



## చెప్పేది కొండంత.. చేసేది గోరంత

- రేవంత్‌కు కాంగ్రెస్ అధిష్ఠానం గడ్డిపెట్టాలి
- ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి కల్లబొల్లి మాటలు చెప్పారు
- స్టాఫ్‌నర్సులను భర్తీ చేసింది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే
- కేవలం నియామక పత్రాల పేరుతో కాంగ్రెస్ హడావుడి
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎద్దేవా

**హైదరాబాద్,జనవరి 31 (వెలుతురు):** చెప్పేది కొండంత ..చేసేది గోరంత కూడా లేదు అన్నట్లుంది సీఎం రేవంత్ రెడ్డి తీరు అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఎల్బీస్టేడియం వేదికగా నర్సింగ్ ఆఫీసర్లకు నియామక పత్రాల అందజేత పేరిట ఆర్భాటం చేశారని అన్నారు. ఊహించినట్లు గానే తామే రిక్రూట్‌మెంట్ చేసినట్లు డబ్బా కొట్టుకున్నారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగులను వంచించిందని ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి కల్లిబొల్లి మాటలు చెప్పారని హరీశ్‌రావు గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో జరిగిన నర్సింగ్

మిగతా.. 2లో

## రాహుల్ యాత్రపై దుండగుడి దాడి

- రాయి దాడిలో కారు అద్దాలు ధ్వంసం
- సురక్షితంగా బయటపడ్డ రాహుల్
- బెంగాల్ మాల్దాలో ఘటన జరిగినట్లు వెల్లడి

**కోల్‌కతా, జనవరి31 (వెలుతురు):** పశ్చిమబెంగాల్‌లో లోని మాల్దాలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కారుపై దుండగులు రాళ్లతో దాడి చేశారు. దాడిలో కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. దీంతో అక్కడ ఉద్రిక్త నెలకొంది. అక్కడున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా భయాదోళనకు గురయ్యారు. దాడి



నుంచి రాహుల్ గాంధీ సురక్షితంగా బయట పట్టారు. దాడి తర్వాత రాహుల్ కారు దిగి బస్సులో కూర్చున్నారు. మాల్దా జిల్లాలోని హరిశ్చంద్రపుర్ లో రాహుల్ ప్రయాణిస్తున్న

మిగతా.. 2లో

## ఇక నుంచి గద్దర్ పేరుతో పురస్కారాలు

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సినీ ప్రముకులు నంది అవార్డులను పునరుద్ధరించాలని కోరారు. నంది అవార్డుల స్థానంలో గద్దర్ పేరుతో అవార్డులు ఇస్తామన్నారు. కళాకారులకు గద్దర్ పేరుతో పురస్కారాలు ఇచ్చి గద్దరన్నకు గౌరవించుకుందాం అన్నారు. ఇందుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే జీవో జారీ చేస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే డాది ఏనుంచి గద్దరన్న ప్రతీ జయంతి రోజున ఈ పురస్కారాలను ప్రదానం చేస్తామని వెల్లడించారు. కవులు, కళాకారులకు, సినీ ప్రముఖులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున గద్దర్ అవార్డును ప్రదానం చేస్తామన్నారు. సమాజాన్ని చైతన్యం చేసేందుకు గజ్జె కట్టి గళం విప్పిన గొప్ప వ్యక్తి గద్దరన్న అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయాలని ఉద్యమం మొదలు పెట్టిన వ్యక్తి గద్దర్ అని పేర్కొన్నారు. త్యాగాల పునా దులపై ఏర్పడిన రాష్ట్రంలో ప్రజల ఆకాం క్షలు నెరవేరడం లేదని మళ్లీ ఉద్యమం మొదలు పెట్టింది గద్దరన్న అని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడాలన్న గద్ద రన్న మాటలు మాకు స్ఫూర్తి.. ఆయనతో మాట్లాడితే మాకు 1000 ఏనుగుల బలం వస్తుందన్నారు. ఆ బలంతోనే గడీల ఇనుప కంచెల బద్దలు కొట్టి ప్రజా ప్రభుత్వంలో జ్యోతిరావు పూలే భవన్ గా మార్చినట్లు తెలిపారు.

ఏ దళితుడిని సీఎం చేస్తానని మాట ఇచ్చి కేసీఆర్ మోసం చేశారో... తమ ప్రజా ప్రభుత్వంలో ఆ దళితుడికే వచ్చి ఎమ్మెల్సీ కవిత పూలే విగ్రహం కోసం వినతిపత్రం ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఎవరైనా వచ్చి వినతిపత్రం ఇచ్చే స్వేచ్ఛ ఈ ప్రభుత్వంలో ఉందన్నారు. గద్దర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నాం, కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన ప్రతిపక్ష నాయకులు శాపనార్థాలు పెడుతున్నారు. ఆరు నెలల్లో కేసీఆర్ సీఎం అవుతారంటూ కొందరు కలలు కంటున్నారు. అలాంటి ఆలోచన చేసిన వారిని తెలంగాణ ప్రజలు ఘోరీ కడతారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలా అలాచించడం వాళ్ల ఒంటికి.. ఇంటికి మంచిది కాదన్నారు. ఇది ప్రజలు ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని, రానున్న ఐదేళ్లు సుస్థిరమైన పాలన అందించే బాధ్యత తమపై ఉందన్నారు.

## నేడు ఎమ్మెల్యేగా కెసిఆర్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

సర్వత్రా ఆసక్తి నెలకొంది. గతేడాది నవంబర్‌లో ఎన్నికలు జరిగి, డిసెంబర్‌లో ఫలితాలు వెలువడ్డాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం దక్కించుకోలేకపోయింది. కాంగ్రెస్ విజయ కేతనం ఎగరవేసింది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నుంచి పోటీ చేశారు. గజ్వేల్‌లో గెలిచిన కేసీఆర్ ఇప్పటికీ వరకు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేదు. కొద్ది రోజుల క్రితం ఫాంహౌస్ బాత్రూమ్‌లో కేసీఆర్ జారి పడ్డారు. దీంతో ఆయన తుంటి ఎముక విరిగింది. వెంటనే ఆస్పత్రిలో చేరారు. పరీక్షించిన వైద్యులు శస్త్ర చికిత్స చేశారు. కొద్దిరోజులు ఆస్పత్రిలో చికిత్స పొంది ఆ తరువాత డిశ్చార్జ్ అయ్యారు. నందినగర్‌లోని నివాసానికి చేరుకున్నారు. అనారోగ్యం కారణంగా ఇప్పటి వరకు కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేదు. ఆయన ఎప్పుడు ప్రమాణస్వీకారం చేస్తారనే దానిపై ఆయన కుమారుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టత ఇచ్చారు. త్వరలోనే కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. అందుకోసం మంచి ముహూర్తం చూసి తేదీ నిర్ణయిస్తారని వెల్లడించారు. ఈ క్రమంలో ప్రమాణస్వీకారానికి నేటి మధ్యాహ్నం ముహూర్తం ఖరారు చేశారు.

## రాహుల్ యాత్రపై దుండగుడి దాడి

(మొదటి పేజీ తరువాయి)

కారుపై దాడి జరిగిందని బెంగాల్ కాంగ్రెస్ చీఫ్ అధీర్ రంజన్ చౌదరి తెలిపారు. ఇలాంటి దాడులు సరికాదన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర చేపట్టినప్పటి నుంచి నిత్యం ఆటంకాలు సృష్టిస్తున్నారు దుండగులు. ఇటీవల మణిపూర్ లో రాహుల్ యాత్రను అడ్డుకున్న సంగతి తెలిసిందే.. తాజాగా పశ్చిమ బెంగాల్లో రాహుల్‌ను అడ్డుకోవడం కూడా రాజకీయ కుట్రలో భాగమేనని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న భారత్ జోడో న్యాయ యాత్ర కాన్వాయ్‌పై బెంగాల్, బీహార్ సరిహద్దులో దాడి జరిగింది. బెంగాల్‌లోని మాల్దాలో ఈ ఘటన చోటుచేసుకోగా.. గుర్తుతెలియని వ్యక్తుల దాడిలో రాయి విసరడంతో కారు వెనుక అద్దాలు పగిలిపోయాయి. అయితే ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. ఈ విషయాన్ని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ చీఫ్ అధిర్ రంజన్ చౌదరి వెల్లడించారు. ఘటన నేపథ్యంలో మాల్దాలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కాన్వాయ్‌ను కొందరు టార్గెట్ చేశారని అక్కడి నేతలు పేర్కొన్నారు. ఈ దాడి ఘటన వెనుక అధికార పార్టీకి సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. అయితే దీనికి సంబంధించి ఎలాంటి అధికారిక ధృవీకరణ రాలేదు. రాహుల్ 'న్యాయ యాత్ర'కు పదే పదే అడ్డంకులు జరుగుతున్న నేపథ్యంలో తగిన భద్రత కల్పించాలంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే లేఖ పంపారు. ఈ క్రమంలోనే మాల్దాలోకి ప్రవేశించిన తర్వాతే అయన భయాలు నిజమయ్యాయి. బెంగాల్-బీహార్ సరిహద్దుల్లో ఈ దాడికి పాల్పడింది ఎవరన్నదానిపై విచారణ జరపాలని కాంగ్రెస్ సీనియర్ నేత ప్రదీప్ భట్టాచార్య డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రెండు రాష్ట్రాల్లో శాంతిభద్రతల పరిస్థితిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని అన్నారు. మరోవైపు తృణమూల్ ప్రభుత్వం ఈ యాత్రకు సహకరించడం లేదని కాంగ్రెస్ ఆరోపించింది. ముర్షిదాబాద్ జిల్లాలోకి అడుగుపెట్టిన తర్వాత రాహుల్ బస చేయాల్సిన స్టేడియానికి కూడా అనుమతి ఇవ్వలేదని కాంగ్రెస్ తెలిపింది. ఇది కుట్రలో భాగంగానే జరిగిందని ఆరోపించింది.

## మాజీ సిఎస్ సోమేశ్ కుమార్ భూమాయ..

(మొదటి పేజీ తరువాయి)

క్విడ్ ప్రోకో జరిగినట్లు ఏసీబీ అనుమానం వ్యక్తం చేస్తోంది. సోమేశ్ కుమార్ తన భార్య జ్ఞానముద్ర పేరు మీద ఈ భూములు రిజిస్ట్రేషన్ చేయించారు. అయితే తాను నిబంధనల ప్రకారమే భూమిని కొనుగోలు చేశానని సోమేశ్ కుమార్ చెబుతున్నారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తనకు అలాట్ చేసిన నివాస స్థలంలో నిర్మించుకున్న ఇంటిని అమ్మేసి ఈ జాగా కొన్నట్టు తెలిపారు. అప్పటి ప్రభుత్వం.. భూమి కొనుగోలుకు అనుమతి కూడా ఇచ్చిందని వివరించారు.

## సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో స్వీకరించాం

(మొదటి పేజీ తరువాయి)

నారీశక్తి వందన్ అధినీయం బిల్లును ఆమోదించడంతో చట్ట సభల్లోవారి ప్రాతినిధ్యం 33 శాతం పెరుగుతుంది. ఆసియా క్రీడల్లో తొలిసారి 107 పతకాలు, పారా క్రీడల్లో 111 పతకాలను భారత్ సాధించింది. తొలిసారి నమో భారత్ రైలును ఆవిష్కరించాం. అయోధ్యలో రామమందిర నిర్మాణానికి ఉన్న అన్ని ఆటంకాలు అధిగమించి.. ప్రపంచమే మెచ్చేలా రాములవారి ఆలయాన్ని నిర్మించడంతో ఎన్నో ఏళ్ల భారతీయుల కల సాకారమైంది. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. తెలంగాణలో సమ్మక్క - సారక్క గిరిజన వర్సిటీకి శంకుస్థాపన చేశాం. దేశంలో 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోంది. అందుకు తగినట్లు టెక్నాలజీలో మార్పులు తీసుకొచ్చాం. రక్షణ, అంతరిక్ష రంగాల్లో కొత్త ఆవిష్కరణలు జరిగాయి. కొత్త క్రిమినల్ చట్టాలను ఆమోదించుకున్నాం. భగవాన్ బిర్సాముండా జన్మదిన్నాన్ని జన్ జాతీయ దివస్‌గా జరుపుకుంటున్నాం. చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది. సూర్యుడిపై ప్రయోగాల్లో భాగంగా ఆదిత్య ఎల్ - 1 మిషన్ విజయవంతం అయింది. జీ 20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించాం' అని ముర్ము తన ప్రసంగంలో ప్రస్తావించారు. 'దేశ అభివృద్ధి యువశక్తి, నారీ శక్తి, రైతులు, పేదలు అనే స్తంభాలపై ఆధారపడి ఉంది. ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ స్ఫూర్తితో ముందుకెళ్తున్నాం. గ్రీన్ మొబిలిటీని ప్రోత్సహిస్తున్నాం. సౌర విద్యుదుత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే 5వ స్థానంలో ఉంది. నా చిన్నప్పటి నుంచి గరీబీ హఠావో నినాదాలు వింటున్నా. ప్రస్తుతం దేశంలో పేదరికాన్ని పారద్రోలే కార్యక్రమం జరుగుతోంది. ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాంకింగ్ వ్యవస్థలో భారత్ ఒకటిగా ఉంది. రూ.4 లక్షల కోట్లు వెచ్చించి దేశమంతటా తాగునీటి వసతి కల్పిస్తున్నాం. 10 కోట్లకుపైగా ఉజ్వల కనెక్షన్లు, కరోనా సమయంలో 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందించాం. రూ.7 లక్షల ఆదాయం వరకు పన్ను లేకుండా చేశాం. సామాన్యులపై భారం పడకుండా ట్యాక్సుల్లో సంస్కరణలు తీసుకొచ్చాం. 2 కోట్లకుపైగా మహిళలు స్వయం సమృద్ధి సాధించారు. 4.10 కోట్ల మందికి ఇళ్లు నిర్మించి ఇచ్చాం. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 10 కోట్ల మంది రైతులకు పెట్టుబడి సాయమందిస్తున్నాం. కరోనా, యుద్ధాల ప్రభావం ధరల పెరుగుదలపై పడకుండా జాగ్రత్తపడ్డాం. రష్యా - ఉక్రెయిన్, ఇజ్రాయెల్ - పాలస్తీనా యుద్ధాల వేళ ద్రవ్యోల్బణాన్ని అదుపు చేశాం. పదేళ్లలో ఆదివాసీ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాం. ఆయా ప్రాంతాలకు శుద్ధ జలాలు అందిస్తున్నాం.

ట్రాన్స్‌జెండర్లకు సమాజంలో గౌరవస్థానం కల్పించాం' అని రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు. చైనాలోని హాంగ్‌జౌలో గతేడాది జరిగిన ఆసియా క్రీడల్లో భారత ఆటగాళు సాధించిన విజయాలను ద్రౌపది ముర్ము గుర్తుచేశారు. 2018లో ఇండోనేషియాలోని జకార్తా, పాలెంబాంగ్‌లలో గెలిచిన 70 కంటే ఎక్కువగా భారత్ 107 పతకాలు సాధించిందని ఆమె ప్రశంసించారు. భారత ప్లేయర్లు సునాయాసంగా 100కి పైగా పతకాలను సాధించి చరిత్ర సృష్టించారని కొనియాడారు.

# చెప్పేది కొండంత..చేసేది గోరంత

(మొదటి పేజీ తరువాయి)

ఆఫీసర్ల భర్తీ ప్రక్రియను తమ ఘనతగా చెప్పుకునే ప్రయత్నం చేస్తూ తన అబద్దాల ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం వచ్చిన 50 రోజుల్లోనే స్టాఫ్ నర్స్ నోటిఫికేషన్ ఇచ్చి, నియామక పత్రాలు ఎలా ఇచ్చారో చెప్పాలని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. తమకు కుళ్లు లేదు కడుపులో నొప్పి లేదని అన్నారు. సొమ్మొక్కడిది సోకు ఇంకొకడిది అన్నట్టు ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వడంలో రేవంత్ వ్యవహరించిన తీరునే తప్పు బడుతున్నామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారమే ఈ నర్సుల నియామక పత్రాలు ఇచ్చిన విషయాన్ని మరచిపోవద్దని హరీశ్‌రావు గుర్తుచేశారు. నర్సులుగా ఉద్యోగాలు పొందిన వారికి కూడా వాస్తవాలు తెలుసని అన్నారు. తెల్లారితే గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇస్తారనుకున్న నిరుద్యోగుల ఆశలపై రేవంత్ రెడ్డి నీళ్లు చల్లారని.. అయన ప్రసంగంలో దీని గురించి ఒక్క మాట కూడా లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఫిబ్రవరి 1వ తేదీన గ్రూప్-1 నోటిఫికేషన్ ఇస్తామని ప్రచారం చేశారని గుర్తు చేశారు.

అప్పుడు పత్రికల్లో మొదటి పేజీలో ప్రకటనలు గుప్పించి.. ఇప్పుడు నోరూమెదపడం లేదని ఎద్దేవా చేశారు..తాము యదార్థాలు చెబితే, శాపనార్థాలు అని మాట్లాడారు తప్ప నోటిఫికేషన్ల గురించి చెప్పలేదని హరీశ్‌రావు అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలే అని రేవంత్ రెడ్డి మరోసారి నిరూపించారని అన్నారు. రూ. 2 లక్షల రుణమాఫీ, రైతు బంధు పెంపు, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, 4000 నెలవారీ పింఛన్, మహాలక్ష్మి ద్వారా నెలకు రూ. 2500, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నిరుద్యోగ భృతి వంటి అమలు కానీ హామీల లిస్ట్ లో నేడు జాబ్ క్యాలెండర్ కూడా చేరిందని విమర్శించారు.అసలు ఉద్యోగాల గురించి, నిరుద్యోగుల బాధల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్ పార్టీకి ఎక్కడిదని హరీశ్‌రావు ప్రశ్నించారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ తెలంగాణ ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసింది 10 వేల ఉద్యోగాలు మాత్రమే కాదా? అని నిలదీశారు. అప్పుడు నిరుద్యోగ యువతను మోసం చేసింది చాలక ఇపుడు మరో సారి మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నది ఎవరని మండిపడ్డారు. ఉద్యోగ నియామకాల్లో తమ ప్రభుత్వం రికార్డు సృష్టించిందని తెలిపారు. తొమ్మిదనరేళ్లలో 1.65 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయగా, మరో 40 వేల పోస్టుల భర్తీ ప్రక్రియ వివిధ దశల్లో ఉన్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.కేసీఆర్ ప్రభుత్వం మీద ఉద్యోగాల భర్తీకి సంబంధించి రేవంత్ మాట్లాడినదంతా వట్టి డొల్ల అని నేటి కార్యక్రమం రుజువు చేసిందని హరీశ్‌రావు అన్నారు. 2 లక్షల ఉద్యోగాల భర్తీ కి మీరు చేసిన వాగ్ధానాన్ని నిలుపుకుంటే స్వాగతిస్తామని అన్నారు. సీఎం హోదాలో తప్పుడు మాటలు చెప్పి నిరుద్యోగులను రెచ్చగొట్ట వద్దవద్దని హితవుపలికారు. రోజూ అబద్దాలు మాట్లాడే రేవంత్‌కు కనీసం కాంగ్రెస్ అధిష్టానం అయినా గడ్డి పెట్టాలని కోరుతున్నా అని ఎద్దేవాచేశారు.

# నేడు పార్లమెంట్‌కు మధ్యంతర బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

బడ్జెట్ సమర్పణ ఉంటుంది. ఎన్నికల్లో గెలుపొంది అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1వ తేదీన తాత్కాలిక బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి రంగం సిద్ధమైంది. బడ్జెట్‌కు ముందు రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టాల్సిన ఎకనామిక్ సర్వేను ఈసారి ఎన్నికల సంవత్సరం కావడంతో సభలో ప్రవేశపెట్టడం లేదు. బుధవారంనాడు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం చేయడంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి.

తాత్కాలిక బడ్జెట్లో ప్రధానంగా మహిళా రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద ఇచ్చే నగదు సాయాన్ని కేంద్రం రెట్టింపు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. బడ్జెట్ సమావేశాల అనంతరం ఏ క్షణమైనా లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించే వీలుంది.

బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అవుతున్న క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ ముందు మీడియాతో మాట్లాడారు. పద్దు ఎలా ఉండబోతోందో వెల్లడించారు. భారత్ రోజురోజుకీ అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని, ఈ మధ్యంతర బడ్జెట్ అందుకు తగ్గట్టుగానే ఉంటుందని తెలిపారు.

ప్రజల ఆశీర్వాదాలతో ఈ ప్రయాణం ఇలాగే కొనసాగుతుందని స్పష్టం చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక పూర్తి స్థాయిబడ్జెట్‌ని ప్రవేశపెట్టే సంప్రదాయాన్నీ తాము అనుసరిస్తామని వివరించారు. 'కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక పూర్తి స్థాయి బడ్జెట్‌ని ప్రవేశపెడతారు. మేము అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాం. దేశానికి కొత్త దిశానిర్దేశర చేసే విధంగా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ పద్దుని తయారు చేశారు. రోజురోజుకీ భారత్ అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని బలంగా విశ్వసిస్తున్నాను. సమ్మిళిత అభివృద్ధి కనిపిస్తోంది. ప్రజల ఆశీర్వాదాలతో ఇది కచ్చితంగా కొనసాగుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇదే సమయంలో నారీశక్తి గురించి ప్రస్తావించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో సమావేశాలు ప్రారంభం కావడం..నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రవేశపెట్టడం నారీశక్తికి గొప్ప ఉదాహరణ అని అన్నారు.

'తొలిసారి కొత్త పార్లమెంట్ బిల్డింగ్‌లో బ్జడెట్ సమావేశాలు జరుగుతున్నాయి. నారీశక్తికి ఈ సమావేశాలు అద్దం పట్టనున్నాయి. జనవరి 26వ తేదీన రిపబ్లిక్ డే పరేడ్‌లోనే ఇది కనిపించింది. నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా బ్జడెట్ ప్రవేశపెట్టడం నారీశక్తికి మరో సాక్ష్యమని అన్నారు. గత పార్లమెంట్ సమావేశాల్లో సభలో గందరగోళం సృష్టించిన ఎంపీలు ఓసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని సున్నితంగా హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని ముక్కలు చేయాలని చూస్తున్నారని మండి పడ్డారు. 'గత పార్లమెంట్ సమావేశాల్లో కొందరు ప్రతిపక్ష ఎంపీలు సభలో గందరగోళం సృష్టించారు. సభ సజావుగా సాగకుండా అడ్డుకున్నారు. అలాంటి వాళ్లంతా ఆత్మపరిశీలన చేసుకోవాలి. అలాంటి వాళ్లను ప్రజలు ఏ మాత్రం గుర్తు పెట్టుకోరు. ఈ సమావేశాలు సజావుగా సాగాలని కోరుకుంటున్నానని అన్నారు.

# నిరుద్యోగులకు ఇచ్చినమాట నిలబెట్టుకుంటాం...

(మొదటి పేజీ తరువాయి)

అంతే తప్ప.. మీ నర్స్ ఉద్యోగాల గురించి ఏమాత్రం ఆలోచించ లేదు" అని రేవంత్ విమర్శించారు. నిత్యం కొడుకు, కూతురు, మేనల్లుడి ఉద్యోగాల గురించే కేసీఆర్ ఆలోచించేవారని ఆరోపిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6,956 మంది నర్సులకు ఉద్యోగాలిస్తే కనీసం వారిని ఆశీర్వదించాలన్న సోయి కూడా కేసీఆర్‌కు లేదని మండిపడ్డారు. కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా కూడా దండగేనన్నారు. కేసీఆర్ అల్లుడు హరీశ్‌రావు ఎన్ని ఉద్యోగాలిచ్చారంటూ అడుగు తున్నారని, ఇచ్చే ఉద్యోగాలు కనిపించడంలేదా? అని ప్రశ్నించారు. నర్సులకు ఉద్యోగాలిస్తుంటే ఎందుకిస్తున్నారని హరీశ్‌రావు మాట్లాడుతున్నాడని, ఆయనకు గడ్డి పెట్టాలని వ్యాఖ్యానించారు. ఉద్యోగాలిచ్చే తమ ప్రభుత్వంపై హరీశ్‌రావు శాపనార్థాలు పెడుతున్నారని, ఆయన వంకరబుద్ధి ఎలా ఉందో అందరూ గమనించాలని అన్నారు. ఫాంహౌసలో పడుకుని ఇంతమంది నర్సులకు ఉద్యోగాలిస్తున్న ఆనందాన్ని చూసి కుళ్లుకున్నా, ఏడ్చినా, పెడబొబ్బలు పెట్టినా తమకేం కాదని పరోక్షంగా కేసీఆర్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు.

### ఆ సంతోషం కనిపించాలనే..

డిసెంబరు 7న తమ ప్రభుత్వం ఏర్పడగానే ఎల్బీ స్టేడియంలోనే ప్రమాణం చేశామని, ఆ రోజు తాము, తమ కుటుంబ సభ్యులంతా ఎంతో సంతోషంగా ఉన్నామని సీఎం రేవంత్ తెలిపారు. అదే సంతోషం కొత్తగా నియమితులైన నర్సులు, వారి కుటుంబ సభ్యుల్లోనూ కనిపించాలనే ఉద్దేశంతోనే ఎల్బీ స్టేడియంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. తమకు మంత్రులు, సీఎంగా ఉద్యోగాలు రాగానే ఊరికే కూర్చోలేదని, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన గురించి ఆలోచించామని అన్నారు. నిరుద్యోగుల కళ్లలో ఆనందాన్ని చూసేందుకు రోజుకు 16, 17 గంటలపాటు కష్టపడుతున్నామని చెప్పారు. రాష్ట్ర విభజనకు ముందు ఉద్యోగాల కోసం వేలాదిమంది పోరాటం చేసి అమరులయ్యారని గుర్తు చేశారు. తీరా తెలంగాణ ఏర్పడ్డ తర్వాత గత సర్కారు పదేళ్లపాటు ఉద్యోగాల కోసం ప్రశ్నిస్తే పోలీసులతో అణిచివేసిందని ఆరోపించారు. "మీ ఉద్యోగాల గురించి గత ప్రభుత్వం ఆలోచన చేయకపోవడం వల్లే... మీరంతా కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల ఉద్యోగాలను ఊడగొట్టారు. ఆరోగ్య తెలంగాణ సాధనకు నర్సులు కృషి చేయాలి. రోగులకు డాటర్స్ మీరే.. డాక్టర్స్ మీరే" అని రేవంత్ అన్నారు. కొత్తగా నియమితులైన స్టాఫ్‌నర్సులకు అభినందనలు తెలిపారు.

### నిరుద్యోగుల కలల్ని నిజం చేస్తున్నాం..

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. నిరుద్యోగుల కలల్ని నిజం చేసేందుకు తొలి అడుగులో భాగంగా నర్సులకు ఉద్యోగాలిచ్చిందని తెలిపారు. త్వరలో వైద్య ఆరోగ్యశాఖలో మరో 5వేల ఉద్యోగాల భర్తీకి అధికార యంత్రాగమంతా కసరత్తు చేస్తోందన్నారు. అంతకుముందు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. పసిపాప నుంచి చివరిశ్వాస వరకు వెంటే ఉండి సేవలందించేది నర్సులేనన్నారు. ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ జాబ్ క్యాలండర్ ద్వారా భర్తీ చేస్తామని ప్రకటించారు. కొత్తగా నియమితులైన స్టాఫ్‌నర్సులలో 88శాతం మహిళలేనని, అందులోనూ 84 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలేనని తెలిపారు. గతంలో మాదిరిగా లీకులు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అనంతరం వేదికపై వివిధ జిల్లాలకు చెందిన 18 మందికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాలను అందజేశారు. కొత్తగా నియమితులైన నర్సులతో నర్సింగ్ డైరెక్టర్ విద్యుల్లత వేదికపైనుంచే ప్రమాణం చేయించారు. కాగా, వారంతా తమ నియామక పత్రాలను తీసుకునేందుకు స్టేడియం ప్రాంగణంలో 74 స్టాల్స్‌ను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఏర్పాటు చేశారు. బుధవారం రాత్రి వరకు అందరికీ అపాయింట్‌మెంట్ లెటర్స్ అందేలా చర్యలు తీసుకున్నారు.

### రాజన్న ఆలయాభివృద్ధికి రూ.20 కోట్లు

వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధికి గతంలో హెచ్ఎండీఏ సాఫ్ట్‌లోన్ ద్వారా మంజూరై నిలిచిపోయిన రూ.20 కోట్లను విడుదల చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. మూలవాగు బ్రిడ్జి నిర్మాణం, అక్కడి నుంచి 800మీటర్ల వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని సూచించారు. వీటికోసం అవసరమైన రూ.35 కోట్ల నిధులను త్వరలో విడుదల చేయాలన్నారు.

బుధవారం వీటీడీఏ అధికారులతో హైదరాబాద్‌లో సీఎం సమీక్ష నిర్వహించారు. దేవస్థానం అభివృద్ధి నమూనాను, పార్కింగ్ స్థలంలో టూరిజం శాఖ చేపడుతున్న పనులను వీటీడీఏ వైస్‌చైర్మన్ అనురాగ్ జయంతి వివరించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ బద్దిపోచమ్మ ఆలయ అభివృద్ధి, శివార్చన మండప నిర్మాణం, గుడిచెరువు సుందరీకరణ, నటరాజ విగ్రహం ఏర్పాటు, పార్కు నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. గుడిచెరువులోకి మురికినీరు చేరకుండా చర్యలు చేపట్టాలని, కాలువల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు.

## ఐయన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులుగా
# డాక్టర్ మురహరి బుద్ధారం

- ప్రత్యక్ష ప్రజా సేవకి అవకాశం కల్పించిన ఐ యన్ టి యు సి జాతీయ టీం కు ధన్యవాదములు
- జాతీయ స్థాయిలో ఎందరో జర్నలిస్ట్ కార్మిక సమస్యలపై ఉద్యమం..
- తెలంగాణ రాష్ట్ర మాజీ డీజీపీ, చీఫ్ సెక్రటరీలను ముప్ప తిప్పలు పెట్టిన సాహసం...
- జాతీయ ఎస్ సి, ఎస్ టీ, బీసీ కమీషన్‌లలో వందల సంఖ్య లో కేసులు వేసిన ధీరత్వం...
- జర్నలిస్ట్ కార్మికులపై పెట్టిన తప్పుడు కేసులపై పోలీస్ వారిని సైతం జాతీయ కమీషన్ల చుట్టూ తిప్పిన చరిత్ర గల ధైర్యశాలి...
- ముఖ్య అతిదిగా ఐ యన్ టి యు సి జాతీయ సీనియర్ ప్రధాన కార్యదర్శి
- హౌసిల ప్రసాద్ నారాయణ శర్మ ప్రత్యేక అతిదిగా ఏకే చౌదరి హాజరయ్యారు
- గత ప్రభుత్వ మంత్రుల కబ్జాలపై, అక్రమాలపై తన కలంతో ఎక్కుపెట్టి కథనలను లికించిన పోరాటం...





హైదరాబాద్ వెలుతురు జనవరి 31: డాక్టర్ మురహరి బుద్ధారం ఈ పేరు సంచలనాలకు కేరాఫ్ అడ్రెస్స్.. ఎంతోమంది జిల్లా కలెక్టర్ లకు, యస్. పి లకు నోటెడ్.. ఎందుకంటే గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రజాకార్ల పాలనను తిరగజూపుతూ, ప్రశ్నించిన ప్రతి గొంతుకను నొక్కి వేసే ప్రయత్నం చేస్తూ, ఎక్కడికక్కడ అడ్డుకట్టలు వేస్తూ రాక్షస పాలనను చూపుతూ దొరలగడీలలో పాలన చేస్తూ.. నాటి స్వాతంత్ర సమయంలో ఉన్నటువంటి గడ్డు పరిస్థితులను నేటి ప్రాచీన పరిస్థితిలో సైతం ఆచరించేలా వ్యవహారిస్తూ... గ్రామాల నుండి పట్టణాల వరకు చివరికి గవర్నర్ ను సైతం కించపరుస్తూ సాగించిన దొరల పాలనపై తనదైన కలంతో ఎక్కుపెట్టి ఎక్కడికి కక్కడ అడ్డు కట్టలు వేస్తూ జాతీయ యస్ సి, యస్.టీ, బిసి కమీషన్ లలో కేసులు వేసి అనేక మంది ప్రజలకు, జర్నలిస్ట్ లకు ఉపశమనం కల్పించి బాధితులకు ధైర్యం నూరిపోసిన ధైర్యశాలిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సుపరిచితులు.

జర్నలిస్ట్‌లపై ఉక్కు పాదం మోపిన గత ప్రభుత్వ డీజీపీ, చీఫ్ సెక్రటరీలు హైకోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకునేదాకా వదలని వైనం.

గత ప్రభుత్వ పాలనలో అక్రమాలు, దౌర్జన్యాలు, దోపిడీలపై కొందరు జర్నలిస్ట్‌లు (మండడి చిరంజీవి, తీన్మార్ మల్లన్న, తొలి వెలుగు రఘు, రవి కుమార్, మొదలగు వారిపై )తమ గలానికి, కలానికి పదును పెట్టారని తప్పుడు కేసులు బనాయించి వారిని జైలు పాలు చేసిన విధానంపై డాక్టర్ మురహరి బుద్ధారం జాతీయ బిసి, యస్.స్సి, యస్.టి కమీషన్ లలో కేసులు వేయగాఅప్పటి డీజీపీ మహేందర్ రెడ్డి మరియు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ లు పర్సనల్ అప్పియర్ అయ్యి కమీషన్ ముందు సమాధానం చెప్పాలని జారీచేయించేదాకా పోరాటం చేయగా చెప్పలేక తెలంగాణ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకునే పరిస్థితి కల్పించిన ధైర్యశాలి గా చరిత్ర కెక్కిన మన డాక్టర్ మురహరి బుద్ధారం నేడు తెలంగాణ రాష్ట్ర ఐ యన్ టి యు సి అధ్యక్షులు గా నియామకం అవ్వటం తెలంగాణ రాష్ట్ర కార్మిక కుటుంబానికి ఎంతో శ్రేయస్కారం అనవచ్చు.

### తెలంగాణ రాష్ట్ర అన్ని రంగాల కార్మికుల కోసం కృషి చేస్తా...!

తెలంగాణ రాష్ట్రంలో 75% ప్రజలు వివిధ రంగాలలో కార్మికులుగా ఉపాధి పొందుతున్నారు. కొందరు ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిఇక్కడ ఉపాధి పొందుతున్నారు. మరికొందరు తప్పని పరిస్థితిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ అత్యంత దుర్భర జీవితం గడుపుతూ దయనీయ స్థితిలో మగ్గుతున్నారు. అదే కాకుండా నిర్మాణ రంగంలో, వివిధ కంపెనీలలో, అత్యంత ప్రమాదకర రంగాలలో సైతం విధులు నిర్వహిస్తూ జీవనం గడుపుతున్నారు. ఇటువంటి అనేక రకాలైనటువంటి రంగాల కార్మికుల కోసం నా వంతుగా కృషి చేస్తూ కార్మికులకు సహకారం అందిస్తానని అన్నారు.



## పదవ తరగతిలో ఉత్తీర్ణతతో పాటు
# మంచి మార్కులు సాధించాలి
### మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్సు

**సిద్దిపేట టౌన్ వెలుతురు జనవరి 31:** మంత్రి హరీష్‌రావు అద్వర్యంలో సిద్దిపేట పట్టణం పారుపల్లి హై స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్ధులకు హరీష్ రావు సొంత డబ్బులతో డిజిటల్ కంటెంట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా 10 జీపిఏ సాధించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కడవర్గు రజనార్సు గారు యువజన విభాగం అధ్యక్షుడు రెడ్డి ప్రభాకర్ రెడ్డి నియోజకవర్గ అధ్యక్షుడు రజనీకాంత్ రెడ్డి గారు బిఆర్ఎస్వి కోఆర్డినేటర్ ఇరుగంటి రమేష్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు పెర్క మధు పట్టణ అదికార ప్రతినిధి మెరుగు మాధవ్ రగారం రాము కర్రోల్ల సతీష్ గంధం రాజు వార్డ్ నాయకులు మల్యాల పవన్ కొండ అధ్ ఆదర్శ్ ఏర్రొల రాజు తదితరులు పాల్గొన్నారు.

## 1.30 కోట్ల రూపాయలతో
# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**దేవరకొండ వెలుతురు జనవరి 31:**
బుధవారం రోజున తాటికోల్ గ్రామ పంచాయితీల్లో సర్పంచ్ జూలూరి ధనలక్ష్మి బాల్ నారాయణా గౌడ్ గారీ అధ్వర్యంలో 1.30 కోట్ల రూపాయలతో సిసి రోడ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్ గారు మరియు ఎంపీపీ గారు





, మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి,ఎంపీటీసీ ఉత్తరమ్మా గారు వార్డ్ మెంబర్ అశోక్, పబ్బు వెంకటేష్, మరియు మాజీ ఎంపీటీసీ గారు అంజయ్య గారు,బొడ్డు వెంకటయ్య, వెంకట రమణ, పాల్సా ఆంజనేయులు, హెచ్ మధు, మరియు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరు పాల్గొనడం జరిగింది.

## డాక్టర్ బిఆర్, అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌ల
# విగ్రహాల భూమి పూజ
### గుర్రాల పరమేష్ సింగారం గ్రామ సర్పంచ్

**మునుగోడు వెలుతురు జనవరి 31:**
బుధవారం రోజున సింగారం గ్రామ సర్పంచ్ గుర్రాల పరమేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్, అంబేద్కర్ మరియు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గార్ల విగ్రహ - శంఖుస్థాపన చేసిన్నారు,





ఈకార్యక్రమములో పాల్గొన్న ఉప సర్పంచి వట్టి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ జిల్లా వెంకటేష్, గ్రామ కార్యదర్శి వై. వేణు, కట్టుముల్ల. నారాయణరెడ్డి వార్డు మెంబర్లు గుర్రాల సురేష్ కోడి యోదయ్య ఉప్పునూతుల శ్రీశైలం, మేడి చంద్రస్వామి, గుర్రాల సుంకెందర్, పిట్ట దయాకర్, గుర్రాల- మహేష్ గుర్రాల మణిదీఫ్ ఉష్ణతుల- ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



పురుగులు పట్టిన బియ్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు,



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

# ఆరుగురు విద్యార్థులకు అస్వస్థత

### ధర్మారం బీసీ సంక్షేమ వసతి గృహంలో లక్క పురుగులు పట్టిన బియ్యంతో వడ్డించిన అన్నం
### ప్రభుత్వ హాస్టళ్లు, కేజీబీవి లు, గురుకుల పాఠశాలల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో తరచుగా జరుగుతున్న సంఘటనలు

**వెలుతురు రామాయంపేట మండలం జనవరి 31:**
మెదక్ జిల్లా రామాయంపేట మండలం ధర్మారం బీసీ సంక్షేమ వసతి గృహంలో లక్క పురుగులు పట్టిన బియ్యాన్ని వండి పెట్టడంతో ఆ అన్నం తిన్న విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ఆరుగురు విద్యార్థులు తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ, వాంతులు చేసుకుంటుండడంతో వారిని అదే గ్రామంలోని ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు బాలల హక్కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డా.గుండు కిష్టయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ లు తెలిపారు. హాస్టల్‌లో మొత్తం 58 మంది విద్యార్థులు చదువుతున్నారు.

విద్యార్థులకు మంగళవారం ఉదయం టిఫిను బదులు అన్నం వడ్డించారని, పురుగులు పట్టిన బియ్యం వండడంతో ఆ భోజనం చేసిన తర్వాత విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. కొన్నిరోజులుగా పురుగులున్న బియ్యమే వండుతున్నారని విద్యార్థులు చెబుతున్నారు.

ఇది పూర్తిగా హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యమే అని అర్థమౌతుంది.

ప్రభుత్వ హాస్టళ్లు, కేజీబీవిలు, గురుకుల మరియు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా తరచుగా ఇలాంటి సంఘటనలు జరుగుతుండడం వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురౌతున్నారని వారన్నారు. కావున ప్రభుత్వం వెంటనే తగుచర్యలు తీసుకొని ముక్కిపోయిన, పురుగులు పట్టిన బియ్యాన్ని మార్చి నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని కోరుతున్నామని వారు తెలిపారు.

మధ్యాహ్న భోజనంలో గ్రుడ్డు పెట్టడం లేదని, కారణం తెలుసుకుంటే గుడ్డు పెట్టాలంటే తమకు గిట్టుబాటు కావడం లేదని మధ్యాహ్న భోజన ఏజెన్సీలు అంటున్నారని వారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని వసతి గృహాల్లో తనిఖీలు నిర్వహించాలని, నాణ్యమైన భోజనం అందించేలా చూడాలని సంబంధిత అధికారులకు అదేశాలివ్వాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బి హెచ్ ఎస్ ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు డా గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఇంజమూరి రఘునందన్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కోరుతూ "ట్విట్టర్ మరియు ఇ మెయిల్" ల ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగిందని వారు తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి అపాయింట్ మెంట్ తీసుకొని వివిధ సమస్యలపై వారికి ప్రాతినిధ్యం చేస్తామని వారన్నారు.

# కేసీఆర్ చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి

### తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
### పల్లె వినయ్ కుమార్

**వెలుతురు ఎల్ బి నగర్ క్రాస్ రోడ్స్ జనవరి 31:**
కెసిఆర్ కుట్రలను నిరసిస్తూ తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ కోదండరాం శాసనమండలి ఎన్నికను అడ్డుకుంటున్న కేసీఆర్ కుట్రలను నిరసిస్తూ ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు నిరసన కార్యక్రమం తెలంగాణ జన సమితి రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎల్ బి నగర్ క్రాస్ రోడ్స్ లో తెలంగాణ మలిదశ తొలి అమరుడైన శ్రీకాంతా చారి విగ్రహం ముందు నల్ల రిబ్బన్ లు ధరించి కెసిఆర్ ,కేటీఆర్ లకు వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ కోదండరాంపై కేసీఆర్ కుట్రలు కొత్తేమి కాదని గత తొమ్మిది సంవత్సరాలుగా అనేక రకాల దాడులకు పాల్పడ్డాడని ఆరోపించారు. ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టబద్రుల శాసనమండలి ఎన్నికలలో కోదండరాం గారు పోటీ చేస్తే వందలాది కోట్లు ఖర్చుపెట్టి ఆరోజు ఓడించారని పేర్కొన్నారు. కోదండరాం గారి ఇంటి తలుపులు బద్దలు కొట్టడమే కాకుండా అనేక రకాల కేసులను పెట్టి గత తొమ్మిది సంవత్సరాలుగా పలు రకాల దాడులకు పాల్పడ్డ కేసీఆర్ చట్ట సభలకు ఎన్నిక కాకుండా అడ్డుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. కేసీఆర్



చేస్తున్న కుట్రలను తెలంగాణ ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, ఉద్యమ కారులు వ్యతిరేకించాలని కోరారు. తెలంగాణ ప్రజల నుంచి శాశ్వతంగా కెసిఆర్‌ను దూరం చేసే రోజులు దగ్గర పడ్డాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు ధార సత్యం, కెవి రంగారెడ్డి, యువజన సమితి కో ఆర్డినేటర్ కొత్త రవి, జిల్లా అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి విద్యార్థి జన సమితి రాష్ట్ర నాయకులు ప్రశాంత్, వి.జె.యస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శేఖర్ యాదవ్ ప్రధాన కార్యదర్శి జంగయ్య, మహిళా నాయకురాలు పుష్ప తెలంగాణ ఉద్యమకారులు గోరశ్యామ్ సుందర్,బొంగు వెంకటేష్ గౌడ్, మహిళా ఉద్యమ నాయకురాలు ఉపేంద్ర, రమణ, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాణిక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







### కలెక్టర్ వల్లూరు క్రాంతికి స్వాగతం పలికిన
### ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి

**వెలుతురు, నారాయణఖేడ్ జనవరి 31:**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రం ఐబీ ఘన స్వాగతం పలికి పూల బొకే శాలువాతో సన్మానం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి మరియు సోదరుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి అలాగే ఎమ్మెల్యే స్వగ్రామం పంచగామ గ్రామంలో పంచాయతీ భవనం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి వారికి గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ. ఎంపీపీ తనయుడు రమేష్ చౌహాన్. ఎంపీటీసీ సరోజ విఠల్ మాజీ సర్పంచ్ విఠల్ రెడ్డి గ్రామ నాయకులు ప్రజలు ఘన స్వాగతం పలికినారు. నియోజకవర్గంలోని మొదటి గ్రామం పంచవమ్మ గ్రామానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ క్రాంతి కి స్థానిక సర్పంచ్ మాణిక్యమ్మ సరోజ విఠల్ ఎంపిటిసి మాజీ సర్పంచ్ విఠల్ రెడ్డి పూల బొకే శాలువా వేసి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు నేతలు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీలలో
# సత్తా చాటిన నారాయణ సీబీఎస్ఈ విద్యార్థులు

**వెలుతురు ఎల్ బి నగర్ జనవరి 31:**
28/1/24 రోజున సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం ఎల్ బి నగర్ లో జరిగిన రెండవ అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీలలో నారాయణ సీబీఎస్సీ వనస్థలిపురం విద్యార్థులు 29 బంగారు పథకాలు 10 వెండి పథకాలు 4 కాంస్య పథకాలు సాధించి సత్తా చాటారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జి.ఎం గోపాల్ రెడ్డి, ఏ.జి.ఎం రవీంద్ర బాబు మాట్లా డుతూ నారాయణ విద్య సంస్థలో విద్యతోపాటు అన్ని రంగాలలో విద్యార్థులను తీర్చిదిద్దడంలో ముందంజలో ఉంటుందని విద్యా ర్థులు మరొక్కసారి నిరూపించారు అన్నారు.
కరాటే మాస్టర్ కే.వాసుదేవరెడ్డి నీ మరియు విద్యార్థులను అభినందించారు.
పాఠశాల ప్రిన్సిపల్ అనుసింగ గారు మరియు ఏవో పి రఘునాథ




రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ పిల్లలలో దాగి ఉన్న అనేక ప్రతిభ పాటవాలను వెలుగులోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. అలాగే ప్రోత్సహించినటువంటి విద్యార్థి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సంపాదకీయం..

## ప్రజాసమస్యలే ఎజెండా కావాలి!

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. గురువారం అంటే ఫిబ్రవరి 1న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ ప్రభుత్వంలో చివరిది అంటే...మధ్యంతర బడ్జెట్ ప్రవేశ పెట్టబోతున్నారు. ఇదంతా షరా మామూలుగా జరిగే వ్యవహారమే. ఇందులో అద్భుతాలకు తావులేదు. కాబట్టి ప్రతిపక్షాలు గతానుభవాలను దృష్టి పెట్టుకుని పార్లమెంటులో వ్యూహాత్మకంగా నడచుకోవాలి. సమస్యలను ఎజెండాగా చేసుకుని ముందుకు సాగాలి. ఇవే చివరి సమావేశాలు కనుక..ఏయే అంశాలను చర్చించగలరో బిఎసిలో నిర్ణయిస్తారు. ఎన్నిరోజులు సమావేశాలు సాగుతాయో తెలుస్తుంది. అందువల్ల పార్లమెంట్ పరిధిలోనే చర్చించడం అన్న విద్యను విపక్షాలు అలవాటు చేసుకోవాలి. గందరగోళం సృష్టించడం, వాయిదాలు పడేలా చేయడం అన్నది అధికార పార్టీకే కలిసివచ్చే అంశంగా చూడాలి. ఇకపోతే పదేళ్ల మోడీ పాలనలో ఏం అద్భుతాలు జరిగాయ న్నదే ఈ యేడు ప్రజలముందున్న ప్రధాన చర్చగా చూడాలి. ఇక దేశ రాజకీయాలను చూస్తే మోడీ తిరుగు లేని నేతగా ఎదిగారు. అటు దేశంలోనూ..ఇటు బిజెపిలోనూ ఆయనకు తిరుగులేదని నిరూపించుకున్నారు. కాంగ్రెస్‌తో జతకట్టి మోడీని ఢీకొంటామని సంచి భుజాన సంచీ వేసుకుని బయలుదేరిన నితీశ్ కుమార్ కూడా చాపచుట్టేశాడు. ఈ క్రమంలో ఇండియా కూటమిలో లుకలుకలు మొదలయ్యాయి. అధికార సాధనే లక్ష్యంగా రాజకీయ పక్షాలు ప్రాధాన్యమిస్తున్నాయని నితీశ్ కుమార్ నిరూపించారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 'ఇండియా' కూటమికి చెందిన దాదాపు 150 ఎంపీలను బహిష్కరించిన తరవాత ఇప్పుడు జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో విపక్షాలు ప్రజా సమస్యల చర్చించడం ద్వారా తమ అస్తిత్వాన్ని కాపాడుకోవాలి. బరితెగించి గొడవ చేయడం ద్వారా సాధించేదేమీ లేదని గత సమావేశాల్లో నిరూపించు కున్నారు. ప్రజల పక్షాన సమస్యలను శాంతియుతంగా చర్చ చేయడం అలవాటు చేసుకుంటే మంచిది. అయోధ్యలో శ్రీరాముడికి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంతో దేశమంతా రామనామజపంతో పాటు మోడీ జపం మార్మోగింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సైతం సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించి, మూడోసారి అధికారంలోకి ఎలా రావాలన్న విషయంపైనే కసరత్తు చేస్తున్నారు. అయోధ్యను బహిష్కరించడం ద్వారా విపక్షాలు ప్రజల్లో ఆదరణ కోల్పోయాయి. అయోధ్య అన్నది ప్రజల సెంటిమెంటుతో కూడుకున్న విషయం గా చూడాలి. అయోధ్యను బహిష్కరించడం ద్వారా మోడీ ప్రతిష్ఠ పెరిగిందే తప్ప తగ్గలేదు. దాదాపు ఐదు శతాబ్దాల సమస్యకు అదీ భారతీయుల సెంటిమెంటుతో ముడిపడివున్న సమస్యను చులకన చేయడం ద్వారా కాంగ్రెస్ తదితర పార్టీలో భారీతయుల దృష్టిలో చులకన అయ్యారు. దీనికితోడు వరుసగా చేస్తున్న వ్యాఖ్యలు, విమర్శలు కూడా ప్రజల్లో ఏహ్యాభావాన్ని కలిగించాయి. రాముడి ప్రాణప్రతిష్ఠ మూలంగా ఏర్పడిన భావోద్వేగాలు అంతా ఇంతా కాదు. అయితే రాజకీయంగా దూసుకుపోతున్న మోడీ కేవలం సెంటిమెంటునే నమ్ముకోలేదు. ఎన్నికల్లో గెలవడం కోసం ఎత్తులు పై ఎత్తులు వేస్తూనే ఉన్నారు. ప్రతిపక్షాల ఐక్యతను దెబ్బగొట్టడంతో పాటు వాటిని కకావికలం చేయడంపైనే ప్రధాన దృష్టి సారించారు. గత కొద్ది రోజులుగా సంభవిస్తున్న పరిణామాలను బట్టి చూస్తే మోడీ వ్యూహం ఏమిటో అర్థమవుతుంది. గతంలో బిజెపి అనుసరించిన వ్యూహాలకు మోడీ, అమిత్ షాల గుప్పిట్లో ఉన్న బిజెపి అనుసరిస్తున్న వ్యూహాలకు తేడా గమనించాలి. వరుసగా మూడోసారి కూడా అధికారం లక్ష్యంగా వారి వ్యూహాలు ఉంటున్నాయి.

మూడు ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించడం, రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంతో విపక్షాల్లో అయోమయం ఏర్పడింది. నితీశ్ కుమార్ వెనకడుగు వేయడానికి ఇదే ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. బిహార్ నేత కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ప్రకటించడం, నితీశ్‌ను ఎన్డీఏలో చేర్చుకోవడం వ్యూహాత్మకంగా జరిగింది. ఉత్తరాది రాష్ట్రాల్లో విజయం తర్వాత మోడీ దూకుడుగా వ్యవహరించి పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రతిపక్ష ఎంపీలందర్నీ గెంటేసి కీలకమైన బిల్లులను ఇష్టారాజ్యంగా ఆమోదించుకున్నారు. అయినా విపక్షాలు ఏమీ చేయలేకపోయారు. రాహుల్ పాదయాత్రతో ప్రజల్లో బాగా ఇమేజ్ సంపాదించానని సంతోషపడుతున్నారే తప్ప ప్రజల్లో ఉన్న సమస్యలపై చర్చించడం లేదు. తమ పదేళ్ల హయాంలో ఏమేం పనులు చేయలేక పోయామో.. మోడీ పాలనలో ఉన్న సమస్యలేమిటో నిజాయితీగా చర్చించడం లేదు. ఇకపోతే ఇండియా కూటమి నేతలు వివిధ అంశాలపై ప్రజలకు స్పష్టమైన నమ్మకాన్ని కలిగించలేకపోతున్నాయి. పార్లమెంట్ చివరి సమావేశాలు జరుగుతున్న సమయంలో విపక్షాలు ఐక్యతతో ప్రజల సమస్యలను ఏకరువు పెట్టగలగాలి. ప్రజలకు విశ్వాసం కలిగించగలగాలి. పార్లమెంటులో సమస్యలపై చర్చ చేయగలగాలి. సభను స్తంభింప చ ఏయడం అన్నది పాతపద్ధతి. సంయమనంతో పార్లమెంట్ పద్ధతుల్లో చర్చలకు దిగాలి. సమస్య ఏదైనా చర్చ జరిగేలా వ్యూహాత్మకంగా అడుగులు వేయాలి. మోడీని లక్ష్యంగా విమర్శలు చేయకుండా మోడీ అనుసరిస్తున్న విధానాలను చర్చ జరిగే కార్యక్రమాలకు పదను పెట్టాలి. అప్పుడే కొంతయినా కదలిక వస్తుంది. కేవలం మోడీని, మతాన్ని తిట్టిపోస్తే ఇంకెంతోకాలం ఈ దేశ ప్రజలు విపక్షాలను నమ్మకపోవచ్చు. అలాగని మోడీని నిలువరించలేమని భావించి ముందుకు సాగడం కూడా కష్టమే. ప్రజాస్వామ్యంలో ప్రజలు కూడా విజ్ఞతను ప్రదర్శిస్తారు. వారి మనసులు గెల్చుకునే అద్భుతాలు చేయగలమన్న నమ్మకం కలిగించిన వారిని ఆదరిస్తారు.

## నీటి వృథా

అనగనగా రాంపూర్ అనే ఊరిలో రాజయ్య, రాధమ్మ అనే దంపతులకు ప్రశాంత్ అనే కుమారుడు ఉండేవాడు. ప్రశాంత్ పదవ తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లడం ప్రశాంత్ పాఠశాలకు వెళ్లడం మూలంగా మధ్యాహ్నం వేళల్లో నల్ల నీళ్లు వృధాగా కింద పోసాగాయి. ప్రశాంత్ తల్లిదండ్రులకు నల్ల నీళ్లు వృధాగా పోతున్నాయని ఎన్నిసార్లు చెప్పినా వాళ్ళు పట్టించుకోవడం లేదు. కానీ ప్రతిసారి నల్ల నీళ్లు మాత్రం కిందనే పోతున్నాయి. నీళ్లు కింద పోవడం మూలంగా పక్కింటి వాళ్ళతో గొడవలైన పరిష్కారం మాత్రం లభించలేదు.



పాఠశాలలో నీళ్లు వృధా చేయొద్దు అన్న విషయం ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకున్న ప్రశాంత్ ఎలాగైనా తన ఇంటి నీళ్ల సమస్యను పరిష్కరించుకోవాలని అనుకున్నాడు. ప్రశాంత్ ఒకరోజు సర్పంచ్ మల్లయ్య మామ కలిసి విషయం చెప్పాడు. సర్పంచ్ మల్లయ్య ప్రశాంత్ పట్టుదలకు మెచ్చుకొని, ఒక పథకం చెప్పాడు. ఆరోజు సాయంత్రం ఎవరికీ తెలియకుండా ప్రశాంత్ మధ్యలో నల్లా కలెక్షన్ మూసివేశారు. ఇప్పుడు ప్రశాంత్ ఇంట్లోకి నల్ల నీళ్లు రావడం లేదు. రాధమ్మ, రాజయ్యలు నీళ్లులేక తీవ్ర ఇబ్బందులు పడుతూ సర్పంచ్ మల్లయ్య వద్దకు వెళ్లి నీళ్లు రావడంలేదని అడిగారు. నీళ్లు వస్తే వృధాగా పోతున్నాయి కదా మీ ఇంటికి నీళ్లు ఎందుకు అని మల్లయ్య అన్నాడు. ఇద్దరు తమ తప్పును తెలుసుకున్నారు. తల్లిదండ్రులు తప్పు తెలుసుకున్న విషయం గ్రహించిన ప్రశాంత్ మళ్లీ యధావిధిగా నీటి కలెక్షన్ ఇచ్చాడు. రాజయ్య, రాధమ్మలు అవసరమైన నీళ్లు తీసుకున్నాక మిగిలిన నీళ్లు వృధా పోకుండా గేట్ వాల్ బిగించారు. ప్రశాంత్ నల్ల నీటి సమస్య తీరినందుకు సంతోషంగా ఉంటూ పట్టుదలతో ఉంటే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని దృఢంగా నిర్ణయించుకున్నాడు.



- కృష్ణవేణి
ఎనిమిదవ తరగతి
ZPHS హవేలీ ఘనపూర్, మెదక్ జిల్లా, 9603680738

# అదృష్టం లేక.. కాలం కలసిరాని నేతలు

పదవులు ఊరికే రావు. పైగా చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కాలంటే ఆషామాషీ కాదు. కష్టపడ్డా.. కొట్లాడినా.. కాసులు పోగొట్టుకున్నా అదృష్టం కూడా ఉండాలి. బహుశా అది లేకే.. ఆ ముగ్గురు నేతలకు పదవులు అందని ద్రాక్షగా మారాయనే టాక్ వినిపిస్తోంది. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రొఫెసర్ కోదండరాం క్రియాశీలకంగా వ్యవహరించారు. పొలిటికల్ జేఏసీ ఏర్పాటు చేసి అన్ని పార్టీలను ఏకతాటిపైకి తెచ్చారు. దశలవారీగా ఉద్యమాలు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచారు. రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించారు. ఉద్యమ సమయమంతా బీఆర్ఎస్‌కు అనుకూలంగా కేసీఆర్ వెంటే నడిచారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక.. కోదండరాంను పక్కన పెట్టారు. ఎలాంటి పదవులు దక్కకపోవడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. కోదండరాంను రాజ్యసభకు పంపిస్తారని లేందంటే ఎమ్మెల్సీగా చేసి మంత్రి పదవి ఇస్తారని ఇలా రకరకాల ప్రచారం జరిగింది. కానీ అవేవీ జరగలేదు. పైగా కేసీఆర్‌కు కోదండరాం మధ్య గ్యాప్ పెరిగింది. ఆ తర్వాత తెలంగాణ జన సమితి పేరుతో పార్టీ పెట్టారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచారు. దీంతో ఆయనకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రభుత్వం నామినేట్ చేసింది. కోదండరాంను ఎమ్మెల్సీగా గవర్నర్ ఆమోదముద్ర వేశారు. ఇక ప్రమాణమే ఆలస్యం అనుకున్నారంతా. కానీ అంతలోనే హైకోర్ట్ ట్విస్ట్ ఇచ్చింది. ఎమ్మెల్సీల నియామకంపై బీఆర్ఎస్ నేత శ్రవణ్ హైకోర్టులో సవాల్ చేశారు. గతంలో తాము వేసిన పిటిషన్‌పై విచారణ తేలే వరకు ఎమ్మెల్సీల నియామకాలు ఆపాలని పిటిషన్‌లో కోరారు.

పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. యథాతథ స్థితిని కొనసాగించాలంటూ ఆదేశాలిచ్చింది. దీంతో పదవి ఇలా వచ్చినట్టే వచ్చి అలా అగిపోయింది. వ్యక్తిగత హోదాలో ప్రజల కోసం పోరాడిన కోదండరాంను.. పదవి ఇప్పటికీ ఊరిస్తూనే ఉంది. అలాగే కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్‌కి దురదృష్టం నీడలా వెంటాడుతూనే ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి సీటు అద్దంకి దయాకర్ ఆశించారు. అక్కడ శామ్యూల్‌కి అధిష్టానం టికెట్ కేటాయించింది. ఆ సమయంలో ఎమ్మెల్సీ లేదా ఇతర పదవులు ఇస్తామని దయాకర్‌కి హామీనిచ్చింది. ఈ క్రమంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దయాకర్ కు ఛాన్స్ ఇస్తారని అనుకున్నారు. కానీ, చివరి నిమిషంలో పార్టీ అధిష్టానం మరొకరికి ఛాన్స్ ఇచ్చింది. పదవి వచ్చినట్టే వచ్చి చేజారింది. అదృష్టం కూడా కలసి రాలేదు. దాసోజు శ్రవణ్.. నల్గొండ జిల్లాకు చెందిన నేత.







తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక కార్యకర్త, విద్యావేత్త, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉంటాయి.

మేధావిగా పేరుంది. మంచి వాక్చాతుర్యం, ప్రతిపక్షాలకు కౌంటర్ ఇవ్వడం, మీడియా డిబేట్‌లో పార్టీ గళం వినిపించేవారిలో దాసోజు ముందు వరుసలో ఉంటారు. ప్రజా రాజ్యం, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలో పని చేసిన శ్రవణ్.. తిరిగి బీఆర్ఎస్‌లో చేరికతో ఎమ్మెల్సీ అవకాశం అందిపుచ్చుకున్నారు. ప్రజారాజ్యం పార్టీలో వ్యవస్థాపక పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, అధికారిక ప్రతినిధిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుడిగా, బీఆర్ఎస్ తరపున అపెక్స్ స్టీరింగ్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. అయితే గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేయడంతో ఫుల్ ఖుషీ అయ్యారాయన. అయితే గవర్నర్ కోటా కింద ప్రతిపాదించిన శ్రవణ్‌ను తమిళి సై తిరస్కరించారు. సాహిత్యం, వైజ్ఞానిక శాస్త్రం, కళలు, సమాజ సేవ రంగాల్లో అనుభవం లేదని శ్రవణ్ అభ్యర్థిత్వాన్ని తిరస్కరించారు. దీంతో ఎమ్మెల్సీ పదవికి నోచుకోకుండాపోయారు. ఇకపోతే ఎన్టీఆర్ సిఎంగా ఉన్న సమయంలో సీతాఫల్ మండికి చెందిన నేత నోముల ప్రకాశ్‌కు టిడిపి టిక్కెట్ ఖరారు అయ్యింది. కానీ అర్ధరాత్రి మోహన్‌బాబు రంగప్రవేశ్ చేసి ఆ టిక్కెట్‌ను తలసానికి ఇప్పించారు. తలసాని దశ తిరిగి అప్రతిహతంగా ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. నోముల ప్రకాశ్ అడ్రస్ లేకుండా పోయారు. తెల్గీ స్టాంపుల కుంభకోణంలో ఇరుక్కుపోయిన కృష్ణయాదవ్ తిరిగి ప్రస్థానం ప్రారంభించినా అదృష్టం కలసిరావడం లేదు. మొన్నటి ఎన్నికల్లో అంబర్‌పేట నుంచి ఓటమి పాలయ్యారు. ఇలా ఎందరినో దురదృష్టం వెన్నాడుతూనే ఉంది.

# వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

వైసీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందడమే లక్ష్యంగా వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. నియోజకవర్గాల వారీగా తాడేపల్లికి ఎమ్మెల్యేలను పిలుపించుకొని మాట్లాడుతున్నారు. టికెట్ ఇవ్వని నేతలకు సర్దిచెబుతున్నారు. ఈ ఎన్నికల్లో టికెట్ ఎందుకు ఇవ్వడంలేదో వివరిస్తున్నారు. పార్టీ కోసం పని చేయాలని, భవిష్యత్ లో మంచి అవకాశాలు కల్పిస్తామని జగన్ హామీ ఇస్తున్నారు. పార్టీ నేతలతో పాటు ఇంటెలిజెన్స్ నుంచి రహస్య రిపోర్టులు తెప్పించుకుంటున్నట్లు తెలుస్తోంది. సర్వే రిపోర్టుల ఆధారంగా అభ్యర్థులను ఖరారు చేస్తున్నారు. హుకుంపేట జడ్పీటీసీ రాగం మత్స్యలింగంను అరకు అసెంబ్లీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఖరారు చేశారు. అరకు సిటింగ్ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ స్థానంలో అరకు ఎంపీ మాధవిని సమన్వయకర్తగా నియమించారు. దీనిపై స్థానిక నేతలు, కార్యకర్తలు... ఆమె ఎక్కడకు వెళ్లినా నిరసనలకు దిగుతున్నారు. మాధవికి వ్యతిరేకంగా, ఫాల్గుణకు అనుకూలంగా ప్లకార్డులు ప్రదర్శిస్తున్నారు. వైసీపీ శ్రేణుల నిరసనలతో అలర్టయిన హైకమాండ్.... తాజాగా గొడ్డేటి మాధవిని తప్పించింది. అసెంబ్లీ అభ్యర్థిగా రాగం మత్సలింగంను ప్రకటించింది. అయితే సిట్టింగ్ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, గొడ్డేటి మాధవి పరిస్థితి ఏంటన్నది ఉత్కంఠ రేపుతోంది. మత్స్యలింగాన్ని ప్రకటించడంపై సిట్టింగ్ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఆందోళనకు దిగారు. సిట్టింగ్ ఎమ్మెల్యేకే సీటు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో మాధవికి సీటు కేటాయించిన సమయంలో నియోజకవర్గం మొత్తం పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయి. అనంతగిరి,డుంబ్రిగుడ, హుకుంపేట, పెదబయలు మండలాల్లో మాధవికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. స్థానికేతరాలైన మాధవి వద్దు.. స్థానికులే ముద్దు అని నినాదాలు



చేస్తూ అరకులోయలో అంబేద్కర్ విగ్రహం నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు పార్టీ స్థానిక నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతగిరి, హుకుంపేట, డుంబ్రిగుడ, పెదబయలులో ఆందోళనలు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అరకు అసెంబ్లీ టికెట్‌పై పునరాలోచించి స్థానికుల్లో ఎవరికైనా టికెట్ కేటాయించాలని కోరారు. పెదబయలు మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద వైసీపీ మండల నాయకులు నిరసన చేశారు. అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఎంపీ మాధవిని నియమించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ మాధవి ఏనాడూ స్థానిక నేతలను కలవలేదని, కనీసం అరకులో అభివృద్ధి చేయలేదన్నారు. అధిష్ఠానం పునరాలోచించి స్థానికులకు టికెట్ కేటాయిస్తే అందరం సమష్టిగా గెలిపించు కుంటా మన్నారు. స్థానికులకు టికెట్ కేటాయించకపోతే నియోజకవర్గంలోని వైసీపీ నాయకులంతా మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని హైకమాండ్ ను హెచ్చరించారు. స్థానికుల్లో ఏ సామాజిక వర్గానికి టికెట్ ఇచ్చినా తామంతా పని చేస్తామని స్పష్టం చేశారు. అనుకున్నట్లే స్థానికుడైనా జడ్పీటీసీ మత్స్యలింగంకు వైసీపీ టికెట్ కేటాయించింది.

# నేలవిడిచి సాము చేస్తున్న పార్టీల నేతలు

బిహార్‌లో జరుగుతున్నపరిణామాలను గమనిస్తే.. దేశ రాజకీయాలకు అద్దం పడుతోంది. దేశంలో మెజారిటీ పార్టీలకు నైతికత, సైద్ధాంతికత నిబద్ధత కానీ లేకుండా పోయాయి. జనతాదళ్ (ఎస్) నేత దేవెగౌడ కూడా నితీశ్‌కు తక్కువేం కాదు. పలుమార్లు ఆ పార్టీ బీజేపీ, కాంగ్రెస్‌తో చేతులు కలిపింది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బిఎస్‌పి చేతులు కలపని పార్టీ అంటూ లేదు. డీఎంకే, అన్నాడీఎంకే కూడా పొత్తులు మారుస్తూ వచ్చాయి. కనుక బిహార్‌లో జరుగుతున్నది ప్రత్యేకమైన విషయంగా చూడాల్సిన అవసరం లేదు. రాజకీయాల్లో ఎప్పుడు ఏది అవసరమో అది ఆచరించడం ఆయా పార్టీల నేతలు అలవర్చుకున్నారు. ఇప్పుడు నితీశ్ కుమార్ కూడా అదే ఆచరించారు. దేశంలో రాజకీయాల ప్రమాణాలు రోజురోజుకూ క్షీణిస్తున్న సమయంలో విలువల గురించి ఆలోచించడం వృథా. అంతమాత్రాన ప్రతిపక్షాలు డీలాపడాల్సిన అవసరం లేదు. మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే ఇక ప్రజాస్వామ్యాన్ని మరిచిపోవాల్సిందే అని మల్లికార్జున ఖర్గే చెప్పడం కేవలం ఆయనలోని భయాన్ని సూచిస్తోంది. విపక్షాల్లో ఎంతగా భయం ఉంటుందో సహజంగానే మోడీలోనూ అలాంటి భయాలు ఉండివుంటాయి. మళ్లీ గెలవకపోతే అన్న భయం ఆయనలోనూ వెన్నాడుతుంది. ఎందుకంటే మన ప్రజలు ఎవరినూనా గద్దె దించగలరని నిరూపించారు. అందుకే ఇండియా కూటమి జనతా ప్రయోగం మాదిరి విజయం సాధిస్తుందన్న భయం మోడీలో కూడా ఉండివుంటుంది. అందుకే ప్రతిపక్షాలను దెబ్బతీసేందుకు ఆయన ప్రతి అవకాశాన్ని వినియోగించు కుంటున్నారు. నితీశ్‌ను చేరదీసి ప్రతిపక్షాల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీశారు.

ఇండియా కూటమి నుంచి నితీశ్ వైదొలగడం రాత్రికిరాత్రి జరిగిన పరిణామంగా చూడరాదు. ఇదంతా పథకం ప్రకారం జరిగిన కుట్ర అని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యల్లో నిజం ఉంది. దేశ రాజకీయాల్లో బీజేపీ ధాటిని చూసి భయపడిన నితీశ్ తన సీటును పదిలం చేసుకునే క్రమంలో తిరిగి ఎన్డీఏ గూటికి చేరడమే మంచిదని భావించారు. ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండానే దాదాపు రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న నితీశ్ కుమార్‌కు రాజకీయాల్లో ఎలా మనుగడ సాగించాలో తెలుసు. ఎమ్మెల్సీగా ఉంటూనే సుదీర్ఘకాలం



ముఖ్యమంత్రిగా ఉన్న నితీశ్ కుమార్ తొమ్మిదోసారి ముఖ్యమంత్రి కాగలిగారు.

ఈ రికార్డుతోనే ఆయన తన రాజకీయ జీవిత చరమాంకం ముగియాలని కోరుకుంటున్నారు. బిహార్ రాజకీయాల్లో నితీశ్‌కు ఎంతో కొంత బలం లేకపోతే ప్రతి పార్టీ ఆయనతో చేతులు కలపాలని ఎందుకు అనుకుంటుంది అన్న విషయం కూడా ఆలోచించాలి. 2013, 2017, 2022లో మూడుసార్లు బీజేపీని వదుల్చుకున్నప్పుడు నితీశ్‌ను ఘోరంగా తిట్టిపోసిన ఆ పార్టీ నేతలు నాలుగోసారి 2024లో ఆయనను ఎందుకు అక్కున చేర్చుకున్నారు.

బీజేపీ లెక్కల ప్రకారం కోయి, కుర్మీ, ధనుక్ వంటి యాదవేతర ఓట్లలో అత్యధికులు నితీశ్ వైపు ఉన్నారు. 14 శాతం యాదవులను మినహాయిస్తే, మిగిలిన 13 శాతం ఎన్డీఏ వైపు మళ్లించేందుకు బీజేపీ కృషి చేస్తోంది. నితీశ్ చొరవతోనే తొలుత ఇండియా కూటమికి కదలిక ఏర్పడింది. ఒకవైపు ప్రతిపక్షాల అవకాశాలను దెబ్బతీస్తూనే బిహార్‌లో బలోపేతం అయ్యేందుకు నితీశ్‌తో బీజేపీ చేతులు కలిపింది. వెనుకబడిన వర్గాలు, దళితులు, మహాదళితులను తన వైపు తిప్పుకునేందుకు మోదీ ఒక పథకం ప్రకారం వ్యవహరించారు. 2019 ఎన్నికల్లో బీజేపీకి 37.3 శాతం ఓట్లు మాత్రమే లభించాయి. ప్రతిపక్షాల ఓట్లు చీలిపోవడం ద్వారానే ఆయన విజయం సాధించగలిగారు. 2024 ఎన్నికల్లో మోదీ బీజేపీ 50 శాతం పైగా సాధించాలని పార్టీ నేతలను ఉత్సాహపరుస్తున్నప్పటికీ 63 శాతం బీజేపీ యేతర ఓట్లను చీల్చనిదే అది సాధ్యం కాదని ఆయనకు తెలియనిది కాదు. భారతదేశ రాజకీయాలను పూర్తిగా నియంత్రించేందుకు రానున్న రోజుల్లో మోదీ ఇంకా ఎన్ని ఆయుధాలనైనా ప్రయోగిస్తారు.

అవి అప్రజాస్వామికం అన్నది బీజేపీ పట్టించుకోదు. లోక్‌సభ ఎన్నికల్లో గెలిచేందుకు మోదీ సర్వశక్తులు ఒడ్డుతారు. దక్షిణాదిన తెలంగాణ, కర్ణాటకలో సాధించిన ఫలితాలు కాంగ్రెస్ ఇతర రాష్ట్రాల్లో సాధించలేకపోతోంది. జాతీయ స్థాయిలో బిజెపికి వ్యతిరేకంగా బలమైన ప్రత్యామ్నాయాన్ని ఏర్పర్చడం ఇప్పుడు కాంగ్రెస్ దోతపైనే ఆధారపడి ఉంది.



## నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

### కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

**కూకట్‌పల్లి, వెలుతురు:** కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి పిలుపునిచ్చారు. బుదవారం కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్ జూడో న్యాయ్ యాత్రకు సంబంధించిన వాహనాల స్టిక్కర్ ను శేరి సతీష్ రెడ్డి ఆవిష్కరించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జొడో యాత్ర ను అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. కూకట్ పల్లి లో కూడా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరావు, అరవింద్ రెడ్డి, కొమ్ము బాబు, సతీశ్, రావుఫ్, రాజ్ కుమార్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లోని సమ్యల పరిష్కారానికి కృషి

### కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్‌పల్లి, వెలుతురు:**
కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఐడిపిఎల్ ఇందిరానగర్ బస్తి కమ్యూనిటీ హాల్లో స్థానిక సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు బుదవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై, బస్తీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారదిశగా, సంబంధిత



అధికారులకు సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టి ముక్కల వెంకటేశ్వరరావు, ఏ బ్లాక్ అధ్యక్షులు పి నాగిరెడ్డి, తెలంగాణ స్టేట్ మహిళా అధ్యక్షులు పుష్ప రెడ్డి, మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, మోహన్ రెడ్డి, లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్, ఎడ్ల మోహన్ రెడ్డి, ఆకుల నరేందర్, మేకల రమేష్, కుక్కల రమేష్, మాధురి రాము, మహేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన

### శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

**శేర్లింగంపల్లి, వెలుతురు:**
శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూములు, చెరువులు అన్యా క్రాంత మవుతున్నాయని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ బుధవారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని డాక్టర్. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆయ నకు విన్నమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన ప్రజాపాలన ప్రజల విశ్వశనికి తగ్గట్టు పరిపాలన సాగిస్తుం దని, ఎన్నికల ప్రచారంలో భాగంగా మీరు పర్యటించిన ప్రతి కాలనీ, బస్తిలో ప్రజలు మీ దృష్టికి తీసుకువచ్చిన సమ స్యల పరిష్కారా



నికి నిత్యం ప్రజలలో ఉంటూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని, ఇలానే ప్రజలలో ఉంటూ ప్రజలకు అన్ని పథకాలు అందేలా కార్యకర్తలను ముందుండి నడపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారని తెలిపారు.

## రైతులకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలి..

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి.

### కోటక్ మహేంద్ర బ్యాంక్ అధికారులకు సూచనలు..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
రైతులకు మంచి సేవలు అందించేందుకు బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలో కొటక్ మహేంద్ర బ్యాంక్ నూతన బ్రాంచ్ ను జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులతో మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, ఇక్కడి రైతులను ప్రోత్సహించే విధంగా బ్యాంకర్ల సేవలు ఉండాలన్నారు. అదేవిధంగా జిల్లాలో చిన్న చిన్న పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహికులను ప్రోత్సహించే విధంగా తమ బ్యాంకు



పని చేయాలని కలెక్టర్ తెలిపారు. కోటక్ మహేంద్ర బ్యాంక్ ప్రారంభోత్సవంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రాంబాబు, ఎస్సీ కార్పొరేషన్ ఇడి బాబు మోజెస్ , రీజినల్ బిజినెస్ హెడ్ నటరాజ్ డోకే, క్లస్టర్ ఏరియా మేనేజర్ అనిల్ పరిమి, జనరల్ మేనేజర్ రాఘవేంద్ర గౌడ్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## గౌడ్ అన్న అంటే గర్వించేలా ఉండాలి...

### ఎన్ని శతాబ్దాలైన కుల వ్యవస్థ బలపడుతుంది తప్ప బలహీనం కాదు

### రంగారెడ్డి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు రవీందర్ గౌడ్

**శంకర్‌పల్లి జనవరి 31 (వెలుతురు):**
కులం బలం ఇది కాదనలేని సత్యం ఐక్యం అని రంగారెడ్డి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్యమత్యంతో ఉంటేనే జాతీతిలో నెలకొంటోంది సౌఖ్యం. దేశ చరిత్రనే కుల పునాదులపై నిర్మితమైంది. ఎన్ని శతాబ్దాలైన కుల వ్యవస్థ బలపడుతుందే తప్ప బలహీనం కాదు. ఇది యావత్తు గౌడ జాతి గుర్తించి గౌడ్ కుల అభివృద్ధికి సరైన ఆలోచనలు చేయాలి. చట్ట సభల్లో తగ్గుతున్న సంఖ్యను సరి చేసుకోవాలి. పెంచుకోవడానికి తగిన ప్రణాళికను రూపొందించుకోవాలి. రాజకీయ పార్టీలు గౌడ వాట ప్రకారం కోట సైతం ఇవ్వాల్సిన పరిస్థితిని కల్పించాలి. గత చరిత్ర ఘనం. ప్రస్తుత చరిత్రను సైతం ఘనంగా తయారు చేయాలి. భవిష్యత్తు



సైతం ఘనంగా ఉండేలా నిర్మించాలి. అప్పుడే గౌడ జాతి కీర్తి శాశ్వతంగా రేపరెపలాడగలదు. గౌడ్ అన్న అంటే గీత కార్మికుడి కష్టాల్లో నగరాల్లోని దుకాణాల యజమాన్యాల ఖద్దరు దుస్తుల తనము కాదు ఒక జాతి అభివృద్ధి తరతరాల తరగని గుర్తింపునకు నిదర్శనంగా నిలవాలి గౌడ్ అన్న అంటే గర్వించేలా ఉండాలి గౌడ్ అంతే గౌడ్ సాబ్ అనాలనిపించేలా ఉండాలి గౌడ్ అంటూ ఆర్థిక సామాజిక రంగాలతో పాటు రాజకీయ రంగంలో చెదరని చదరంగం ఆటలా అలరించాలి పాపన్న చరిత్రను పది కాలాలపాటు పాటిస్తున్నామంటే మనలో ఎంతమంది పాపన్నలం కాగలమో ఆలోచన చేయాలి. ఒక పాపన్నో, ఒక మొగులయ్యో, ఒక గౌతు లచ్చన్నో, ఒక ధర్మ బిక్షమో మాత్రమే కాదు వాళ్ల వారసులు సైతం వాళ్ళ బాట వదలకుండా గౌడ జాతి ఔనత్యాన్ని పెంపొందించి నిజమైన వారసులుగా నిలిచారని అందరూ కొని ఆడేలా గౌడ జాతి బిడ్డలంతా ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆలోచనకు ఆచరణను జోడించాల్సిన బాధ్యత సైతం గౌడ బిడ్డలపై ఉంది. ఆలోచనకు ఆచరణ తోడైతే గౌడ జాతికి అద్భుత కాలం ఆవిష్కృతం కావడం ఖాయం అని అన్నారు.







## చదువు అనే ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకోవాలి..

### - జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి వసతి గృహ విద్యార్థిని, విద్యార్థులకు బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో ప్రేరణ మరియు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు వివిధ పాఠ్యాంశాలపై తర్ఫీదు , మనోధైర్యాన్ని, వ్యక్తిగత నైపుణ్యాన్ని పెంచేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్లచే తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న క్రమంలో భయం, ఉత్సాహం ఉంటుందని తమ లక్ష్యాన్ని సాధించే దిశగా చదువుపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఏదైనప్పటికీ చదువుకోవాలి అనే కోరిక గట్టిగా ఉంటే ఏదైనా సాధ్యమేనని కలెక్టర్ అన్నారు. విద్యార్థుల్లో లక్ష్యం గొప్పదిగా ఉండాలని, చదువుల్లో డిగ్రీలు ముఖ్యం కాదని నైపుణ్యంతో కూడిన విద్య అని కలెక్టర్ తెలిపారు. చదువు విద్యార్థులు దొడ్డిదారిలో పరీక్షలు రాసి ఉత్తీర్ణులైతే భవిష్యత్తులో ఎంతో ఇబ్బంది పడాల్సి వస్తుందని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాల్లో చదువుకున్న విద్యార్థులందరూ పేదరికం నుండి వచ్చిన వారు కాబట్టి చదువుతో మీ భవిష్యత్తును మార్చుకొని మీ వంశ వృక్షంలో ఒక మలుపు దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి విద్యను అభ్యసించేందుకు వచ్చే విద్యార్థులకు ప్రభుత్వ ఎన్నో సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, పరీక్షల సమయంలో ప్రత్యేక తరగతులు నిర్వహించి స్టడీ మెటీరియల్ ను అందించడం జరుగుతుందని తెలిపారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్లు సలహాలు సూచనలను తీసుకొని పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణులు కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ అమిత్ నారాయణ, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి మల్లేశం, ఎస్సీ, బీసీ, సంక్షేమ అధికారులు ఉమాపతి, వీరానందం, భీమ్ రాజ్ లతో పాటు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్లు కె.రామచంద్రుడు, కె .మాధవి, మహేందర్, శ్రీధర్, పీ.వీ రెడ్డి, వివిధ వసతి గృహాల వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.


## గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీడీవోలు, ఎంపీఓల సహకారంతో ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని

### జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి గూగుల్ మీట్ ద్వారా కొత్తగా స్పెషల్ ఆఫీసర్లుగా ఎంపికైన అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి వారికి దిశనిర్దేశం చేశారు.

ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ ఆఫీసర్లుగా నియామక ఉత్తర్వులు రేపటి వరకు అందించడం జరుగు తుందని, ఉత్తర్వులు అందిన వెంటనే గ్రామపంచాయతీకి సంబంధించిన రికార్డులు, లాగిన్లతో సహా పూర్తి చార్జిని తీసుకోవాలని సూచించారు. స్పెషల్ ఆఫీసర్లు గ్రామపంచాయతీలలో ఇంతకుముందు పాలకవర్గం నిర్వహించిన పనులన్నీ సక్రమంగా



నిర్వహించాలన్నారు.

తీసుకొనే ప్రతి నిర్ణయం ప్రజలకు ఉపయోగపడే విధంగా పూర్తి బాధ్యతతో పనిచేయాలని, ప్రభుత్వ ఆస్తులు నిధులు దుర్వి నియోగం చేయకుండా పనులను చేపట్టాలన్నారు. అదేవిధంగా గ్రామాలలో ప్రతిరోజు నిర్వహించే పారిశుద్ధ్య పనులు, త్రాగు నీరు, విద్యుత్ సరఫరా తదితర పనులను ఆటంకం లేకుండా చేపట్టాలన్నారు.

స్పెషల్ ఆఫీసర్లు నిర్వహించాల్సిన పనులు 25 శాతం ఉంటే, క్రింది స్థాయి సిబ్బందితో 75 శాతం పనులు చేయించాలన్నారు. ఎంపీ డీవోలు, ఎంపిఓల సహకారంతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విధులను సక్రమంగా నిర్వ హించాలని కొత్తగా ఎంపికైన స్పెషల్ ఆఫీసర్లకుకలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్తో పాటు కొత్తగా ఎంపికైన స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## నవాబుపేట్‌లో కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశం

### పాల్గొన్న చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీం భరత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
నావాబుపెట్ మండల అన్ని గ్రామాల నుండి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను ఉద్దేశించి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని , కార్యకర్తలు, సీనియర్ నాయకులు ప్రతి గ్రామాలలో ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీ ల గూర్చి తెలియజేసి అర్హులు అయిన వారికి పథకాలు అందజేయాలని , వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీ తో గెలిపివ్వాలని లని ,స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అందరి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు

ఈ కార్యక్రమంలో నవాబు పెట్ మండల అధ్యక్షుడు వెంకటయ్య , బి బ్లాక్ అధ్యక్షుడు మధుసూధన్ రెడ్డి , రాష్ట్ర సమన్వయ కమిటీ చైర్మన్ చింపుల సత్యనారాయణ రెడ్డి, చిట్టి గిద్ద ఎంపీటీసీ మమ్మద్ ఏక్బాల్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సామవెంకట్ రెడ్డి, కొండల్ యాదవ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గణపురం ప్రసాద్, మీనేపల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి ,మండల ఉపాధ్యక్షులు శివప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు, మాదిగ రామకృష్ణ, ఆర్క తల సర్పంచ్ వడ్డే రాములు, ఉప సర్పంచ్ సంగారెడ్డి , ఎంపీటీసీ తలారి యాదయ్య ,నవపేట్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి శేఖర్, కుమ్మరిగూడ ఉప సర్పంచ్ గోపాలకృష్ణ ,బందెయ్య గౌడ్,



మహిళా మండలి అధ్యక్షురాలు ప్రభావతి ఆనందం , నాగిరెడ్డిపల్లి వెంకటేష్, పులుమామిడి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి తెలుగు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు.



### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

# వడ్డేపల్లి రాజేశ్వర్ రావు...

**కూకట్‌పల్లి, వెలుతురు:** యువకుడు నగేష్ జన్మదినం సందర్భంగా బుధవారం వివేకానందనగర్ లోని వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి క్రాంతి, భాస్కర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలి...

### మైనర్లకు వాహనాలు ఇస్తే వాహనం యజమానిపై తల్లిదండ్రులపై కేసు నమోదుచేస్తాం.

### చేవెళ్ల ట్రాఫిక్ సిఐ సైదులు

**శంకర్‌పల్లి జనవరి 31 (వెలుతురు):** ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ సైదులు అన్నారు. బుధవారం రోజున ట్రాఫిక్ భద్రత వారోత్సవాల సందర్భంగా శంకర్‌పల్లిలోని మోడల్ స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ద్విచక్ర వాహనదారులు డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అలాగే కారు నడిపేటప్పుడు సీటు బెల్ట్ పెట్టుకోవాలని అన్నారు. మద్యం తాగి




వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ప్రతి ఒక్కరు తమ వాహనానికి ఇన్సూరెన్స్ టాక్స్ డాక్యుమెంట్ తోపాటు లైసెన్సు ఉంటేనే వాహనాన్ని బయటకు తీయాలని లేకుంటే ప్రమాదాలు జరిగినప్పుడు వారికి ఇన్సూరెన్స్ వర్తించదని అన్నారు. మరి ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇస్తే వాహనాలు ఇచ్చిన వారితో పాటు తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ రోడ్డు ప్రమాదాల ద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాటిని నివారించాలంటే ట్రాఫిక్ రూల్స్ పాటించి వాహనాలను నడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్ రావు, ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, ట్రాఫిక్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్‌కు హార్దిక శుభాకాక్షలు

**వెలుతురు, మేడిపల్లి:**
పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్‌గా ఎన్నికై 4 వసంతాలు విజయవంతంగా పూర్తి అయి 5వ వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా 25వ డివిజన్



కార్పొరేటర్ శ్రీ దొంతిరి హరిశంకర్ రెడ్డి గారిని విహరిక కాలనీ, శ్రీ సాయి నగర్ కాలనీ, సాయి హిల్స్ కాలని వాసులు,పెద్దలు అందరూ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు అశోక్ రెడ్డి, రవీందర్ చారి, రాజు కుమార్ నాయక్, హరిందర్ యాదవ్, రవీందర్ రెడ్డి, మధు, మోహన్ రెడ్డి, ప్రభాకర్ చారి, భానుప్రకాష్, రామాంజనేయ రెడ్డి, విజయ్, రవి నాయక్, రవీందర్ యాదవ్, జవహర్ రెడ్డి, రాజేందర్, నరేందర్, వెంకట్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రవణ్, హనుమంతరావు, భానుశేకర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు..

### సంస్థాన్ సర్పంచ్ శ్రీహరి,

# పాలకవర్గానికి ఘన సన్మానం

**నారాయణపురం, వెలుతురు న్యూస్:**
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరిని గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు.నిస్వార్థంగా అయిదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధి కోసం చేసిన పనులను గుర్తు చెషారు..ఈ సందర్భంగా సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తన వెంట ఉండి ఎన్నో పనులు చేయడానికి కృషి చేసిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు



తెలిపారు.పదవి ఉన్నా లేకున్నా తాను ఎల్లప్పుడూ ప్రజల కోసం పనిచెస్తానని అన్నారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ బిక్షం,రసమల్ల యాదయ్య,ఉప్పాల శ్రీను, సికిలమెట్ల ప్రభాకర్, షరీఫ్,విదెమ్ సాయి,జక్కల యాదయ్య,ఎర్పుల అంజమ్మ,ముత్యాల చంద్రకంత్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్టాఫ్‌నర్స్ ఉద్యోగానికి ఎంపికైన సంస్థాన్ యువతి

### అభినందనలు తెలిపిన కుటుంబ సభ్యులు గ్రామస్తులు

**నారాయణపూర్, వెలుతురు న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన స్టాఫ్ నర్స్ ఫలితాల్లో సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం చెందిన జాని బేగం ఎంపికైంది. హైదరాబాద్ లోని ఎల్బి స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జాని బేగం కు స్టాఫ్ నర్స్ ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేశారు.మొత్తం 6956 పోస్టులకు గాను 50 వేల మంది పోటీ పడగా 2వేల ర్యాంకు సాధించి ఉద్యోగానికి ఎంపికైంది. నారాయణపురం గ్రామానికి చెందిన ఖదీర్ పాషా వజీర్బి నిరుపేద దంపతులకు




ఉద్యోగ నియాక పత్రం అందజేస్తున్న డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీందర్ నాయక్

ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు. దంపతులిద్దరూ కుట్టు మిషన్ కుట్టి పిల్లలని కష్టపడి చదివించారు. చిన్న కూతురు జాని బేగం చిన్నతనం నుండి చదువుల్లో చురుకుగా ఉండేది. ప్రాథమిక మరియు ఉన్నత విద్యాభ్యాసం మండల కేంద్రంలో ని ప్రభుత్వ పాఠశాలలో పూర్తి చేసింది. కామినేని హెల్త్ అండ్ సైన్స్ టెక్నాలజీ నార్కెట్ పల్లిలో జీఎన్ ఎమ్ పూర్తి చేసి ఆ సంవత్సరం గోల్డ్ మెడల్ సాధించింది. అనంతరం బిఎస్సి నర్సింగ్ పూర్తి చేసి నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్టు పద్ధతిలో స్టాఫ్ నర్స్ ఉద్యోగం చేస్తుంది.

ప్రస్తుతం బెంగళూరులో ఆప్టేక్ గైనకాలజిస్ట్ విభాగంలో ఎం ఎస్ రెండో సంవత్సరం చదువుతుంది. తొలి ప్రయత్నం లోనే స్టాఫ్ నర్స్ ఉద్యోగం రావడం చాలా సంతోషం కలిగించిందని ఎప్పటికైనా నర్సింగ్ ప్రొఫెసర్ కావాలని తన లక్ష్యమని జానీ బేగం తెలిపింది. నిరుపేద కుటుంబం నుండి ఎంతో కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువతీకి కుటుంబ సభ్యులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.





### జహీరాబాద్‌లో ఘనంగా

# 24వ పాత పంటల జాతర

### పాత పంటలు ఆరోగ్యానికి చాలా మంచివి
### పాత పంటలలో పోషకాలు మెండుగా ఉంటాయి
### పాత పంటలు పండించే రైతులకు ప్రభుత్వం మానవత దృక్పథంతో సహాయ సహకారాలు అందించాలి
### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఇస్లామ్ ఫారోఖి

**జహీరాబాద్, 31'జనవరి, వెలుతురు :**
24వ పాత పంటల జాతరలో భాగంగా బుధవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల కేంద్రంలోని జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి పాత పంటలను ప్రతిబింబించే విధంగా ఆలంకరించిన ఎద్దుల బండ్ల ఊరేగింపును మండల వ్యవసాయ అధికారిని ప్రవీణ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఇస్లామ్ ఫారోఖి, కళాశాల అధ్యాపకులు రాములు, డిడియస్ సిబ్బంది మరియు వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు అందరు కలిసి బండ్లకు పూజలు చేసి బండ్ల ఊరేగింపును ప్రారంభించినారు. ఇందులో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అస్లామ్ ఫారోఖి పాత పంటల గురించి మాట్లాడుతు ఈ పాత పంటలు ఆరోగ్యానికి చాలా మంచివి, ఈ తిండిలో పోషకాలు మెండుగా ఉంటాయి, ఈ పంటలు పండించే రైతులకు ప్రభుత్వం ఒక మానవత దృక్పథంతో సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతో ఉంది అన్నారు. ప్రవీణ వ్యవసాయ అధికారి గారు మాట్లాడుతూ డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ ఈ పాత పంటల జాతరను నిర్వహించడం చాలా సంతోషం, ఈ చిరుధాన్యాల పంటల మీద వీళ్ళు చేస్తున్నటువంటి ప్రయత్నం చాలా గొప్పది, ఊర్లల్లో మహిళా రైతులను చైతన్యపర్చి వారి చేత ఎక్కువ రకాల చిరుధాన్యాల పంటలు పండిస్తూ వారికి కావల్సినటువంటి పోషక విలువలతో కూడిన తిండిని ఊర్లల్లో ఉండే రైతులు వారు తింటు మరియు పట్టణ ప్రాంతాలకు కూడా డిడియస్ మహిళా సంఘాల మార్కెట్ ద్వారా అందిస్తున్నారు.

అంతే కాకుండా వీళ్ళు పండించే పంటల వల్లన భూమి మరియు వాతావరణ కాలుష్యం లేకుండా సేంద్రీయ ఎరువులతో పండిస్తు మంచి పోషక విలువలతో కూడినట్టు వంటి పంటలు పండిస్తున్నారు. ఈ మహిళా రైతులందరికి మా వ్యవసాయ శాఖ తరఫున ధన్యావాదములు అని తెలిపినారు. యన్. వినయ్ కుమార్, జాతర కో ఆర్డినేటర్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాల నుండి పాత పంటల జాతర్లు చేసున్నాము. మన తిండి మన చేతిలో ఉండాలి, మన దేశి విత్తనాలు మన చేతిలో ఉండాలి. బయటి తిండి తినడం వల్ల అనేక రోగాలకు గురైతున్నారు, చిన్న వయస్సులోనే బి.పి, షుగర్, కిడ్నీ సంబంధిత రోగాలు, గుండే పోటు వంటి రోగాలు వస్తున్నాయి.

ఎందుకంటే ఎక్కువ రసాయన మందులు వేసి పంటలు పండించడం వల్ల తిండి కలుషితం అవుతుంది, భూమికి కూడా నష్టం వస్తుంది. చిరుధాన్యాలు పండించుకోవడం ద్వారా మనకు మంచి తిండి దొరుకుతుంది, భూమిని మరియు వాతావరణాన్ని కాపాడిన వారమౌపుతాము, అంతే కాకుండా పశువులకు మేత కూడా లభిస్తుంది. ఈ చిరు ధాన్యాలకు ప్రభుత్వం మార్కెట్ కలిపించాల్సిన అవసరం ఎంతో ఉంది అన్నారు. ఈ బండ్ల ఊరేగింపు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నుండి జహీరాబాద్ ప్రధాన రహదారి మీదుగా కెనరా బ్యాంకు వరకు అక్కడి నుండి జహీరాబాద్ పట్టణంలో సంఘ మిత్ర స్కూల్ వరకు కొనసాగింది. ఈ ఊరేగింపులో గిరిజన నృత్యలతో, ఆట పాటలతో, డప్పులతో ఎంతో ఘనంగా నిర్వహించినారు. రోడు మార్గాన వెళ్ళే ప్రజలు, దుఖానాల వారు ఎంతో ఆసక్తితో తిలకించినారు. ఈ కార్యక్రమంలో డిడియస్ సిబ్బంది చుక్కమ్మ, పూలమ్మ, చిన్న నర్సమ్మ, మంజుల, విజయలక్ష్మి, జనరల్ నర్సమ్మ, లక్ష్మమ్మ, అల్గోల్ నర్సమ్మ, చంద్రమ్మ, వినయ్కుమార్, బాలయ్య, మొగులమ్మ, కమలమ్మ, శ్రీలయ మరియు వివిధ గ్రామాలకు చెందిన మహిళా రైతులు, డిడియస్ మహిళా సంఘం మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ మార్కులకు

# హరీష్‌రావు ఉత్తరం ఉపదేశం

- ఉత్సాహాన్ని నింపిన ఉత్తరం
- దండాలయ్య మాకు నువ్ ఉండాలయ్య
- మా గురువు నువ్వే మా తండ్రివి నువ్వే మా కొడుకువు నువ్వే అన్నవు నువ్వే మాఆయువు కూడా నిదేనయ్యా
- మాతృ దేవో భవ పితృ దేవో భవ ఆచార్య దేవో భవ అన్న పదాలకు అర్థం హరిశ్ రావు గారే
- వెల్లువిరిసిన ఆనందం స్ఫూర్తి నింపిన హరీష్ రావు గారి ఉత్తరం
- హరీష్ రావు పంపిన ఉత్తరం చదివి ఆనందం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- హరీష్ అన్న మాలో ఒక స్ఫూర్తి ఒక ఆత్మవిశ్వాసాన్ని నింపారు అని సంతోషం వ్యక్తం చేస్తున్నారు
- పదవ తరగతి విద్యార్థులు తల్లిదండ్రులకు చేరిన హరీష్ రావు పంపిన ఉత్తరాలు...
- నియోజకవర్గం లో 2516 మంది కి హరీష్ రావు ఉత్తరం...
- విఠలాపూర్ గ్రామంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ స్థానిక ప్రజాప్రతినిధితో సంతోషం పంచుకున్నారు





**సిద్దిపేట రూరల్, వెలుతురు జనవరి 31:**
మీ పిల్లల భవిష్యత్తు అందించేందుకు మీ శ్రమ వేల కట్టలేనిది పిల్లలకు నాణ్యమైన విద్య అందితేనే వారి భవిష్యత్తు బాగుటుంది మీ విద్యార్థులు జీవితంలో పదవ తరగతి కీలకమైనది వారి భవిష్యత్తుకు పునాదులు వేశే వార్షిక పరిక్షలు సమీపిస్తున్నవి అనే ఎమ్మెల్యే మాటకు మాలో స్ఫూర్తి నింపాయి మా పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి చదవాలి అనే తపనను కలిగించింది అని పదవ తరగతి విద్యార్థులు తల్లిదండ్రులు మోహల్లో ఆనందం వెల్లువెరుస్తున్నాయ్
ఇటీవల మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పదవ తరగతి ఉత్తీర్ణత పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత సాదించే దిశగా ప్రతి పాఠశాల పై నియోజకవర్గ స్థాయిలో సమీక్షా నిర్వహించారు ఉపాద్యాయులకు ఎంత బాధ్యత ఉందొ ప్రజలకు ప్రభుత్వ పాఠశాల పై నమ్మకం పెరిగింది అందుకు విద్యార్థులు తల్లిదండ్రులు కు బాధ్యత పెంచాలి అని వారి పిల్లలను ఉత్తమ ఫలితాలు సాధించాలని చదివించే దిశగా అడుగులు వేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గత నాల్గు ఏళ్లుగా పదవ తరగతి విద్యార్థులు ఇంటింటికి వారి తల్లిదండ్రులకు ఉత్తరం చేర వేశారు ఆ విద్యార్థులు తల్లితండ్రుల్లో ఆనందం వెల్లువిరిసి హరీష్ రావు మా పిల్లలపై చూపిస్తున్న శ్రద్ధ పై ముగ్దుల్లయ్యరు దండలయ్య మాకు నువ్ ఉండాలయ్య ఒక గురువుల ఒక తండ్రిల ఒక అన్నల ఒక కొడుకు లా మాకు మనోధైర్యం ఇచ్చారు మా పిల్లల భవిష్యత్తు కు పునాది వేశారు మీరు పంపిన ఉత్తరం మాలో మా పిల్లల్లో ఉత్తమ ఫలితాలను సాధించే ఒక ఆత్మవిశ్వాసాన్ని నింపారు అని ఆనందం వ్యక్తం చేసారు మీరు పంపిన ఉత్తరం తో మా బిడ్డ మంచిగా చదివి ఉత్తీర్ణత సాధించి మిమ్మల్ని కలుస్తాం అని వారి మాటల్లో చెప్పారు విఠలా పూర్ గ్రామంలో హరీష్ రావు గారు పంపిన ఉత్తరాలు చదివి పై విధాంగా చెప్పిన మాటలు....గ్రామానికి చెందిన అజయ్ ...వారి తల్లిదండ్రులు ఐలయ్య .. స్వప్న లు చాలా సంతోషం గా ఉన్నారు... ఉత్తరం చదివి ఓక ఇంటి కుటుంబ సభ్యునిల బాధ్యత తో ఇంత కేర్ తీసుకుంటున్న హరీష్ అన్నకు ధన్యవాదములు తెలిపారు హరీష్ రావు ఉత్తరం తల్లిదండ్రుల్లో విద్యార్థుల్లో ఉత్సాహన్నీ నింపింది అని మంత్రి ఆశయం 100% ఉత్తీర్ణత దిశగా మాలో నూతనోత్సాహం కలిగించింది అని విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ హరీష్ రావుకి కృత్జ్ఞతలు తెలిపారు.



## ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోండి

**- కౌన్సిలర్ శ్రీలత అనిల్ కుమార్**

**తుర్కయంజాల్, వెలుతురు:** కోహెడ,సంఘీ నగర్ వెళ్లే రోడ్డు చాలా ప్రమాదకరంగా మారిందని నిత్యం ప్రమాదాలు జరిగి వాహనదారుల ప్రాణాలు కోల్పోతున్నారని తుర్కయంజాల్ బిజెపి ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ పేర్కొన్నారు. వారి ఆధ్వర్యంలో రోడ్డు భవన నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం శ్రీలత అనిల్ కుమార్ మాట్లాడుతూ... వెంటనే అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. కొహెడ, సంఘీ నగర్ కు వచ్చే ప్రయాణికుల సంఖ్య రోజు రోజుకు రద్దీ పెరుగుతుందని దీని దృష్టిలో పెట్టుకొని ప్రమాదాల నివారణ కోసం సూచికలు స్పీడ్ బ్రేకర్లు, జిగ్జాగ్ , క్రాసింగ్ లైన్లు, లైట్లను ఏర్పాటు చేయాలని వాహన ప్రమాదాల నుంచి నివారణ కోసం సాధ్యమైనంత త్వరగా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అధికారులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నల్ల మల్లారెడ్డి, బండారు దానయ్య, గొట్టె యోజిత్, యువాచ్ తదితరులు పాల్గొన్నారు.

### వివేకానంద నగర్ డివిజన్

## అభివృద్ధికి కృషి చేస్తా...

**నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్..**

**శేర్లింగంపల్లి, వెలుతురు:** వివేకానంద నగర్ డివిజన్ అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తానని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. బుధవారం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో వివేకానంద నగర్ డివిజన్ లోని వివేకానంద ఆటో స్టాండ్ లోని ఆటో కార్మికులు, రామకృష్ణ నగర్‌లోని బస్తి వసూలు జగదీశ్వర్ గౌడ్ ని ఆయన నివాసంలో కలిసి డివిజన్ లోని ప్రజా సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్



మాట్లాడుతు డివిజన్ లోని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్నాటి అశోక్, నాగరాజు, నారాయణ, సోమయ్య, ఆంజనేలు, తిరుపతి, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాల అభివృద్ధిలో

## సర్పంచుల పాత్ర కీలకమైంది...

**ఐదేళ్లలో ఎల్లకొండలో గణనీయమైన మార్పు...**

**ఎల్లకొండ సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డికి.. వార్డ్ సభ్యులకు ఘన సన్మానం...**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):** పల్లె ప్రగతి కార్యక్రమంతో ఎల్లకొండ గ్రామంలో గణనీయమైన మార్పు వచ్చిందని బిఆర్ఎస్ యువజన సంఘం మండల ఉపాధ్యక్షులు గుడిసె ప్రకాష్ అన్నారు.బుధవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామంలో ఐదు సంవత్సరాల పదవీ కాలం పూర్తి చేసుకున్న






ఎల్లకొండ గ్రామ సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డి,వార్డు సభ్యులను బిఆర్ఎస్ యువజన సంఘం మండల ఉపాధ్యక్షులు గుడిసె ప్రకాష్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధిలో సర్పంచులు కీలకపాత్ర పోషించారని అన్నారు.ఐదు సంవత్సరాలు రావుగారి వెంకట్ రెడ్డి సర్పంచ్‌గా ఎల్లకొండ గ్రామానికి ఎనలేని సేవలందించిన రావుగారి వెంకట్ రెడ్డి గ్రామ ప్రజలను కంటికి రెప్పవలె కాపాడుకున్నారని పార్టీలకు అతీతంగా పనిచేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుమిత్రమ్మ,పంచాయతీ కార్యదర్శి వెంకటలక్ష్మి, వార్డు సభ్యులు, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**వెలుతురు న్యూస్ నూతనకల్:** మండల పరిధిలోని వేంకేపల్లి సర్పంచి మాతంగి సోమనర్సమ్మ దంపతుల పదవి విరమణ సందర్భంగా ఆత్మీయ సన్మానం జరిగింది.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, ఎంపీపీ బూరెడ్డి కళావతి సంజీవరెడ్డి గారు గ్రామ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



### రాజగోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

## స్వయం పరిపాలన దినోత్సవం

**నంగునూర్ మండలం వెలుతురు జనవరి31:** స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని రాజగోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు బోధించారు.పాఠశాల విషయ బోధకులు న్యాయ నిర్ణేతులుగా వ్యవహరించి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ప్రధానోపాధ్యాయులుగా రంగు స్పందన,ఎంఈఓ రంగు సౌమ్య, డీఈవో భార్గవి,డిప్యూటీ డిఇఓ స్వాతి, కలెక్టర్ లహరి ఉత్తమ ఉపాధ్యాయులు గా వ్యవహరించారు.ఉపాధ్యాయులైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధించే విధానం విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచడంలో భాగంగా చదువు నేర్పించే విషయంలో ఉండాల్సిన తీరు ఎంతో కష్టమని వారు వివరించారు.విద్యార్థులంతా మాకు సహకరించారు,మేము బోధించే పాఠాలను శ్రద్ధగా విన్నారని తెలిపారు.ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరించిన రంగు



స్పందన ఉపాధ్యాయ వృత్తి ఎంతో నీ బద్దతతో కూడినదని అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయుల ను సమాజం గౌరవ విస్తుందని వివరించారు.విద్యార్థిని విద్యార్థులకు వేదికపై వారి స్పందనలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు కనకయ్య, ఉపాధ్యాయులు,మురళీకృష్ణ,తిరుపతి,శ్రీనివాస్ రెడ్డి,మధుకర్,లక్ష్మీ నరసయ్య,లలిత,అనిత,ప్రశాంత, పాఠశాల విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.





### మొగి పురుగు యొక్క ఉధృతి తగ్గించడానికి తోర్నాల వ్యవసాయ కేంద్రం శాస్త్రవేత్త

## డాక్టర్ పల్లవి చేత రైతులకు తగు సలహాలు సూచనలు

**నంగునూరు మండలం వెలుతురు జనవరి 31:** నంగునూరు మండలంలోని అంక్సాపూర్ ఖానాపూర్ నాగరాజ్ పల్లి నంగునూర్ సిద్దన్నపేట్ గ్రామాలలో వ్యవసాయ శాఖ మరియు తోర్నాల పరిశోధన స్థానం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో వరి పంట పొలాలను పరిశీలించడం జరిగింది. వరిలో మొగిపురుగు (కాండం తొలిచే పురుగు) ఉధృతి ఎక్కువగా ఉందని గమనించడం జరిగింది.

మొగి పురుగు యొక్క ఉధృతి తగ్గించడానికి చేపట్టవలసిన నివారణ చర్యల గురించి వ్యవసాయ పరిశోధన స్థానం తొర్నాల నుంచి డాక్టర్ పల్లవి రైతులకు తగు సలహాలు సూచనలు చెప్పడం జరిగింది.

ఈ యాసంగిలో నారుమడి మరియు పిలక దశల్లో కాండం తొలిచే పురుగు రెక్కల పురుగుల ఉధృతి అధికంగా గమనించడం జరిగింది. కావున నివారణకు ఈ క్రింది సూచనలు పాటించాలి.

పురుగు ఉధృతిని గమనించడానికి దీపపు ఎరను, సోలార్ దీపపు ఎర లేదా లింగాకర్షక బుట్టలను అమర్చుకొని రెక్కల పురుగులపై నిఘా పెట్టాలి.

పిలకదశలో ఎకరాకు 3 లింగాకర్షక బుట్టలు పెట్టి అందులో వారానికి బుట్టకు 25–30 పురుగులు పడినప్పుడు తప్పనిసరిగా సస్యరక్షణ చేపట్టాలి. పిలకదశలో ఎకరాకు 3 లింగాకర్షక బుట్టలు పెట్టి అందులో వారానికి బుట్టకు 25–30 పురుగులు పడినప్పుడు తప్పనిసరిగా సస్యరక్షణ చేపట్టాలి.

ఈ యాసంగిలో నారుమడి దశలో ఆశించే నష్టపరుస్తుంది. గనుక నారు మడిలో కార్బోఫ్యూరాన్ 3సిజి గుళికలు లేదా 600 గ్రా. ఫిప్రోనిల్ 0.3జి గుళికలు వేయాలి.

ఒకవేళ నారుమడిలో వేయకపోతే 15 రోజుల వయసున్న, పిలకదశలో ఉన్న వరిపైరులో ఈ యాసంగిలో తప్పకుండా ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3సిజి గుళికలు 10 కిలోలు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు లేదా క్లోరాంట్రా నిలిప్రోల్ 0.4జి గుళికలు 4 కిలోలు 20–25 కిలోల ఇసుకలో కలిపి బురద పదునులో వేయాలి.

అలాగే మొగిపురుగు నివారణకు సిఫారసు చేయబడని ఇతర 10జి లేదా సేంద్రీయ గుళికలను యూరియాతో కలిపి వేయడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదని రైతు సోదరులు గమనించాలి.

గత రెండు సంవత్సరాల నుండి పురుగు ఉధృతి అధికంగా ఆశించి నష్టపరుస్తుంది. గనుక వరిపంట చిరుపొట్ట దశలో రెక్కల పురగుల ఉధృతి గమనించినట్లైతే కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50% ఎస్పి 2గ్రా. (400గ్రా./ఎకరాకు) లేదా ఎకరాకు క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ. (60మి.లీ./ఎకరాకు) లేదా ఐసోసైక్లోసీరమ్ 0.6 మి.లీ. (120మి.లీ./ఎకరాకు) ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి

ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు మండల వ్యవసాయ అధికారి గీత వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల శాస్త్రవేత్త డాక్టర్ పల్లవి గారు వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష సాయి వర్మ రైతులు పాల్గొన్నారు.





## నవ సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనది

**తెలంగాణ రాష్ట్ర సమాచారశాఖ కమీషనర్ కె.అశోక్ రెడ్డి**

**'ప్రజాకలం' తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ**

**హైదరాబాద్,వెలుతురు, జనవరి 31:** ప్రజల శ్రేయస్సును ఆకాంక్షిస్తూ నవ సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమైనదని తెలంగాణ రాష్ట్ర సమాచారశాఖ కమీషనర్ కె.అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం "ప్రజా కలం" తెలుగు దిన పత్రిక 2024వ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా కలం సంపాదకులు కలకొండ రామకృష్ణ మరియు తెలంగాణ స్మాల్, మీడియం న్యూస్ పేపర్స్ & మ్యాగజైన్స్ అసోసియేషన్ అధ్యక్షులు యూసుఫ్‌బాబు సమాచారశాఖ కమీషనర్ కె.అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ ప్రతి నిత్యం తమ వార్తా కథనాలతో ప్రజలను చైతన్యవంతం చేస్తూ జర్నలిస్టులు చేస్తున్న సేవలు వెలకట్ట లేనివని కొనియాడారు.ముఖ్యంగా సమాజంలో జరుగుతున్న అవినీతి,అక్రమాలను వెలికితీస్తూ సామాజిక సమస్యలపై కూడా జర్నలిస్టులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అండగా నిలబడాలన్నారు. ప్రభుత్వాలు,ప్రజలకు వారధిగా నిలిచే జర్నలిస్టులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రజా సమస్యలపై ప్రజాకలం దినపత్రిక అందిస్తున్న వార్తా కథనాలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విశాలనేత్రం సంపాదకులు షేక్ జాన్ షహిద్, సంపాదకురాలు సాజిదాసికెందర్, సూర్యాస్త్రం సంపాదకులు మోసిన్, స్పిరిటాఫ్ వరల్డ్ రియాసాత్, చాటింపు సంపాదకులు యాతాకుల అశోక్ (లింగయ్య), అన్వేషణనేత్రం సంపాదకులు గొల్ల రమేష్, మిలీనియం సంపాదకులు యూసుఫ్ ఖాద్దిరి, టుడే ఫ్రీడమ్ సంపాదకులు అజాం ఖాన్, తెలంగాణ పవర్ సంపాదకులు నస్రీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు రాజకీయంగా తగిన గుర్తింపు ఇవ్వాలి

**సిద్దిపేట టౌన్ వెలుతురు జనవరి 31:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలను రాజకీయం గా ముందుకు రాకుండా అనేక పార్టీలు కుట్రలు పన్నుతున్నాయి రానున్న పార్లమెంట్ మరియి స్థానిక సంస్థ ఎన్నికలలో మరియు నామినేటెడ్ పదవులలో బీసీలకి పెద్ద పిటా వెయ్యాలి బీసీ జనాభా ప్రతి పదికన పదవులను కేటాయించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలి అలాగె

మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం లో సుమారు 80% జనాభా బీసీలది కానీ ఇప్పటివరకు ఒక్కసారి బీసీ నాయకుడు కూడా పార్లమెంట్ కు పోకపోవడం బాధాకరం కాబట్టి జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్‌లో మూడు ప్రధాన



పార్టీలు కూడా బీసీలకి టికెట్ ఇచ్చి బీసీల గౌరవాన్ని కాపాడాలి బీసీలకి టికెట్ ఇవ్వకుండా రాజకీయంగా బీసీలని అణిచివేయాలి అని చూస్తే స్వంత్ర అభ్యర్థి గా ఒక బీసీ నాయకుడిని ఎలక్షన్ లలోని పోటీకి దింపి గెలిపించుకుంటాం అని హెచ్చరిస్తు త్వరలోనే మా భవిష్యత్తు ప్రణాళికను వివరిస్తాం

అలాగే రాజకీయ పార్టీ లలోని కొంతమంది నాయకులు వాళ్ళు ప్రశ్నిస్తే మనకి పదవులు వస్తాయ్ అని పెదవులు మూసుకొని కూర్చుంటున్నారు అలాకాకుండా కలిసి రావాల్సిందిగా పిలుపునిస్తున్నాం అందరం కలిసి కట్టుగా పోరాడితే భవిష్యత్తు మన బీసీలదే అని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో కంకటి నవీన్ గౌడ్ పడిగే ప్రశాంత్ ముదిరాజ్ వల్లపు పవన్ కుమార్ సంతోష్ గౌడ్ భార్గవ్ గౌడ్ నిమ్మల అరుణ్ ముదిరాజ్ తదితరులు పాలుగోన్నారు.



**నూతనకల్, వెలుతురు న్యూస్ :** మండల పరిధిలోని చిల్పకుంట్ల సర్పంచి కొంపెల్లి రాంరెడ్డిపదవి విరమణ సందర్భంగా ఆత్మీయ సన్మానం జరిగింది.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, ఎంపీపీ బూరెడ్డి కళావతి సంజీవరెడ్డి గ్రామ శాఖ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## పదవి కాలం ముగియడంతో ఖానాపూర్ పాలక వర్గానికి ఘనంగా వీడ్కోలు

**నంగునూర్ మండలం వెలుతురు జనవరి31:** ఖానాపూర్ గ్రామ పంచాయతీ పాలక వర్గాల పదవి కాలం ముగిసిన సందర్భంగాగ్రామ సర్పంచ్ ఐలేని సత్తవ్వ ఉపసర్పంచ్ లలిత భాస్కర్ రెడ్డి మరియు వార్డు మెంబర్లు పంచాయతీ



సెక్రెటరీ అంగన్వాడి టీచర్స్ మరియు ఏఎన్ఎం లను మరియు పాఠశాల నుండి ఈ మధ్యనే బదిలీపై వెళ్లిన ప్రధాన ఉపాధయాయులు సుధాకర్ రావు ని మరియు పాఠశాలకి బదిలీపై వచ్చిన ఉపాధయాయులు ముకుందం సార్ ని ఘనంగా సత్కరించుకోవడం జరిగింది. గ్రామ సర్పంచ్ ఐలేని సత్తవ్వ మాట్లాడుతూ మా గ్రామ పంచాయతి కి నిధులు మంజూరు చేసి అభివద్ధి నీ అందించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారికి గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు ఇన్ని రోజులు సహకరించిన గ్రామపంచాయతీ సిబ్బంది మరియు కార్యదర్శి ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## బాలసంధానం వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 31 :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణ కేంద్రంలో బాలసందనం వసతి గృహాన్ని అకస్మికంగా తనిఖీ చేసి కావలసిన అవసరాలు బిల్డింగ్ స్థితిగతులను వాడంతో అడిగి తెలుసుకున్న జిల్లా



కలెక్టర్ వల్లూరు క్రాంతి. వసతికి కావాల్సిన అవసరాల గురించి కలెక్టర్ మేడం గారికి సవివరంగా అవసరాలు, కావలిసిన సదుపాయాల గురించి వివరించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చంద్రశేఖర్ ఆర్డీవో వెంకటేశ్వర్లు. మండల నాయకులు నేతలు తదితరులు పాల్గొన్నారు.

## 7,094 మంది స్టాఫ్ నర్సులకు నియామకపత్రాలు

### టీఎస్పీఎస్సీ ద్వారా భర్తీకి చర్యలు

### త్వరలోనే ఉద్యోగాల భర్తీ చేపడతామన్న సిఎం రేవంత్

**హైదరాబాద్,జనవరి31(వెలుతురు):** టీఎస్పీఎస్సీ ద్వారా త్వరలో ఉద్యోగాల భర్తీ చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తగా ఎంపికైన 7,094 మంది స్టాఫ్ నర్సులకు నియామకపత్రాలు అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం మాట్లాడుతూ.. త్వరలో 15వేల పోలీసు ఉద్యోగాలూ భర్తీ చేయనున్నట్టు చెప్పారు. 'విద్యార్థుల త్యాగాల మీద తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. స్టాఫ్ నర్సుల నియామకం చాలా రోజులుగా పెండింగ్‌లో ఉంది. పేదలకు ఉద్యోగాలు ఇచ్చి వారి కళ్లలో ఆనందం చూసే ప్రభుత్వం ఇది. ఆరోగ్య తెలంగాణ నిర్మించడంలో వారిదే కీలకపాత్ర. గడిచిన పదేళ్లలో తెలంగాణ యువత ఆకాంక్షలు నెరవేరలేదు. గత ప్రభుత్వం వాళ్ల కుటుంబసభ్యుల గురించి మాత్రమే ఆలోచించింది. తెలంగాణ కోసం పోరాడిన యువతపై కేసులు పెట్టి వేధించింది. కుమార్తెను ప్రజలు ఓడిస్తే వెంటనే ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. తెలంగాణ కోసం పోరాడిన వారి ఉద్యోగాల గురించి కేసీఆర్ ఆలోచించలేదు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుంది. టీఎస్పీఎస్సీ ప్రక్షాళనలో భాగంగా కొత్త ఛైర్మన్, సభ్యులను నియమించాం. ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం' అని సీఎం తెలిపారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థుల ఫలితాలలో సిద్దిపేట టాప్‌లో ఉంచలన్నదే హరీష్ రావు సంకల్పం

**నంగునూర్ మండలం వెలుతురు జనవరి 31:** నంగునూర్ మండల 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ పుస్తకాలు జిల్లా పరిషత్ పాలమకుల అంక్షపుర్ గ్రామ పాఠశాలలో పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థుల కోసం ఓ తండ్రిలా హరీశ్ రావు కష్టపడుతున్నారని వారి కృషిలో తాము భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు అన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు హరీశ్ రావు తన పిల్లలుగా భావిస్తు స్నాక్స్ ఏర్పాటు చేస్తున్నారని ఇప్పటికే తల్లి తండ్రులకు ఉత్తరం పంపారన్నారు. ప్రస్తుతం డిజిటల్ కంటెంట్ బుక్స్ ఇస్తున్నారని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హరీశ్ రావు కష్టానికి ప్రతిఫలంగా పదో తరగతి ఫలితాల్లో అందరూ ఉత్తీర్ణులై ఎమ్మెల్యేకు బహుమతిగా అందివ్వాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జప శ్రీకాంత్ రెడ్డి రాష్ట్ర అయిల్ ఫామ్ రైతు వేల్పేర్ సోసైటి ఉపాధ్యక్షులు ఎడ్ల



సోమిరెడ్డి నంగునూర్ పిఎసియస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్ మాజీ మార్కేట్ చైర్మన్ రాగుల సారయ్య మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అనగొని లింగం గౌడ్ గ్రామ సర్పంచ్లు ఉపసర్పంచ్లు ఎంపిటిసిలు వార్డ్ మెంబర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరుల పాల్గొన్నారు.






## మైలారం పంచాయతీ పాలక మండలికి ఘనంగా సన్మానం...

**గన్నేరువరం, వెలుతురు జనవరి 31:** గన్నేరువరం మండలం మైలారం గ్రామపంచాయతీ సర్పంచ్ పదవీకాలం ముగిసిన నేపథ్యంలో బుధవారం గ్రామ పంచాయతీలో స్థానిక సర్పంచ్ దుడ్డు రేణుకా మల్లేశం , ఉప సర్పంచ్ కరిష్మా, వార్డు సభ్యులను లను శాలువా తో ఘనంగా సన్మానించారు. మైలారం గ్రామ అభివృద్ధికి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు ఎంతో కృషి చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మైసంపల్లి తిరుపతి, వోడ్నాల నరసయ్య, వారాల సత్తయ్య, వారాల మల్లేశం, దుడ్డు పరశురాం, బద్దం శ్రీనివాస్ రెడ్డి, వారల సత్తయ్య, దుడ్డు నాగరాజు, బండి మహేష్, నూకల ఓదెలు, తోట లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రీట్‌ఫుడ్ వ్యాపారి కుమారికి సిఎం అండ

### ఆమె వ్యాపారానికి అడ్డంకులు వద్దని ఆదేశం

### అక్కడే వ్యాపారం నిర్వహించుకునేలా సూచన

### ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్న రేవంత్

**హైదరాబాద్,జనవరి31(వెలుతురు):** చిరు వ్యాపారి కుమారి ఫుడ్ స్టాల్ స్థలాన్ని మార్చాలన్న అధికారుల నిర్ణయంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఫుడ్ స్టాల్ స్థల మార్పు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ, ఎంఏయూడీ అధికారులకు రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. కుమారి మొన్నటివరకు వ్యాపారం చేసుకున్న స్థానంలోనే తన వ్యాపారాన్ని తిరిగి కొనసాగించుకోవచ్చని తెలిపారు. ప్రజా పాలనలో సామాన్యులకి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. త్వరలోనే ఆమె స్టాల్‌ను సందర్శిస్తామని సైతం రేవంత్ తెలిపారు.

హైదరాబాద్ స్ట్రీట్ ఫుడ్ అనగానే ఇటీవలి కాలంలో కుమారి పేరు బాగా వినిపిస్తోంది. ఆమె కొన్నేళ్లుగా వ్యాపారం నిర్వహిస్తున్నప్పటికీ ఇటీవలి కాలంలో కొందరు యూట్యూబ్ ఛానల్స్ వాళ్లు బ్లాగ్స్ చేయడంతో ఆమె వీడియోలు బాగా వైరల్ అయిపోయాయి. దీంతో ఆమె ఓవర్ నైట్‌లో యూట్యూబ్ స్టార్ అయిపోయింది. మధ్యాహ్నం ఒంటి గంట అయితే కుమారి ఫుడ్ ట్రక్ వద్ద విపరీతమైన రద్దీ ఉంటోంది. తాజాగా ఆ ఏరియాలో ఆమె ఫుడ్ స్టాల్ కారణంగా విపరీతంగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. దీంతో ఆమె ఫుడ్ ట్రక్‌ను ట్రాఫిక్ పోలీసులు అడ్డుకున్నారు. ఆమె పోలీసులను ఫుడ్ వేస్ట్ అవుతుందని వేడుకోవడంతో వదిలేశారు. కాగా.. గత రాత్రి ఆ ఏరియాలో ఫుడ్ కోసం వేసి టెంట్లన్నింటినీ పోలీసులు తొలగించారు. ఫుడ్ స్టాల్ స్థలాన్ని మార్చాలని అధికారులు ఆదేశించారు. ఈ విషయాలన్నీ సీఎం రేవంత్ దృష్టికి వెళ్లడంతో ఆయన ఫుడ్ స్టాల్ స్థల మార్పిడి



నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇలా తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ అయిన కుమారి ఆంటీ హోటల్ రాజకీయంగా కూడా దుమారం రేపింది. కారణం ఏదైనా సరే ఆమె హోటల్‌ను పోలీసులు తీసేయడం వివాదమైంది. రేవంత్ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. దీంతో సీఎం రేవంత్ రెడ్డి స్పందించాల్సి వచ్చింది.

కుమారి అంటీ హోటల్ అక్కడే కొనసాగించాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ జాం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సామాన్యులకు రక్షణ ఉంటుందని... స్వయం ఉపాధితో బతికే వారికి అండగా ఉంటామన్నారు. కుమారి అంటీ హోటల్ నిర్వహించకునే విధంగా ట్రాఫిక్ పోలీసులు అనుమతి ఇవ్వాలని డీజీపీని ఆదేశించారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సీపీఆర్వో అయోధ్యరెడ్డి తన సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్టు పెట్టారు. ఆవిడ విక్రయించే వంటకాలు రుచికరంగా ఉండటంతో కుర్రకారు అక్కడ తినేందుకు క్యూ కడతారు. వారు తమ వాహనాలను రోడ్డుపైనే పార్కు చేస్తుండటంతో రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు ఆటంకం కలుగుతోంది. దీంతో కుమారి ఆంటీపై పోలీసులు కేసు నమోదు చేశారు. రోడ్డుపై అమ్మడానికి వీల్లేదంటూ ట్రాఫిక్ పోలీసులు ఆమెను హెచ్చరించారు. దీంతో కుమారీ ఆంటీ తాను నమ్ముకున్న సోషల్ మీడియానే మరొకసారి ఆశ్రయించారు. తనకు న్యాయం చేయాలంటూ వీడియోలు పోస్ట్ చేశారు. మీడియా వల్లనే తనకు పేరొచ్చిందనీ, ఇప్పుడు కూడా మీడియానే తనకు సాయం చేయాలని ఆమె వేడుకున్నారు.చివరకు కుమారీ ఆంటీ విన్నపాలు ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరాయి. కుమారీ ఆంటీ అంగడిని అక్కడినుంచి తొలగించనక్కరలేదని, అక్కడే ఆమె తన వ్యాపారం కొనసాగించుకోవచ్చుననీ స్పష్టం చేసింది.






# 2న ఇంద్రవెల్లికి సిఎం రేవంత్ రాక

## ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

**ఆదిలాబాద్,జనవరి31(వెలుతురు):** ఫిబ్రవరి 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లిలో పర్యటించనున్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో ఇంద్రవెల్లిలో సభ ఏర్పాట్లను పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. సీఎం సభకు త్వరగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండొద్దన్నారు. కాగా, ఇంద్రవెల్లి నుంచే పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని రేవంత్ రెడ్డిప్రారంభించనున్నారు. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టగానే ఇంద్రవెల్లిలో భారీ సభ నిర్వహించిన ఆయన సీఎం అయిన తర్వాత కూడా తొలి సభను అక్కడే



నిర్వహించబోతున్నారు. ఇంద్రవెల్లి అమరుల స్మారక స్మృతి వనానికి శంఖుస్థాపన చేయనున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తొలి సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# జ్ఞానవాపిలో శివుడికి పూజలు


## బేస్‌మెంట్ ప్రాంతలో పూజలకు కోర్టు అనుమతి

**వారణాసి,జనవరి31(వెలుతురు):** కాశీ కూడా హిందూవులదే.. వారణాసి పుణ్యక్షేత్రంలో ఉన్న జ్ఞానవాపి మసీదు బేస్ మెంట్ ప్రాంతంలో శివుడికి పూజలు చేసుకోవచ్చని వారణాసి కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. జ్ఞానవాపి మసీదుపై జరిగిన విచారణలో బుధవారం ఈ మేరకు తీర్పు వెల్లడించింది న్యాయస్థానం.కోర్టు తీర్పుతో హిందువులకు ఇది అతిపెద్ద విజయం అని కాశీవిశ్వనాథ ట్రస్ట్ తెలిపింది. దీంతో వారం రోజుల్లో పూజలు ప్రారంభిస్తామని కాశీవిశ్వనాథ ట్రస్ట్ ప్రకటించింది. జ్ఞానవాపి మసీదులో వారం రోజుల్లో శివుడికి పూజలు చేయటానికి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు లాయర్ శంకర్ జైన్. ఇకపై జ్ఞానవాపి మసీదులో శివుడికి పూజలు చేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కోర్టు తీర్పు తర్వాత కాశీ విశ్వనాథుని ట్రస్ట్ స్పందించింది. వారం రోజుల్లో మసీదులోని వ్యాస్ కా టెఖానా ప్రాంతంలో ఉన్న హిందూ దేవతల విగ్రహాలకు పూజలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించింది. జ్ఞానవాపి మసీదులో బేస్‌మెంట్‌లో పూజలు చేసేందుకు హిందువులను బుధవారం వారణాసి కోర్టు అనుమతించింది. విశ్వనాథుని ఆలయం నుండి పూజారులు పూజలు నిర్వహించవచ్చని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. మసీదు బేస్ మెంట్ లోకి ప్రవేశించకుండా నిరోధించే బారికేడ్లను తొలగించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ) సర్వే సమయంలో ఈ ప్రాంతంలోకి ప్రవేశించకుండా బారికేడ్లను ఏర్పాటు చేయాల్సిందిగా సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. కోర్టు ఆదేశాల మేరకు 1993కి ముందు తరహాలోనే బేస్‌మెంట్‌లో పూజలకు వెళ్లేందుకు అనుమతించాలని హిందూ పిటిషనర్ల తరుపు న్యాయవాదులు కోర్టును కోరారు. దీనిపై ఇంతేజామియా మసీదు కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. బేస్‌మెంట్ మసీదులో భాగమని స్పష్టం చేశారు. అక్కడ పూజలు చేయడానికి వీలు లేదన్నారు. బేస్‌మెంట్ మసీదులో భాగమని, అది వక్ఫ్‌బోర్డు ఆస్తి అని పేర్కొన్నారు. అక్కడ పూజలు చేయకూడదని వాదించారు.

# పేటిఎంపై ఆర్‌బిఐ ఆంక్షలు

## ఫిబ్రవరి 29 తరవాత సర్వీసులకు బ్రేక్

**హైదరాబాద్,జనవరి31(వెలుతురు):** పేటీఎంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆంక్షలు విధించింది. ఫిబ్రవరి 29వ తేదీ తర్వాత పేటీఎం సర్వీసులకు బ్రేక్ వేసింది. ఆర్బీఐ కొత్తగా




తీసుకొచ్చిన నిబంధనలు, ఆంక్షలతో.. పేటీఎం యాప్ లో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్, పేటీఎం వ్యాలెట్ సేవలు 2024, ఫిబ్రవరి 29వ తేదీ తర్వాత పని చేయవు. మిగతా లావాదేవీలు అన్నీ యధావిధిగా కొనసాగుతాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పష్టం చేసింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త ఆంక్షలు విధించింది. బుధవారం(జనవరి 31) విడుదల చేసిన ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్, వాలెట్, ఫాస్ట్ ట్యాగ్ వంటి ప్రీపెయిడ్ అప్షన్లనుంచి డిపాజిట్లు, క్రెడిట్ లావాదేవీలు, టాప్ అప్స్ కు అనుమతి లేదని ఆర్బీఐ తెలిపింది. ఆర్‌బీఐ సిస్టమ్ ఆడిట్ నివేదిక, ఎక్స్‌టర్నల్‌ఆడిటర్ కాంప్లయన్స్ వాలిడేషన్ రిపోర్ట్ ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు సెంట్రల్ బ్యాంక్ తెలిపింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ (పీపీబీఎల్)లో నిబంధనలను ఉల్లంఘించినట్టు గుర్తించామని పేర్కొంది. అయితే, సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలు, కరెంట్ ఖాతాలు, ప్రీపెయిడ్ సాధనాలు, ఫాస్ట్‌ట్యాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్‌లు వంటి వారి ఖాతాల నుంచి కస్టమర్లు తమ బ్యాలెన్స్‌లను ఉపసంహ రించుకోవచ్చు. ఎప్పట్లాగే వాడుకోవచ్చు. ఇదిలా ఉంటే, కొత్త కస్టమర్‌లను తీసుకోవడాన్ని తక్షణమే ఆపివేయాలని పీపీబీఎల్‌ని ఆర్‌బీఐ గత మార్చిలో ఆదేశించింది.

# సీపీఎంను ఎప్పటికీ క్షమించబోను

## పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ

**పశ్చిమ బెంగాల్,జనవరి31(వెలుతురు):** సీపీఎంను తాను ఎప్పటికీ క్షమించబోనన్న పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అన్నారు. కాంగ్రెస్ తన ప్రతిపాదనను తిరస్కరించడం వల్లే రాష్ట్రంలో ఆ పార్టీతో కలిసి పనిచేయడం లేదన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని బలోపేతం చేసేందుకే సీపీఎంతో కలిసి కాంగ్రెస్ పనిచేస్తోందని ఆరోపించారు. తాను ప్రతిపాదించిన రెండు స్థానాల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ నిరాకరించడంతోనే రాష్ట్రంలో ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించామని తెలిపారు.మూడున్నర దశాబ్దాల పాటు రాష్ట్రాన్ని పాలించిన సీపీఎం.. ప్రజలను ఎంతో



వేదనకు గురి చేసిందని మమతా బెనర్జీ విమర్శలు గుప్పించారు. అందుకే ఆ పార్టీని తాను ఎన్నడూ క్షమించనన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి కనీసం ఒక్క ఎమ్మెల్యే కూడా లేరని మమతా బెనర్జీ అన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ కు రెండు లోక్‌సభ స్థానాలు ఇచ్చేందుకు సిద్ధమయ్యానన్నారు. కానీ, వాళ్లు మరిన్ని కావాలని అడగడంతో ఒక్క సీటు కూడా ఇచ్చేది లేదని తేల్చి చెప్పానన్నారు. రాష్ట్రంలో బీజేపీని రాజకీయంగా ఎదుర్కొనే సామర్థ్యం టీఎంసీకి ఉందని మమతా బెనర్జీ పేర్కొన్నారు. వివిధ పథకాల కింద కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగు బకాయిలపైనా మమతా బెనర్జీ స్పందించారు. రాష్ట్రానికి రూ.7వేల కోట్లు రావాల్సి ఉందని పేర్కొన్నారు. ఆ మొత్తాన్ని ఫిబ్రవరి 1 నాటికి విడుదల చేయకుంటే ధర్నా చేస్తానని ఆమె హెచ్చరించారు. ఉద్యమం ద్వారా తమ వాటాను ఎలా సాధించాలో తనకు తెలుసునన్నారు. ఫిబ్రవరి 2న నిర్వహించే ధర్నాలో అందరూ పాల్గొనాలని పార్టీ నేతలు, కార్యకర్తలకు మమతా బెనర్జీ పిలుపునిచ్చారు.

# అవాకులు పేలుతున్న హరీష్‌కు గడ్డిపెట్టండి

## వారి ఉద్యోగాలు ఊడడంతో నిరుద్యోగులకు ఉద్యోగాలు

## గత ప్రభుత్వంలో వారికే ఉద్యోగాలు ఇచ్చుకున్నారు

## కెసిఆర్‌కు సిఎం రేవంత్ రెడ్డి సూచన

**హైదరాబాద్,జనవరి31(వెలుతురు):** గత ప్రభుత్వంలో ఉన్న వారు తమ సొంత ఉద్యోగాలు మాత్రమే చూసుకున్నారని, పోరాడి తెలంగాణ తెచ్చుకున్న వారిని పట్టించుకోలేదని సిఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు.
వారి ఉద్యోగాలు పోవడంతో ఇప్పుడు తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల ఉద్యోగాలకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాబోయే ఏడాదిలో తెలంగాణ రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తగా ఎంపికైన 7,094 మంది స్టాఫ్ నర్సులకు రేవంత్ రెడ్డి అపాయింట్ మెంట్ లెటర్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి.. అతి త్వరలోనే ఖాళీగా ఉన్న 15 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి అప్పులు ఉన్నప్పటికీ.. ఆర్థిక భారం ఎక్కువ అయినప్పటికీ ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. పదేళ్ల బీఆరెస్ పాలనలో నిరుద్యగులకు ఒరిగిందేం లేదు. తమ కుటుంబ సభ్యులకు పదవుల గురించి తప్ప.. వాళ్లు రాష్ట్రంలో నిరుద్యోగులకు న్యాయం చేయాలనే ఆలోచన చేయలేదన్నారు. వాళ్ల ఉద్యోగాలు ఊడగొట్టగానే రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. మేం ఉద్యోగాలు భర్తీ చేయడానికి ప్రయత్నిస్తుంటే మా ప్రభుత్వంపై హరీష్
శాపనార్థాలు పెడుతుండు. హరీష్ రావు గారు.. పిల్లి శాపనార్దాలకు ఉట్టి తెగిపడదు. అవాకులు చెవాకులు పలకడం కాదు... ఒక్కసారి ఇక్కడున్న పేదోళ్ల బిడ్డల కళ్లలో ఆనందం చూడండి. కేసీఆర్ గారు.. మీరైనా పిలిచి మీ అల్లుడికి గడ్డి పెట్టండి. మా ప్రభుత్వం టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసి కొత్త చైర్మన్, సభ్యులను నియమించింది. ఈ వేదిక నుంచి మీకు మాట ఇస్తున్నా. నిరుద్యోగులకు ఇచ్చిన మాటకు మేం కట్టుబడి ఉన్నాం. ఏడాదిలోగా 2లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తాం. మీ కళ్ళల్లో ఆనందం చూసి.. ఫామ్ హౌస్ లో ఉన్నోళ్లు కుళ్లుకున్నా.. కడుపులో దుఃఖం పొంగుకొచ్చినా ఉద్యోగాల భర్తీ ఆగదు' అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎంతో మంది యువత, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. ప్రస్తుతం స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు ఇవ్వడం.. నిరుద్యోగుల కలల సాకారం చేయటంలో ఇది తొలి అడుగు అని రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడటానికి కారణమే నిరుద్యోగ సమస్య అని గత ప్రభుత్వం వాళ్ల కుటుంబ సభ్యుల గురించి మాత్రమే ఆలోచించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం పోరాడిన యువతపై కేసులు పెట్టి వేధించారని అన్నారు. కేసీఆర్ కుమార్తె కవితను ప్రజలు ఓడిస్తే వెంటనే ఆమెకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి ఉపాధి కల్పించారని విమర్శించారు. తెలంగాణ కోసం పోరాడిన వారి ఉద్యోగాల గురించి కేసీఆర్ ఏనాడూ ఆలోచించలేదని విమర్శించారు. టీఎస్పీఎస్సీని ఇప్పటికే




గుర్తుచేశారు. ఎంతో పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టాఫ్ నర్సుల నియామకం చాలా రోజులుగా పెండింగ్‌లో ఉందని.. పేదలకు ఉద్యోగాలు ఇచ్చి వారి కళ్లలో ఆనందం చూడాలనే వారికి ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. ఆరోగ్య తెలంగాణ నిర్మించడంలో వారిదే కీలకపాత్ర అని అన్నారు. గడిచిన పదేళ్లలో తెలంగాణ యువత ఆకాంక్షలు నెరవేరలేదని అన్నారు. ప్రక్షాళన చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. అందులో భాగంగా కొత్త ఛైర్మన్, సభ్యులను నియమించామని అన్నారు. ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నాకు భద్రత పెంచండి: రాష్ట్రమంతా తిరగాల్సి ఉంది

## ఎస్కార్ట్ వాహనం కూడా ఇవ్వండి

## డిజిపికి లేఖ రాసిన పిసిసి చీఫ్ షర్మిల

**అమరావతి,జనవరి31(వెలుతురు):** రాజకీయంగా జోరు పెంచిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన భద్రతను పెంచాలని ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డికి బుధవారం లేఖ రాశారు. ప్రస్తుతం ఉన్న వన్ ప్లస్ వన్ భద్రతను ఫోర్ ప్లస్ ఫోర్‌కు పెంచాలని, పోలీస్ ఎస్కార్ వెహికల్‌ను కేటాయించాలని ఆమె లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖపై సానుకూలంగా స్పందించి తగిన భద్రతను కేటాయించాల్సిందిగా ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత రాష్ట్రమంతటా పర్యటించాల్సి ఉండడం, వచ్చే ఎన్నికల వాతావరణం నేపథ్యంలో తగిన భద్రతను కల్పించాలి అంటూ ఆమె ఆ లేఖలో పేర్కొన్నారు. వైఎస్ షర్మిలా రెడ్డి రాసిన లేఖ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ మారింది. భద్రతపై షర్మిలకు ఆందోళన ఉండడం వల్లే ఈ లేఖను రాశారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే, ఇది వరకు షర్మిలకు ఉన్న భద్రతను తగ్గించారని, దాన్ని పునరుద్ధరించాలంటూ ఆమె లేఖలో కోరారరి పలువురు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత షర్మిల జోరు పెంచారు. ప్రతిపక్షాలు కంటే అధికారంలో ఉన్న తన అన్నపైనే తీవ్ర స్థాయిలో ఆమె వ్యాఖ్యలు చేస్తున్నారు. వైసీపీ సోషల్ మీడియా కూడా



అంతే స్థాయిలో షర్మిలపై విమర్శలు గుప్పిస్తున్నారు. మరి కొంత మంది వైసీపీ నాయకులు ముందుకు వచ్చి షర్మిలపై తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ, వైసీపీ మధ్య రోజురోజుకూ అగ్గి రాజుకుంటోంది. వ్యక్తిగత విమర్శలు తారాస్థాయికి చేరిన నేపథ్యంలో.. రానున్న రోజుల్లో మరింత ఇబ్బందికర పరిస్థితి ఉంటుందని అంతా భావిస్తున్నారు. మరి కొద్ది రోజుల్లో షర్మిలారెడ్డి రాష్ట్ర వ్యాప్త పర్యటనకు సిద్ధమవుతున్నారు. జగన్‌పై విమర్శలు చేసిన నేపథ్యంలో వైసీపీ శ్రేణులు నుంచి ఇబ్బందులుంటాయనో, ఇతర గొడవలకు ఆస్కారం ఇవ్వకూడదన్న ఉద్దేశంతోనో షర్మిల భద్రత పెంపుపై డీజీపీకి లేఖ రాసినట్టు చెబుతున్నారు. దీనివల్ల కాంగ్రెస్ పార్టీ నిర్వహించే సమావేశాలు సజావుగా సాగే అవకాశముందని పేర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు రాసిన లేఖపై డీజీపీ ఎలా స్పందిస్తారన్న దానిపై ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం షర్మిలకు వన్ ప్లస్ వన్ భద్రత ఉంది. దీన్ని ఫోర్ ప్లస్ ఫోర్‌కు పెంచాలని షర్మిల కోరుతోంది. పీసీసీ ప్రెసిడెంట్ కోరినట్టు ఆ మేరకు భద్రతను కల్పించేందుకు డీజీపీ అంగీకరిస్తారా..? ఇప్పుడున్న భద్రతను రెట్టింపు చేస్తారా..? ప్రస్తుతమున్న భద్రతను కొనసాగిస్తారా..? అన్నది తేలాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాత్రం తగిన భద్రతను కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా, ఉంటే రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ, వైసీపీ మధ్య హోరాహోరీగా విమర్శలు, ప్రత విమర్శలు సాగుతున్నాయి. షర్మిల చేసే విమర్శలకు ప్రతిగా వైసీపీ కీలక నాయకులు తమదైన శైలిలో స్పందిస్తుండడంతో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. రానున్న రోజుల్లో అన్నా, చె÷-లలెల్ల మధ్య పోరు మరింత ఆసక్తకరంగా ఉండే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు.

# ఎపిలో మెగా డిఎస్సీకి కేబినేట్ ఆమోదం

## 6100 పోస్టులతో డీఎస్సీ నిర్వహణ

## అటవీశాఖలో 689 పోస్టుల భర్తీ

## వైఎస్‌ఆర్ చేయూత నాల్గో విడత నిధుల ఆమోదం

**అమరావతి,జనవరి31(వెలుతురు):** ఆరు వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ఉద్యోగాల భర్తీకి ఇవాళ భేటీ అయిన కేబినెట్‌లో అమోదం తెలిపింది. దీంతోపాటు మరిన్ని కీలకమైన నిర్ణయాలు తీసుకుంది మంత్రివర్గం. వీటితోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ సిలబస్ అమలుకు ఆమోదం తెలిపింది. 6100 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చేందుకు మంత్రిమండలి చర్చించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అటవీ శాఖలో ఖాళీలను భర్తీ చేసేందుకు కూడా ఓకే చెప్పారు. 689 పోస్టుల భర్తీకి ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. త్వరలోనే ఈ రెండింటికి సంబంధించిన నోటిఫికేషన్లు రానున్నాయి. వైఎస్‌ఆర్ చేయూత నాల్గో విడత నిధుల విడుదలకూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఫిబ్రవరి 16న చేయూత కింద ఇచ్చే నిధులు ఐదు వేల కోట్ల రూపాయలను జగన్ విడుదల చేయనున్నారు. నోటిఫికేషన్ వచ్చే లోపు ఈ నిధులు విడుదల చేయాలని జగన్ భావిస్తున్నారు. విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో, ఉన్నత విద్యాసంస్థల్లో ఉన్న నాన్ టీచింగ్ స్టాఫ్ పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచింది. వారి పదవీ విరమణ వయసు ఇప్పటి వరకు 60 ఏళ్లుగా ఉంది. దాన్ని ఇప్పుడు 62 ఏళ్లకు పెంచబోతున్నారు. ఎస్ఐపీబీ తీర్మానాలకు ఓకే చెప్పింది కేబినెట్. ఇంధన రంగంలో రూ. 22 వేల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ప్రతి గ్రామ పంచాయతీకి



ఒ సెక్రటరీ ఉండాలని క్యాబినెట్ తీర్మానించింది. దీనికి సంబంధించిన విధవిధానాలను త్వరలోనే ప్రకటించనున్నారు. మొత్తంగా ఏపీలో నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. 6,100 పోస్టులతో డీఎస్సీ నిర్వహణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాక్‌లో మంత్రి వర్గ సమావేశం జరిగింది. పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తూ..6,100 పోస్టులతో డీఎస్సీ నిర్వహణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వైఎస్సార్ చేయూత 4వ విడతకు ఆమోదంతో ఫిబ్రవరిలో వైఎస్సార్ చేయూత నిధులు విడుదలకు కేబినేట్ ఆమోదం తెలిపింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు రూ.5వేల కోట్ల నిధుల విడుదలకు ఆమోదం లభించింది. ఎస్ఐపీబీ ఆమోదించిన తీర్మానాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇంధన రంగంలో 22 వేల కోట్ల పెట్టుబడుల ప్రాతిపాదనలకు ఆమోదం తెలిపింది. ప్రతి గ్రామ పంచాయతీకి పంచాయతీ సెక్రటరీ ఉండాలన్న నిర్ణయానికి ఆమోదం లభించింది. ఎస్‌ఈఆర్టీలోకి ఐబీ భాగస్వామ్యానికి కేబినెట్ ఆమోదం ఇచ్చింది. యూనివర్శిటీలు, ఉన్నత విద్యా సంస్థల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది పదవీ విరమణ వయసు 60 నుంచి 62కు పెంచుతూ తీర్మానించింది. అటవీశాఖలో 689 పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం ఇచ్చింది. నంద్యాల, కర్నూలు జిల్లాల్లో రెండు విండ్ పవర్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాల్లో 600 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆర్జేయూకేటీకి రిజిస్ట్రార్ పోస్టు ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది. ఆ మేరకు చట్టంలో సవరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

# ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

## హైకోర్టులో విచారణ...వాయిదా

**హైదరాబాద్,జనవరి31(వెలుతురు):** ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంపై హైకోర్టులో దాఖలైన పిటిషన్ పై విచారణ జరిగింది. నాగోల్ కు చెందిన హరిందర్ అనే వ్యక్తి వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఉచిత ప్రయాణం వల్ల బస్సుల్లో రద్దీ తీవ్రంగా పెరిగిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. కుటుంబంతో కలిసి వెళ్లినప్పుడు కూర్చునే పరిస్థితి కాదు కదా.. కనీసం నిల్చునే పరిస్థితీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత ప్రయాణం కోసం జారీ జారీ చేసిన జీఓ 47ను రద్దు చేయాలని కోరారు. ఈ పిటిషన్‌లో ప్రజా ప్రయోజనమేమీ లేదని హైకోర్టు పిటిషనర్ పేర్కొన్నారు. ఇబ్బందులు ఎదుర్కొని పిల్ దాఖలు చేశారన్నారు. దీంతో ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని రిట్ పిటిషన్‌గా మార్చాలని రిజిస్ట్రీకి ఆదేశిస్తూ.. విచారణను ధర్మాసనం వాయిదా వేసింది. కాగా.. 2023 చివరాంకంలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించింది. ఆ హామీల్లో ఒకటైన మహాలక్ష్మి గ్యారంటీలో భాగంగా తెలంగాణకు చెందిన మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసింది. దీంతో ఆర్టీసీ బస్సుల్లో ఒక్కసారిగా రద్దీ పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో గొడవలు, ఘర్షణలు సైతం జరగడం గమనార్హం.





ఆనందయోగ

# మార్గమిదే



**భౌతికమైన సంపద ఎంత ఉన్నా అది ప్రాపంచిక సౌఖ్యాలు ఇవ్వగలదు. కానీ ఆనందాన్ని ఇవ్వలేదు. మన అంతరంగంలో జ్ఞానం పీఠం వేసుకొనే దాకా శాంతి లభించదు. ప్రకృతిని జయించానని విర్రవీగుతున్న మానవుడు తన భావోద్వేగాల మీద నియంత్రణ సాధించలేకపోతున్నాడు. వ్యక్తిగత జీవితంలోను, ఇతరులతో కలిసి నివసించే సహజీవనంలోను, ఉద్యోగ వ్యాపారాల్లోను తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నాడు. వీటన్నింటికీ విరుగుడు ధ్యాన, జ్ఞాన మార్గాలే!**

జీవితం ఒక ఆనంద సీమ అని అందరం అనుకుంటూ ఉంటాం. కానీ, చాలా మంది జీవితం ఎందుకంత నిర్లిప్తంగా ఉంటోంది? ఎందుకంటే మన జీవితంలో దేనికి స్థిరత్వం లేదు. ఏదీ శాశ్వతం కాదు. అయితే పరిణామక్రమంలో పరిణితి ఒక ప్రక్రియ. నిరంతరం చైతన్యశీలంగా ఉండటమే ఈ ప్రక్రియకున్న ఏకైక మార్గం. వ్యక్తుల అంతరంగాలు అనునిత్యం కొత్తదనాన్ని సంతరించుకోవాలి. అప్పుడే అవతలి వ్యక్తుల్లోని భిన్నత్వాన్ని, వ్యతిరేక తత్వాన్ని కూడా జీర్ణించుకోగలుగుతారు. కానీ ఆధునిక ప్రపంచంలో ఇది జరగడం లేదు. కొత్తదనాన్ని సంతరించుకోని వారిలో స్వార్థం పెరుగుతూ వెళ్తుంది. సర్వ అశాంతులకూ, సమస్త సంఘర్షణలకూ అదే కారణమవుతుంది. స్వార్థశక్తులకు, మార్పునకు మధ్య జరిగే ఘర్షణ వల్లే అశాంతి ఏర్పడుతుందంటాడు బుద్ధుడు.

### తోటలో పువ్వుల్లా...

ప్రపంచంలో అందరూ ఒకరితో మరొకరికి సంబంధం లేకుండా బతకగలిగితే ఇన్ని సమస్యలు ఉండవు. ఎవరి అభిప్రాయాలు వారివి. కానీ ఒక సంఘంలో నివసిస్తున్నప్పుడు సహజీవనం అనివార్యమవుతుంది. ఇతరుల దృక్పథాల్ని, అభిప్రాయాల్ని గౌరవించాల్సి వస్తుంది. పరమ విరుద్ధమైన ఆలోచనలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి వస్తుంది. సాధారణంగా మనతో ఏకీభవించేవారితో కలవటానికే మనం ఇష్టపడతాం. కానీ దాని వల్ల వృద్ధి ఉండదు. అభిప్రాయాల మధ్య ఘర్షణ, ఆలోచనలలో రాపిడీ ఉన్నప్పుడే ఎదుగుదల సాధ్యమవుతుంది. ఇతరుల వాదనలో ఉన్న సత్యాన్ని గ్రహించి, దానిని ఆచరించగలిగితే కొత్త మార్గాలు మన కళ్ల ముందు గోచరమవుతాయి. ఇతరులతో స్నేహంగా ఉండడం అంటే ప్రకృతితో స్నేహంగా, ఉండడమే. శరీరం కాలిపోయేంతటి ఎండలోనూ మనం జీవిస్తాం. దానికి పరమ విరుద్ధంగా ఉండే చలిలోనూ జీవిస్తాం. నిలువెల్లా తడిపి ముద్దచేసే వర్షంలోనూ జీవిస్తాం. వాటిలో మనం దేన్నీ ద్వేషించం. పరమ విభిన్నమైన వాతావరణ పరిస్థితుల్లో జీవించడానికి మనం సిద్ధమైనట్లే విభిన్నమైన వ్యక్తుల మధ్య జీవించడానికి కూడా మనం సిద్ధంగా ఉండాలి. మనం మన శత్రువుల్ని ప్రేమించగలంతటి ఉన్నతులం కాకపోవచ్చు. కానీ, మన ఆరోగ్యం , మన సంతోషం కోసమైనా కనీసం వారిని మన్నించి మరిచిపోవాలి. సాధారణంగా అందరికీ వైరుధ్యం అంటే ఒక వ్యతిరేకత ఉంటుంది. దాని నుంచి దూరంగా జరిగిపోవటానికి ప్రయత్నిస్తారు. కానీ దానిని అర్థం చేసుకుంటే గొప్ప సత్యాలు తెలుస్తాయి.

### దాంపత్యంలో....

పెళ్లిల్లు స్వర్గంలో నిర్ణయిస్తారు అంటారు. కానీ దాంపత్యం సరిగ్గా లేకపోతే ఆ జీవితాలు నరకకూపాలవుతాయి. దంపతుల హృదయాలలో కేవలం స్వార్థం మాత్రమే ఉంటే ఆ బంధం ఎంతో కాలం నిలబడదు. అడుగడుగునా తలెత్తే వైరుధ్యాలను అర్థం చేసుకొని, అసూయ, ఆగ్రహం, అనుమానం వంటి మానసిక స్థితులకు అతీతంగా ఉండటానికి సహనం కావాలి. ఔన్నత్యం మనిషిని దేవుడిగా మారుస్తుంది. హీనత్వం మనిషిని నిర్వీర్యం చేస్తుంది. ఇక్కడ మనం దేవతలంటే ఎవరో కూడా తెలుసుకోవాలి. దేవతలంటే సకల సద్గుణ సంపన్నులు అని కాదు.

ప్రపంచంలో ఎవరూ పరిపూర్ణులు కాదన్న సత్యాన్ని గుర్తించి వ్యవహరించే వారని అర్థం. ఇలాంటి ఔనత్యాన్ని కలిగినప్పుడు దాంపత్యం సజావుగా సాగిపోతుంది.

### మూలాలు పెకిలిస్తేనే...

అవగాహన, సహనం ఈ రెండు గుణాలతో వైరుధ్యాలను అధిగమించవచ్చు. ఇది సాధ్యం కానప్పుడు అశాంతి ప్రబలుతుంది. ప్రస్తుతం మనం అలాంటి పరిస్థితుల్లో ఉన్నాం. మునుపెన్నడూ లేనంతగా మనం శాంతి కోసం వెతుకుతున్నాం. ఇప్పుడు ఏర్పడిన అంశాంతి అంతా భౌతిక సంపద కోసం వెంపర్లాటం వల్ల వచ్చేదే. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంతో ప్రగతి సాధించిన అగ్ర రాజ్యాలు కూడా ఈ సమస్యతోనే బాధపడుతున్నాయి. భౌతికమైన పురోగతి మనిషిని సంతోషపెట్టలేదనే సత్యాన్ని మానవాళి విస్మరించింది. దానికి మూల్యం చెల్లిస్తోంది. జ్ఞానం దాని వల్ల సంక్రమించే నీతి, ఉదాత్తత, ఇవి మాత్రమే శాశ్వతమైనవని గ్రహించిన రోజు శాశ్వతంగా శాంతి ఏర్పడుతుంది. ఆ శాంతి సాధనకు పునాదిగా నిలిచే జ్ఞానాన్ని సముపార్జించటానికి ధ్యానం తోడ్పడుతుంది.

మన దేశంలో సుప్రసిద్ధ బౌద్ధ గురువుల్లో వెన్ దీపాంకర ఒకరు. ఆయన ఒక సారి టిబెట్‌లో దమ్మ తత్వం మీద ప్రసంగించటానికి వెళ్లారు. ఆయన తనతో పాటుగా ఒక వంట మనిషిని కూడా తీసుకువెళ్లాడు. ఆ వంట మనిషికి వంట సరిగ్గా రాదు. పైగా పేచీకోరు. అది గమనించిన కొందరు భక్తులు 'మీరు ఎందుకు ఆ వంట మనిషిని భరిస్తున్నారు? అతనిని వెనక్కి పంపేయండి. మీ అవసరాలు మేం చూసుకుంటాం' అని దీపాంకర వద్దకు వచ్చి ప్రశ్నించారు. అప్పుడు దీపాంకరుడు " అతన్ని నేను ఒక నౌకరుగా చూడటం లేదు. ఒక గురువుగా భావిస్తున్నాను. అతని అసమర్థత, పేచీకోరుతనం నాకు ప్రతి రోజూ పాఠాలు నేర్పుతూ ఉంటాయి. నాలో సహనాన్ని, నిబ్బరాన్ని పెంచుతూ ఉంటాయి.." అని సమాధానమిచ్చాడు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవటంలోనే మనిషి అసలైన సమర్థత దాగి ఉంటుంది.

---

# వృద్ధులకు ఆరోగ్య నియమాలు అవసరం



**పిండి పదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వు పదార్థాలు, ఖనిజ లవణాలు, పీచు పదార్థాలు రోగ నిరోధక శక్తికి కావలసిన విటమిన్లను, శరీర పోషణకు కావలసిన పదార్థాలను కలిగిన పదార్థాలే కాకుండా శరీరానికి నూతనోత్సాహాన్నిచ్చే కాఫీ, టీ లాంటివి కూడా ఆహార పదార్థాల జాబితాలోకే వస్తాయి. ఈ విషయంలో వృద్ధులకు మరింత అవగాహన అవసరం అంటున్నారు వైద్యులు..**

పండ్లు, కూరగాయలు, గింజలు, పప్పులు, కందమూలాలు, సుగంధ ద్రవ్యాలు మనకు ప్రకృతి ప్రసాదం. అన్నంతో కూడా ప్రకృతి సిద్ధమైన పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలను ఆహారంగా తీసుకుంటేనే శరీరానికి కావలసిన అన్ని రకాల పోషకాలు అందుతాయి. వయసు పైబడిన తరువాత అనేక కారణాలరీత్యా ఆహార విషయాల్లోనూ కొన్ని నియమాలు పాటించక తప్పదు. వృద్ధులకు విటమిన్‌డి, కాల్షియం, విటమిన్ బి12, పీచు, పొటా షియం వంటి పోషకాల అవసరం ఎక్కువ. అందుకే వాటికి సంబంధించిన అవగాహన ఉంటే ఆ ఆహారాన్ని తీసుకునే వీలుంటుంది.

వయసు పైబడినవాళ్లు ఎప్పుడూ తక్కువ కొవ్వు ఉండే పాల పదార్థాలు, ఆకు కూరలు, చేపలు తగినంతగా తీసుకోవటం ద్వారా విటమిన్‌డి, కాల్షియం పొందవచ్చు. ఇవి ఎముక పుష్టికి దోహదం చేస్తాయి.

చేపలు, సముద్ర ఆహారం, తేలికైన మాంసం నుంచి విటమిన్‌బి12 అందుతుంది.


సాధారణంగా వృద్ధాప్యంలో తప్పనిసరిగా వేధించే సమస్య మలబద్ధకం. రోజువారీ ఆహారంలో పండ్లు, కూరగాయలు, ముడి బియ్యం లేదా దంపుడు బియ్యం వంటి పొట్టు తీయని ధాన్యం ఎక్కువగా తీసుకుంటే ఆ బాధ నుంచి తేలిగ్గా బయటపడొచ్చు. ఎందుకంటే వీటన్నింటిలోనూ పీచు అధికంగా ఉంటుంది.

పండ్లు, కూరగాయలు, తక్కువ కొవ్వు ఉన్న పాల పదార్థాలలో వృద్ధులకు అవసరమైన పొటాషియం కూడా ఉంటుంది.

అందరిలాగే వృద్ధులు కూడా నూనె పదార్థాలు, వేపుళ్లు తగ్గించడం మంచిది. ముఖ్యంగా నెయ్యి, డాల్డా వంటి సంతృప్త కొవ్వులు తగ్గించి పొద్దు తిరుగుడు నూనె వంటివి మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది.

# వానాకాలంలో పిల్లలు జాగ్రత్త..!

- ఇపుడిపుడే వర్షాలు ప్రారంభమవుతున్నాయి. వర్షం వస్తే పచ్చదనం పలకరిస్తుంది.. వాతావరణం చల్లబడుతుంది. అయితే ఈ వర్షంతో పాటు రకరకాల వ్యాధులు కూడా పలకరిస్తాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు ఉండే తల్లిదండ్రులు మరీ జాగ్రత్తగా ఉండాలి. వానచినుకుల్లో చిందులేయాలని పిల్లలు తెగ ఆరాటపడతారు. వానలో తడిస్తే మాత్రం జలుబు.. దానివెంటే దగ్గు, జ్వరం వస్తుంది. ముఖ్యంగా వర్షాకాలంలోనే పిల్లలకి వ్యాధులు అతి సులువుగా వ్యాపిస్తాయి. అందుకే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి.
- వర్షాకాలం అంటే ఇల్లయినా, పరిసరాలైనా సరే చిత్తడితో కూడుకుని ఉంటాయి. ముందుగా వర్షం నీళ్లు ఇంటిచుట్టూ ఎక్కడైనా ఉండే వాటిని తేసేయాలి. అలాగే ఉంచితే మాత్రం ఈగలు, దోమలకి స్వాగతం పలికినట్లే. తద్వారా పిల్లలకి సులువుగా కలరా, మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు వచ్చే అవకాశముంది. అంతేనా అలర్జీలు, ఇన్‌ఫెక్షన్‌లు పిల్లల్ని త్వరగా అటాక్ చేసేది వర్షాకాలంలోనే.



- తడి బట్టలను, తడి టవల్స్‌ను ఇంట్లో ఉంచితే బాక్టీరియా, ఫంగస్ అభివృద్ధి చెందుతుంది. అందుకే వాటిని గాలి తగిలేట్లు ఆరేయాలి. మృదువైన యాంటీబాక్టీరియా సోప్‌తో కనీసం రోజుకు రెండుసార్లు పిల్లలకి స్నానం చేయించాలి.
- వానాకాలంలో పిల్లలకి మలేరియా వంటి జబ్బులు వచ్చే ప్రమాదముంది. తాగే నీళ్లు కలుషితం కాకుండా చూసుకోవాలి. తాజా ఆహారాన్నే తీసుకోవాలి. వర్షాకాలంలో పిల్లల జీర్ణక్రియ తగ్గుతుంది.
- ఇంటి ఫుడ్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. ఆ ఆహారంలో అల్లం, పసుపు లాంటి యాంటీఆక్సిడెంట్స్ ఉండేట్లు చూసుకోవటం ఉత్తమం. వేడి ఆహారాన్ని మాత్రమే పిల్లలకి పెట్టాలి. పచ్చిగుడ్డు, ఫ్రూట్ సలాడ్, లస్సీ, బటర్‌మిల్క్‌లకు దూరంగా ఉంచాలి.
- ప్యూరిఫైర్డ్ నీళ్లు పిల్లలకి తాగించాలి. లేకుంటే నీటిని కాచి వడబోసి తాగించాలి. దీని వల్ల సాధ్యమైనంత వరకు పిల్లల జోలికి వ్యాధులు దాదాపు రావు.
- ఇంట్లోని కూలర్లు, ఫ్లవర్‌వాజ్‌లను శుభ్రంగా ఉంచాలి. ఏ.సి.లను వానాకాలం వాడకపోవటం మంచిది. ఇక పిల్లల పాదాలను శుభ్రంగా ఉంచాలి. దీంతో పాటు పిల్లల షూస్‌ని క్లీన్‌గా ఉంచాలి.
- వర్షాకాలంలో లైట్ కాటన్, లూజ్ క్లోత్స్‌ని పిల్లలకి వేయాలి. పిల్లలు బయట ఆడుకొని వచ్చాక శుభ్రపరచాలి.
- వానాకాలంలో పిల్లల గోర్లలో చేరుకున్న మట్టిని క్లీన్ చేయాలి. ఎందుకంటే పిల్లలు తరచూ వేళ్లను నోట్లో పెట్టుకోవడం వల్ల కడుపునొప్పి సమస్యలు వస్తాయి... మొత్తానికి వానాకాలం వచ్చే వ్యాధుల బారినుండి పిల్లల్ని కాపాడాలంటే ముందు జాగ్రత్తలే శరణ్యం.

---

# అమ్మాయిలూ... ఆలస్యం వద్దు

**గడియారంతో పరుగులు పెట్టందే కెరీర్‌లో దూసుకెళ్లడం కష్టమే! కానీ ఆ క్రమంలో బయొలాజికల్ క్లాక్ దెబ్బతింటుందేమో గమనించారా? మరీ ముఖ్యంగా అమ్మాయిలు ఈ విషయంలో అప్రమత్తంగా లేకపోతే... గర్భధారణ, ప్రసవ సమస్యలు తప్పవు!**

మరీ చిన్న వయసులో 14 నుంచి 18 ఏళ్లలోపు గర్భం దాల్చినా కష్టమే! 30 ఏళ్లు దాటిన తర్వాత గర్భం దాల్చినా క్లిష్టమే! పెళ్లీడుకు తగిన వయసు 20 నుంచి 25 ఏళ్లు. ఈ వయసు కంటే ముందు గర్భాశయం పూర్తిగా వికసించి ఉండదు. గర్భం దాల్చడానికి తగినట్టుగా శరీరం ఎదిగి ఉండదు. 20 నుంచి 25 ఏళ్ల వయసులో నాణ్యమైన అండాలు విడుదలవుతాయి. తద్వారా ఆరోగ్యకరమైన బిడ్డ పుట్టే వీలుంటుంది. 25 ఏళ్లు దాటినప్పటి నుంచి అండాల నాణ్యత సన్నగిల్లడం మొదలవుతుంది. కాబట్టి ఆరోగ్యకరమైన పిల్లలు కావాలని కోరుకునేవారు 30 ఏళ్లలోపే బిడ్డకు జన్మనివ్వాలి. వ్యక్తిగత కారణాలరీత్యా గర్భం దాల్చడాన్ని వాయిదా వేయాలనుకుంటే, అండాలను ఎగ్ బ్యాంక్‌లో నిల్వ చేసుకోవాలి. ఆ తరువాత అవసరమైనప్పుడు గర్భం దాల్చవచ్చు.

### ఆరోగ్యకరమైన జీవనశైలి కీలకం

వేళకు నిద్ర, ఆహారం, వ్యాయామం గర్భధారణకు ఉపకరించే అంశాలు. భార్యాభర్తల్లో ఎలాంటి శారీరక అనారోగ్యం లేకపోయినా పిల్లలు కలగకపోవడానికి కొన్ని కారణాలున్నాయి. సమతులాహారం, క్రమం తప్పని వ్యాయామం, రోజుకు 8 గంటల నిద్ర.... వీటిని అనుసరించకపోతే శరీర జీవక్రియలు క్రమం తప్పుతాయి. నెలసరి సమస్యలు తలెత్తుతాయి. అండాల విడుదల అటకెక్కుతుంది. దాంతో గర్భం దాల్చే అవకాశాలు సన్నగిల్లుతాయి. కాబట్టి వేళకు పోషకాహారం తీసుకుంటూ, కంటి నిండా నిద్రపోతూ, రోజుకి కనీసం 30 నిమిషాలపాటు వ్యాయామం చేస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి.

### బయొలాజికల్ క్లాక్ దెబ్బతిందా?

పగటి వేళను నిద్రకు కేటాయిస్తూ, రాత్రి వేళ డెస్కులకు అతుక్కుపోయి పని చేసే ఉద్యోగినుల బయొలాజికల్ క్లాక్ అస్తవ్యస్తం అవడం సహజం. ఫలితం... నెలసరి స్రావాల్లో హెచ్చుతగ్గులు, తేదీల్లో తారుమార్లు. బయొలాజికల్ క్లాక్ పనితీరు దెబ్బతింటే శరీరంలో హార్మోన్ల విడుదలలోనూ అవకతవకలు చోటు చేసుకుంటాయి. దాంతో నెలసరి క్రమం తప్పుతుంది. దాంతో గర్భం దాల్చే అవకాశాలు తగ్గుతాయి.



గర్భం నిలవకపోవడం, పదే పదే గర్భస్రావం జరగడం నేటి యువతులు ఎదుర్కొంటున్న అతి ప్రధాన సమస్య. ఈ సమస్యను వైద్య పరిభాషలో 'ఎంబ్రియో ఎలర్జీ' అంటారు. ఈ ఎలర్జీ కలిగిన వారి శరీరం అండాన్ని రిజెక్ట్ చేస్తుంది. దాంతో గర్భం దాల్చినా నెలసరి ఆగిపోదు. అండం గర్భాశయంలో నాటుకోకపోవడం మూలంగా గర్భం దాల్చినా, నెలసరి స్రావంతో పాటు పిండం బయటకు వచ్చేస్తుంది. ఇలా జరుగుతున్న విషయం ఎవరంతట వాళ్లు గ్రహించలేనంత సహజంగా జరిపోతూ ఉంటుంది. నెలసరి క్రమం తప్పక వస్తున్నప్పటికి, ఎటువంటి గర్భనిరోధక పద్ధతులూ పాటించకుండా ఏడాదిపాటు కాపురం చేసినా పిల్లలు కలగకపోతే వైద్యుల్ని సంప్రతించి ఎంబ్రియో ఎలర్జీ ఉందేమో నిర్ధరించుకోవాలి.

### గర్భం మధుమేహం

గర్భం దాల్చినప్పుడు మధుమేహం తలెత్తితే దాన్ని 'జెస్టేషనల్ డయాబెటిస్' అంటారు. గర్భం దాల్చే సమయానికే మధుమేహం ఉన్నా, లేకపోయినా ఈ స్థితి ఎవరికైనా తలెత్తవచ్చు. మరీ ముఖ్యంగా తల్లితండ్రులకు మధుమేహం ఉంటే, ఆ యువతులు గర్భం దాల్చినప్పుడు, జెస్టేషనల్ డయాబెటిస్‌కు గురయ్యే అవకాశాలు ఎక్కువ. ఒకసారి ఈ సమస్యకు గురయితే, ఆ మహిళలు జీవితాంతం మధుమేహంతో బాధపడవలసి ఉంటుంది. పుట్టే బిడ్డ కూడా అధిక బరువుతో పుట్టే అవకాశాలుంటాయి.

### అధిక రక్తపోటు ఉంటే?

అధిక రక్తపోటు ఉన్న మహిళలు గర్భం దాల్చినప్పుడు కచ్చితంగా రక్తపోటు పెరుగుతుంది. ఇలాంటి మహిళలు కూడా గర్భం దాల్చింది మొదలు వైద్యులను సంప్రతిస్తూ రక్తపోటును అదుపులో ఉంచుకోవాలి. అలాగే మూత్రపిండాలు, కాలేయం పనితీరులను పరిశీలించుకుంటూ ఉండాలి. అధిక రక్తపోటు ఉండి గర్భం దాల్చిన మహిళలకు మూర్ఛ వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువ. కాబట్టి వైద్యుల పర్యవేక్షణలో ఉంటూ, అవసరమైన పరీక్షలు చేయించుకుంటూ జాగ్రత్తగా మెలగాలి.

### వరుస గర్భస్రావాలు

గర్భం దాల్చిన మూడు వారాల్లోపే కొందరికి గర్భస్రావం అయిపోతూ ఉంటుంది. ఇలాంటప్పుడు గర్భం దాల్చింది మొదలు వైద్యుల పర్యవేక్షణలో ఉంటూ, అవసరమైన పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకుంటూ అప్రమత్తంగా ఉండాలి. థైరాయిడ్ స్రావంలో అవకతవకలు, రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువ ఉండడం, క్రోమోజోమల్ డిజార్డర్లు.... మొదలైన సమస్యలు ఉన్నాయేమో వైద్యులు పరీక్షించి తదనుగుణ చికిత్సను అందిస్తారు. 'యాంటీబాడీ సిండ్రోమ్' వల్ల కూడా అబార్షన్లు కలగవచ్చు. ఈ సమస్యలకు చికిత్సలున్నాయి. కాబట్టి వరుసగా గర్భస్రావం అవుతూ ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల్ని కలవాలి.

---

# చినుకుల్లో చకచకా!

**వర్షంలో చెప్పులు తడిస్తే చికాకు అనిపిస్తుంది. అలాగని చెప్పులు లేకుండా అడుగు బయట పెట్టలేం. మనకు ఇష్టమైన చెప్పుల్నీ ఈ వర్షాల్లో వేసుకోలేము. ఈ సీజన్‌లో ఎలాంటి చెప్పులు వేసుకోవాలి? పాదాల సంరక్షణ పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

**జెల్లీషూస్:** ఒకప్పటి స్టయిలే ఇది! జెల్లీషూస్‌ను కాలేజీ అమ్మాయిలు మొదలుకొని గృహిణుల వరకు అందరూ ఇష్టపడేవారు. అయితే అప్పట్లో భిన్నమైన రంగుల్లో, స్టయిల్స్‌లో దొరికేవి కావు. ఇప్పుడు మార్కెట్‌లో రోజుకొక డిజైన్‌తో దర్శనమిస్తున్నాయివి. జెల్లీషూస్ వర్షాకాలంలో భలే సౌఖ్యం. ఒకవేళ నీళ్లలో తడిచినా ఫర్లేదు. క్షణాల్లో తేమ ఆరిపోతుంది. షూస్‌కు పైన రంధ్రాలు ఉంటాయి కాబట్టి కాళ్లకు గాలిసోకి.. తేమతో వచ్చే ఇన్‌ఫెక్షన్లు రావు. నీళ్లలో నడిచినా షూస్ పాడవ్వవు.

**గమ్‌బూట్స్:** ఈ సీజన్‌లో ఎప్పుడు వర్షం వస్తుందో ఊహించలేము. ఏ లెదర్ చెప్పులో వేసుకుంటే పాడైపోతాయి. స్లిప్పర్స్ అయితే జారే ప్రమాదం ఉంది. అందుకే గమ్‌బూట్స్ తొడిగితే ఏ సమస్యా ఉండదు. ఇవి మెత్తటి ప్లాస్టిక్, ఫైబర్‌లతో తయారవుతాయి. కాబట్టి నీళ్లలో గంటలకొద్దీ నానినా ఏ ఢోకా ఉండదు. రబ్బరుకు నీటిని పీల్చుకునే గుణం ఉండదు. తెగిపోవడమూ అరుదు. ఇంట్లో ఒక జత గమ్‌బూట్స్ ఉంటే మంచిది. వరుసగా వానలు పట్టుకున్నప్పుడు.. ఇవెంతో ఉపకరిస్తాయి. అందులోను వీటి ధర కూడా చాలా చౌక.

**ఫ్లోటర్స్:** వర్షాకాలంలో కాలేజీ అమ్మాయిలు.. తమకు ఇష్టమైన చెప్పులు వేసుకునే అవకాశం ఉండదు. అలాగని వర్షాకాలంలో రబ్బరు చెప్పులు వేసుకోవడమూ ఇష్టం ఉండదు. అందుకే ట్రెండీ, స్టయిల్స్‌ను కోరుకునే వారు ఫ్లోటర్స్‌ను ఎంచుకోవచ్చు. పాదానికి బెల్టు బిగుతుగా ఉంటుంది కాబట్టి.. వేగంగా నడిచేందుకూ ఇబ్బంది ఉండదు.

**యొ జెలో శాండిల్స్:** ఒక ప్రత్యేకమైన సింథటిక్‌తో తయారుచేసిన చెప్పల్స్ ఇవి. చూసేందుకు అద్భుతమైన



షైనింగ్‌తో కనిపిస్తాయి. వీటిని ఎంచక్కా వర్షాకాలంలో వాడుకోవచ్చు. జెలోశాండిల్స్‌ను వీలైనంత వరకు వేడి తగిలే ప్రాంతంలో ఉంచకూడదు. బ్రష్‌తో పాలిష్ చేయొద్దు. పొడిబట్టతోనే తుడవాలి. వీటిలో హైహీల్స్ చెప్పులు కొనకపోవడమే మేలు. ఒక్కోసారి జారే ప్రమాదం ఉంది. సల్వార్‌కమీజ్, పంజాబ్‌డ్రెస్, జీన్స్‌ప్యాంట్లలోకి జెలో శాండిల్స్ అదుర్స్!

**ఆక్వావేవ్ వాటర్ షూస్:** తొడుక్కోవడం, వదలడం బహు తేలిక. వర్షాకాలంలో సముద్రతీర ప్రాంతాల్లోని బీచ్‌లు లేదంటే నదుల వద్దకు వెళ్లినప్పుడు, స్విమ్మింగ్ పూల్స్ దగ్గరా ఎంతో ఉపకరిస్తాయి. ఈ షూస్‌తో మెత్తటి ఇసుకలోను, తడిమట్టిలోను నడవడం సులభం. షూస్ అడుగుభాగంలోని రబ్బర్ టెక్చర్ వల్ల నడకకు పట్టు లభిస్తుంది. జారిపడే అవకాశమే ఉండదు.


**ఫ్లిప్‌ఫాప్:** మనం రోజు వేసుకునే స్లిప్పర్స్‌లాంటివే ఇవి. మన చెప్పుల స్టాండ్‌లో.. ఫ్లిప్‌ఫాప్ చెప్పులు సైతం ఒక జత తప్పనిసరి. వర్షంలో టక్కున బయటికి వెళ్లాల్సి వస్తే.. వీటిని వేసుకోవచ్చు. ఇంట్లోనూ వాడుకోవచ్చు. కేవలం వర్షాకాలంలోనే కాకుండా అన్ని సీజన్లలోను ఆల్‌ఇన్‌వన్‌లా పనికొస్తాయి.

### ఎలాంటివి వేసుకోకూడదు?

వర్షాకాలంలో కాన్వాస్ షూస్ జోలికి వెళ్లకండి. తడి పట్టుకుంటే ఒక పట్టాన వదలవు. మూడునాలుగుసార్లు వర్షంలో తడిస్తే ఇక పనికిరావు. పడేయాల్సిందే!

ఫార్మల్ షూస్, లెదర్ షూస్‌లను కూడా వాడకపోవడం మేలు. తోలుతో తయారైనవి కాబట్టి నీళ్లకు తడిస్తే త్వరగా దెబ్బతింటాయి. అందులోను దుర్వాసనను వెదజల్లుతాయి. తద్వార ఇన్ఫెక్షన్లు రావొచ్చు.

సాక్స్‌లు లేని షూకు ప్రాధాన్యం ఇవ్వాలి. వర్షంలో సాక్సులు నానిపోయి.. చికాకు తెప్పిస్తాయి. తడి వల్ల కాళ్లు నవ్వలుపెట్టి.. ఎర్రటి నీటి బొబ్బలు వచ్చే ప్రమాదం ఉంది. హైహీల్స్ అస్సలు వేసుకోవద్దు. వర్షంలో రోడ్లు తడిచిపోతాయి. సహజంగానే హైహీల్స్ చెప్పులతో నడకే ఇబ్బంది. అలాంటిది వర్షాల్లో జారే ప్రమాదం లేకపోలేదు.





అండమాన్ నికోబార్... 300 దీవుల సమూహం! ఇంతకు ముందు అందులోని 29 దీవుల సందర్శనకు అనుమతి లేదు ఆ దీవులు ఎలా ఉంటాయోనన్న సందర్శకుల ఆరాటం ఇప్పుడు తీరబోతోంది అయితే ఈలోగానే వాటిలో ప్రవేశంపై పెద్ద దుమారం...ప్రకృతి సౌందర్యాన్ని తనలో నింపుకొని ప్రశాంతతకు చిరునామా అయిన ఈ దీవుల్లో చిన్న అలజడి రేగింది. వివాదం చెలరేగింది. ఇప్పుడీ దీవులు వార్తల్లోకి ఎక్కాయి. నిజానికి ఆ 29 దీవులే కాదు... అండమాన్ నికోబార్ దీవుల్లో చూడచక్కని ప్రదేశాలు ఎన్నో ఉన్నాయి. వాటిలో కొన్ని...

# భూలోక స్వర్గం...

# అండమాన్ నికోబార్ దీవులు

### స్వేచ్ఛకు సంకెళ్లేసిన చోట!

చాలా ఏళ్ల క్రితం మలయాళ నటుడు మోహన్‌లాల్ నటించిన 'కాలాపానీ' సినిమా గుర్తుండే ఉంటుంది. ఓ కారాగారంలో స్వాతంత్ర్య సమరయోధులను బంధించి ఆంగ్లేయులు నానా చిత్రహింసలు పెడతారు. పోర్ట్‌బ్లెయిర్‌లోని 'సెల్యులార్ జైల్'లో అప్పట్లో జరిగిన అరాచకాలనే ఈ సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించారు. పైఎత్తు నుంచి చూస్తే సైకిల్ చక్రం ఆకారంలో కనిపించేలా ఈ జైలును డిజైన్ చేశారు. ఇంత భారీ జైలును నిర్మించడానికి ఆంగ్లేయులకు ఏకంగా పదేళ్లు పట్టింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన చాలా ఏళ్ల తర్వాత రెండు భవనాలు కూలిపోవడంతో ఈ కారాగారాన్ని మూసివేశారు. 1979లో కేంద్ర ప్రభుత్వం ఈ జైలును మ్యూజియంగా మార్చింది.

### ఎన్నెన్నో వర్ణాలు!

ఎన్నో రంగురంగుల పువ్వుల్లాంటి పక్షులు ఏకమై చేసే కిలకిలారావాలు, మరోవైపు పచ్చదనం పరుచుకొని అరణ్యాలను తనలో ఇముడ్చుకున్న పర్వతాలు... ఇదంతా చిడియా టపు దీవి గురించి పదాల్లో బంధించడానికి చెప్పే చిన్న ప్రయత్నం మాత్రమే. ఇక్కడ మొత్తం 46 రకాల పక్షి జాతులు చేసే సందడి అంతా ఇంతా కాదు. ఈ ప్రాంతంలో చూడదగ్గ ఆకర్షణ చిడియా టపు బయొలాజికల్ పార్క్.

**ఎలా వెళ్లాలి:**

పోర్ట్ బ్లెయిర్ నుంచి 25 కి.మీ దూరంలో ఉంది. రోడ్డు మార్గంలో వెళ్లచ్చు.

### ఆనందంతో మనసు లాక్ కావాల్సిందే!

ఏనుగులతో కలిసి సముద్రంలో ఈత కొట్టాలని ఉందా? ఆసియాలోనే చూడచక్కని సాగరతీరంగా పేరొందిన దీవుల్లో జలకాలాడాలని ఉందా? అయితే అందుకు హ్యావ్‌లాక్ దీవులు సిద్ధంగా ఉన్నాయి. ప్రకృతిని తనివితీరా ఆస్వాదించాలనుకునేవారికి ఇవి సరైన ఆప్షన్. అక్కడ బాగా డిమాండ్ ఉన్న బీచ్‌లలో రాధానగర్ బీచ్ ఒకటి. అక్కడ ఏనుగులపై సవారీ కూడా చేయవచ్చు.

**ఇంకా చూడదగ్గవి:**

నీల్ ఐలాండ్, బ్యారెన్ ఐలాండ్, కాలా పథర్ బీచ్.

**ఎలా వెళ్లాలి:**

ప్రతి రోజు కోల్‌కతా, ఢిల్లీ, చెన్నైల నుంచి అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్ట్‌బ్లెయిర్‌కు విమాన సర్వీసులు అందుబాటులో ఉంటాయి. పోర్ట్‌బ్లెయిర్‌కు అంతర్జాతీయ విమానసర్వీసులు లేవు. ఎవరైనా సరే, భారత్‌లో దిగి, వెళ్లాల్సిందే. పోర్ట్‌బ్లెయిర్ నుంచి హ్యావ్‌లాక్ దీవులకు బోటులో చేరుకోవాలి. ప్రైవేటు సర్వీసులే కాదు ప్రభుత్వం కూడా ఈ బోట్లు నడుపుతోంది.

### పాత జైలు... చెరగని జ్ఞాపకాలు!

బ్రిటిషువారు మన దేశాన్ని నెమ్మదిగా ఆక్రమించుకుంటున్న కాలమది. 1789లో బ్లెయిర్ అనే లెఫ్టినెంట్ 'వైపర్' అనే ఓడలో ఈ దీవిని చేరుకొన్నాడు. సముద్రపు దొంగలతో పోరాడటానికి అతను ఎంచుకున్న దీవుల్లో ఇది కూడా ఒకటి. ఆ తర్వాత కాలక్రమంలో యుద్ధఖైదీలను, నేరస్థులను బంధించడానికి ఆంగ్లేయులు మొదట ఈ దీవినే ఎంచుకున్నారు. ఆ తర్వాత కొంతకాలానికి పోర్ట్‌బ్లెయిర్ సమీపంలోనే 'సెల్యులార్ జైల్' ను నిర్మించి, ఖైదీలను అక్కడికి తరలించడంతో ఇది 'ఓల్డ్ జైల్'గా చరిత్రలోకి ఎక్కింది. బ్లెయిర్ ప్రయాణించిన ఓడ పేరునే ఈ దీవికి పెట్టడం విశేషం.

**ఎలా వెళ్లాలి:** పోర్ట్ బ్లెయిర్ నుంచి వైపర్ దీవికి ఫెర్రీ సర్వీసులు ఉన్నాయి

### దెయ్యాల దిబ్బ

ఆ దీవి జనసంచారం లేకుండా నిశబ్దంగా ఉంటుంది. అక్కడికి వెళితే ఆనాటి ఆనవాళ్లు పలకరిస్తాయి. చరిత్రను వివరిస్తాయి. ఒకప్పుడు బ్రిటిష్ పాలనలో పాలనా పరంగా ఎంతో గుర్తింపును సొంతం చేసుకుంది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్ దీవిని తన యుద్ధ స్థావరంగా మార్చుకుంది. శత్రువుల బారిన పడకుండా అనేక బంకర్లనూ నిర్మించింది. అక్కడికి వెళితే ఇవి కూడా చూడొచ్చు. ఎవరూ నివాసం ఉండరు కాబట్టి 'దెయ్యాల దిబ్బ' అని కూడా పిలుస్తారు.



**ఎలా వెళ్లాలి:** అండమాన్‌లోని రాజీవ్‌గాంధీ వాటర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నుంచి ఫెర్రీలో 15 నిమిషాలు ప్రయాణిస్తే చాలు.

**చూడదగ్గవి:** దీని దగ్గర్లోనే మౌంట్ హరియత్ జాతీయ పార్క్ ఉంది.

అడవుల్లోకి వెళ్లాలనుకున్నవారు ముందుగా అటవీ అధికారులను సంప్రతించి, అనుమతి తీసుకోవాలి.

### సాహసం చేయరా డింభకా!

1859లో బ్రిటీషువారికీ, స్థానికులకూ యుద్ధం జరిగింది. ఆ ప్రదేశంలోనే ఈ వాటర్ కాంప్లెక్స్‌ను నిర్మించారు. ఒక్కసారి అండమాన్ వెళ్లినవారు తప్పనిసరిగా సందర్శించాలన్న ప్రదేశాల్లో రాజీవ్‌గాంధీ వాటర్ కాంప్లెక్స్ ఒకటి. వాటర్ స్కీయింగ్, ప్యాడిల్ బోట్స్.... ఇలా రకరకాల సాహస క్రీడల్లో మునిగి తేలాలనుకునే వారికి ఇది బెస్ట్ చాయిస్!

ఎలా వెళ్లాలి: వారంలో అన్ని రోజులూ తెరిచి ఉండే ఈ వాటర్ కాంప్లెక్స్‌కు వెళ్లాలంటే సెంట్రల్ పోర్ట్ బ్లెయిర్ నుంచి రోడ్డు మార్గంలో 30 నిమిషాల ప్రయాణించాలి.

### ఆనాటి ఆనవాళ్లు... ఈనాటి గుర్తులు

అండమాన్ ప్రజలు, వారి చరిత్ర ఏమిటి? మన వాళ్లకే అంతగా తెలీదు. ఇక విదేశీయులకు అంత అవగాహన ఎందుకు ఉంటుంది? రకరకాల తెగల మనుషులు, అడవుల్లో తిరుగాడే జంతువులు, సముద్ర గర్భంలోని జీవజాతులు... ఇలా అండమాన్ చారిత్రక, భౌగోళిక సమాచారాన్ని చెప్పడానికి పోర్ట్ బ్లెయిర్‌లోనే ఓ మ్యూజియం ఉంది. దీని పేరు 'సముద్రికా నేవల్ మ్యూజియం'. భారత నావికాదళం ఈ మ్యూజియంను ఏర్పాటు చేసింది. ఇక్కడి అక్వేరియంలో రకరకాల సముద్ర జీవులను చూసే అవకాశం ఉంది. కొన్నాళ్ల క్రితం ఓ తిమింగలం పిల్ల ఒడ్డుకు కొట్టుకొని వచ్చింది. అప్పటికే చనిపోయి ఉంది. అది చాలా భారీ పరిణామంలో ఉండడంతో దీని కళేబరాన్ని భద్రపరిచి, సందర్శనకు ఉంచారు.

### ఆ 29 దీవులే ఎందుకు?

తరతరాల సంస్కృతి, అస్తిత్వం కాపాడుకోవడానికి నిత్యం ఎక్కడో చోట సంఘర్షణ జరుగుతూనే ఉంటుంది. అండమాన్ నికోబార్ లలో 29 దీవుల పరిస్థితి ఇంతే. ఇప్పటికీ అక్కడ నివసిస్తున్న తెగల ప్రజలతో ప్రపంచానికి సంబంధం ఉండదు. బయటివారిని అడుగుపెట్టనివ్వరు. వారి లోకం వారిది. ఆ తెగల ప్రజలు తమ ప్రపంచాన్ని తామే ఆవిష్కరించుకొని జీవిస్తున్నారు. అందుకే భారత ప్రభుత్వం కూడా అసాధారణ పరిస్థితులను మినహాయిస్తే తప్ప అక్కడికి ఎవరినీ పంపడానికి ఒప్పుకోదు. అధికారులు కూడా ఆ దీవుల్లోకి వెళ్లే సాహసం చేయరు. 1963లో జారీ చేసిన ఆదేశాల్లో 'రిస్ట్రిక్టెడ్ ఏరియా పర్మిట్' ద్వారా ఈ 29 దీవుల్లో విదేశీయుల ప్రవేశాన్ని ప్రభుత్వం నిషేధించింది. ఒకవేళ వెళ్లాలనుకుంటే అక్కడి ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సిందే.

2022వ సంవత్సరం వరకూ ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి. కానీ హఠాత్తుగా వీటిని రద్దు చేసి, పర్యాటక అభివృద్ధి పేరుతో కొత్త విధానాలను అమలు చేయడం విమర్శలకు తావిస్తోంది. కొంత కాలం క్రితం ఈ 29 దీవుల్లో నార్త్ సెంటినల్ దీవికి సంబంధించిన వీడియో ఒకటి అంతర్జాలంలో హల్‌చల్ చేసింది. అక్కడికి ప్రవేశించడానికి ప్రయత్నించిన కొంత మందిని అక్కడి ప్రజలు దాడి చేయడం స్పష్టంగా ఆ వీడియోలో రికార్డ్ అయింది. ఇలాంటి నిర్ణయాన్ని తీసుకునేటప్పుడు పర్యాటకుల క్షేమాన్ని, అక్కడి ప్రజల జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకోవాలి అని పర్యావరణ, జీవపరిరక్షణ వాదులు సూచిస్తున్నారు.

# ఇలా రెడీ అవ్వండి!

**టూర్ సాఫీగా, సుఖంగా సాగిపోతేనే ఆ ఆనందం నాలుగు కాలాలు నిలిచి ఉంటుంది. మధ్యలో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే చేదు జ్ఞాపకంగా మిగిలిపోతుంది. ముందుగా ప్లాన్ చేసుకుంటే చిన్న చిన్న ఇబ్బందులు వచ్చినా అధిగమించవచ్చు. దానికోసం ఈ చిట్కాలు...**

- ప్రయాణంలో కొన్నిసార్లు అనుకోని ఇబ్బందులు తలెత్తుతాయి. అలాంటప్పుడు కలత చెందకండి.
- మనం ఎంత ప్లాన్ చేసుకున్నా కొన్ని విషయాలు మన చేతుల్లో ఉండవనే విషయాన్ని అర్థం
- చేసుకోండి. ప్రయాణాలు చేసేవాళ్లకి ఉండాల్సిన ముఖ్యమైన లక్షణం ఓపిక. అనుకోకుండా ఎదురయ్యే ఇబ్బందులను చూసి ఆందోళన చెందకండి.
- టూర్‌కు బయల్దేరటానికి వారం ముందుగానే అవసరమైన వస్తువుల జాబితాను తయారుచేసుకోండి. ముఖ్యంగా అవసరమైన వస్తువులు ఏవైనా గుర్తుకు రాగానే కాగితం మీద రాసిపెట్టుకోండి.
- ఎలక్ట్రానిక్స్, మందులు, టూత్ బ్రష్, అదనంగా ఒక జత లోదుస్తులను ప్యాక్ చేసుకోండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. సమయం ఆదా అవుతుంది.
- కెమెరా బ్యాటరీలను మూడు జతలు అదనంగా తీసుకువెళ్లండి. దీనివల్ల మధ్యలో బ్యాటరీలు డెడ్ అయినా ఇబ్బంది పడకుండా ఫోటోలు తీసుకోవచ్చు.
- పాస్‌పోర్ట్, విమానం టిక్కెట్స్‌లాంటి ముఖ్యమైన కాగితాల జిరాక్స్ కాపీలను విడిగా ఉంచుకోండి. ఒరిజినల్స్ పోయినా సమస్య లేకుండా ప్రయాణం చేయవచ్చు.
- బీచ్ టూర్‌కు వెళుతున్నట్టయితే ఒక స్విమ్‌సూట్‌ను బ్యాగ్‌లో సర్దుకోండి.
- ముందుగానే వెళ్లాల్సిన దారి, ప్రయాణ ఛార్జీల గురించి తెలుసుకోవాలి. ప్లాన్ చేసుకోవటం సులభమవుతుంది.
- మీరు టూర్‌కు వెళ్లే ప్రాంతంలోని స్థానిక భాషలో 'ప్లీజ్', 'థాంక్యూ', 'ఐయాం సారీ' లాంటి మాటలు నేర్చుకోండి. మీతో వాళ్లకు పరిచయం లేకపోయినా వాళ్ల భాషలో పలకరిస్తే సంతోషపడతారు. అవసరం వస్తే ఆదుకుంటారు.




# రండి, పర్యటించండి.. రూ.7 వేలు పొందండి!

ఏదైనా పర్యటక ప్రాంతానికి వెళ్తే చేతి చమురు వదులుతుంది. కానీ, అక్కడ మాత్రం పైసా చెల్లించక్కర్లేదు. పైగా, వాళ్లే మనకు రూ.7 వేలు ఇస్తారు. బాగుంది కదూ ఆఫర్!

"రండి బాబు రండి.. ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టకుండా మా ప్రాంతంలో పర్యటించండి. ఉచితంగా బస చేయండి" అని దండోరా వేసి మరీ పిలుస్తున్నారు. అంతే కాదండోయ్.. ఆ ప్రాంతంలో పర్యటిస్తే వారే తిరిగి మీకు 100 డాలర్లు (సుమారు రూ.7వేలు) ఇస్తారట. ఈ ఆఫర్ ఏదో బాగుందే ఓసారి వెళ్లొస్తే పోలే అనుకుంటున్నారా?

అయితే, అమెరికాలోని కాలిఫోర్నియా సమీపంలో గల సాన్ లూయిస్ ఒబిస్పోకు వెళ్లాల్సిందే. ఎస్ఎల్వో (SLO)గా పేరొందిన ఈ ప్రాంతం లాస్ ఏంజిల్స్, సాన్ ఫ్రాన్సిస్కో నగరాలకు మధ్యలో ఉంది. 2011లో జరిగిన 'ది ఓప్రా విన్ఫ్రే షో'లో అమెరికాలోనే అత్యంత సంతోషకరమైన పర్యాటక ప్రాంతంగా ఎస్ఎల్వో గుర్తింపుపొందింది. పర్యటకులను ఆకట్టుకోవడంలో భాగంగా రెండు రాత్రులు అక్కడ బస చేసేవారికి 100 డాలర్లు ఇస్తామని ప్రకటించింది. ఈ అవకాశం జనవరి 1 నుంచి మార్చి 31 వరకు అందుబాటులో ఉంటుంది. ఇందుకు సంబంధించిన అన్నిరకాల ఆధారాలు చూపిస్తేనే ఈ నజరానా ఇస్తారు. మరి ఇంకెందుకు ఆలస్యం.. ఈ మధ్య కాలంలో అమెరికా పర్యటన ఉంటే తప్పకుండా ఈ అవకాశాన్ని తప్పకుండా సద్వినియోగం చేసుకోండి.





# కేజ్రీవాల్‌కు మరోమారు ఇడి సమన్లు


### 2న హాజరు కావాలని ఆదేశాలు

**న్యూఢిల్లీ,జనవరి31(వెలుతురు):** ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మరోసారి సమన్లు జారీచేసింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఇవాళ ఈడీ ఐదోసారీ సమన్లు ఇచ్చింది. ఇప్పటివరకూ ఆయన ఈడీ ఎదుట విచారణకు హాజరుకాని విషయం తెలిసిందే. లిక్కర్ కేసులో మొదటిసారి ఆయన నవంబర్ 2వ తేదీన సమన్లు ఇచ్చింది ఈడీ. ఆపై డిసెంబర్ 21న రెండోసారి, జనవరి 3వ తేదీన మూడోసారి, జనవరి 13వ తేదీన నాలుగోసారి సమన్లు జారీ చేసింది. అయితే పార్టీ వ్యవహారాల పేరిట ఆయన విచారణకు డుమ్మా కొడుతూ వస్తున్నారు. తాజాగా ఐదోసారి నేడు జారీ చేసిన సమన్లలో ఫిబ్రవరి 2వ తేదీన తమ ఎదుట విచారణకు హాజరుకావాలని ఈడీ కోరింది. ఈసారి గనుక ఆయన హాజరు కాకుంటే.. అరెస్ట్ వారెంట్ కోసం ఈడీ కోర్టును ఆశ్రయించవచ్చు.

మరోవైపు తొలి నుంచి ఆయన ఈడీ నోటీసులను బీజేపీ ప్రతీకార రాజకీయ చర్యగా.. సార్వత్రిక ఎన్నికల ముందు జరుపుతున్న కుట్రగా అభివర్ణిస్తూ వస్తున్నారు. అయితే ఇందులో ప్రతీకార రాజకీయాలాంటిదేం లేదని.. మాత్రం దర్యాప్తు సంస్థలు స్వేచ్ఛగా తమ పని తాము చేసుకుంటున్నాయని బీజేపీ చెబుతోంది.

# మూడోసారి ఆసియా క్రికెట్ కౌన్సిల్ ప్రెసిడెంట్‌గా జైషా

**హైదరాబాద్,జనవరి31(వెలుతురు):** హోంమంత్రి అమిత్ షా కుమారుడు, బీసీసీఐ సెక్రటరీ జై షా మూడోసారి ఆసియా క్రికెట్ కౌన్సిల్ ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. ఇండోనేషియా బాలిలో జరిగిన ఏసీసీ వార్షిక సమావేశంలో అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈనేపథ్యంలో జై షాయే ఐసీసీ ప్రెసిడెంట్



అవుతారనే కామెంట్లు నెట్టింట షికార్లు కొడుతున్నాయి. ఈ ఏడాది నవంబర్‌లో ఐసీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జాతీయ పత్రికల్లో వస్తున్న కథనాలను ఫేక్ వార్తలని కొందరు కొట్టి పారేస్తున్నారు. ఎందుకంటే ఐసీసీ ప్రెసిడెంట్ అయితే బీసీసీఐ, ఏసీఐ పదవులకు జైషా రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఏసీసీ పోయినా పర్వాలేదుగానీ, బీసీసీఐను జైషా వదులుకోరని కొందరు కామెంట్ చేస్తున్నారు.ఏసీసీ ప్రెసిడెంట్‌గా జై షా హయాంలో ఆసియాలో క్రికెట్ అభివృద్ధి జరిగిందని బోర్డు సభ్యులు తెలిపారు. ఓమన్, నేపాల్ వంటి దేశాల్లోనూ క్రికెట్ అభివృద్ధికి జైషా కృషి చేశారని వారు కొనియాడారు. ఆసియా ఖండమంతా కూడా క్రికెట్ ను విస్తరించాలని, అన్ని దేశాలు క్రికెట్ ఆడాలని ఈ సందర్భంగా జై షా తెలిపారు.వన్డే ప్రపంచకప్ 2023, టీ 20 ప్రపంచకప్, ఇంకా ఆసియాకప్ ఇవన్నీ కూడా జై షా ఆధ్వర్యంలో దిగ్విజయంగా జరిగాయి. భారత్, పాకిస్థాన్ నుంచే కాదు, శ్రీలంక, బంగ్లాదేశ్ నుంచి ప్రతిభ కలిగిన ఎంతోమంది యువకులు వెలుగులోకి వచ్చారు. ఆర్థికంగా ఏసీసీని బలోపేతం చేసి, ఆదాయాన్ని పెంచడంలో జై షా సక్సెస్ కావడం వల్ల మూడోసారి కూడా ఎంపికయ్యారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రపంచ క్రికెట్ లో ఆర్థికంగా బలోపేతంగా ఉన్న బీసీసీఐ అంతా తన కంట్రోల్‌లో ఉండటం వల్ల, త్వరగా పనులు అవుతాయనే ఉద్దేశంతోనే జై షాను వరుసగా ఎన్నుకుంటున్నారనే కామెంట్లు వినిపిస్తున్నాయి.ఏసీసీ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన జై షాపై సోషల్ మీడియా వేదికగా ప్రశంసల జల్లు కురుస్తోంది. అంతేకాదు దిగ్గజ క్రికెటర్లతో పాటు బీసీసీఐ అధికారులు, పలువురు ఆటగాళ్లు, అభిమానులు జై షాకు అభినందనలు చెబుతున్నారు. ఇతర దేశాల క్రికెట్ బోర్డు అధ్యక్షులు సైతం జైషాను అభినందిస్తున్నారు.

# 2025 హెచ్1బీ వీసాలపై కొత్త నిబంధనలు

**న్యూఢిల్లీ,జనవరి31(వెలుతురు):** హెచ్1బీ వీసాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జరుగుతున్న మోసాలను అరికట్టేందుకు అగ్రరాజ్యం నడుం బిగించింది. ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. 2025 ఆర్థిక సంవత్సరానికి గాను జారీ చేసే వీసాల ఎంపిక ప్రక్రియకు కొత్త నిబంధనలను ప్రకటించింది. ఇకపై ఒక వ్యక్తి.. ఎన్ని దరఖాస్తులు చేసుకున్నా.. ఒకే అప్లికేషన్ గా పరిగణించనున్నారు. రిజిస్ట్రేషన్ల సంఖ్యతో సంబంధం లేకుండా.. దరఖాస్తులు చేసుకున్నవారందరికీ సమానంగా అవకాశాలను కల్పించేందుకు కేంద్రీకృత-ఎంపిక ప్రక్రియ నిర్ణయం తీసుకున్నట్లు అమెరికా పౌరసత్వ, వలస సేవల విభాగం తెలిపింది.

ఈ నిబంధనలను 2025 ఆర్థిక సంవత్సరానికి మొదదలయ్యే వీసాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అమలు చేయనున్నారు. ప్రతి లబ్ధిదారు.. సరైన పాస్ పోర్టు వివరాలు, ప్రయాణ పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలి. తప్పుడు సమాచారం ఇస్తే.. ఆ పిటిషన్లను రిజెక్ట్ చేయడం లేదా డిస్మిస్ చేసే అధికారం ఉంటుంది. అలాగే పాస్ పోర్టు, ఇతర గుర్తింపు వివరాల ఆధారంగా దరఖాస్తుదారుడి రిజిస్ట్రేషన్ ను పరిగణలోకి తీసుకుంటారు. 2025 హెచ్1బీ వీసాల కోసం మొదటి రిజిస్ట్రేషన్ ప్రక్రియ మార్చి 6 నుంచి మొదలై మార్చి 22 వరకూ జరుగుతుంది. ఈ వ్యవధిలో పిటిషనర్లు, సంస్థలు.. రిజిస్ట్రేషన్, దరఖాస్తు ఫీజు చెల్లింపుల కోసం




తప్పనిసరిగా ఆన్ లైన్ అకౌంట్ ను వాడాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 28వ తేదీ నుంచి కంపెనీలు.. వినియోగదారులు అకౌంట్లను తెరుచుకునేందుకు అనుమతివ్వనున్నాయి. ఫామ్ ఐ-129, నాన్ క్యాప్ హెచ్ 1 బీ పిటిషన్ల కోసం ఫామ్ ఐ-907 పత్రాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాల్సి ఉంటుందని వెల్లడించింది.

# నగర సిపి కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సంచలన నిర్ణయం

### పంజాగుట్ట స్టేషన్ సిబ్బంది మొత్తం బదిలీ

**హైదరాబాద్,జనవరి31(వెలుతురు):** హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌ను ప్రక్షాళన చేస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది మొత్తాన్ని మార్చేస్తూ సీపీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ నుంచి హోంగార్డు వరకు మొత్తం 85 మంది సిబ్బందిని హైదరాబాద్ సీపీ బదిలీ చేశారు. భోదన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ వ్యవహారంతో పాటు కీలకమైన విషయాలు బయటకు పొక్కడంపై సీపీ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ ఎస్ఐ మొదలు.. హోంగార్డ్ వరకు సిబ్బందిని బదిలీ చేశారు. 85 మంది సిబ్బందిని ఒకేసారి బదిలీ చేయడం ఇదే మొదటిసారి. నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్ నుంచి కొత్తగా సిబ్బందిని పంజాగుట్టకు నియామకం జరిగింది. కీలకమైన విషయాలు బయటకి పొక్కడంపై ఆగ్రహంగా ఉన్న ప్రభుత్వం.. ప్రజా భవన్‌లోని ప్రభుత్వ సమాచారాన్ని





ఎప్పటికప్పుడు చేరవేస్తున్నారని ఆరోపణలపై బదిలీ వేటు వేసినట్లు సమాచారం. మాజీ ప్రభుత్వ పెద్దలకు సమాచారం చేరవేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో పంజాగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది మొత్తంపై బదిలీ వేటు పడింది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు కొత్త సిబ్బందిని సీపీ కేటాయించారు. నగరంలోని వివిధ పోలీస్‌స్టేషన్ల నుంచి పంజాగుట్ట పీఎస్‌కు కొత్త సిబ్బంది నియమించారు. ఒకే పోలీస్‌స్టేషన్ నుంచి 85 మంది సిబ్బందిని బదిలీ చేయడం ఇదే మొదటి సారి. ఇప్పటికే 82 మందికి కొత్తగా పోస్టింగ్‌లు ఇచ్చారు.

# రక్షణ, అంతరిక్ష రంగంలో కొత్త ఆవిష్కరణలు

### దిగ్విజయంగా ఆదిత్య ఎల్-1 మిషన్‌ను ప్రయోగం

**న్యూఢిల్లీ,జనవరి31(వెలుతురు):** ఆదిత్య ఎల్-1 మిషన్‌ను భారత్ దిగ్విజయంగా ప్రయోగించిందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. భూమి నుంచి 15 లక్షల కిలో మీటర్ల దూరంలో ఉన్న కక్షలోకి ఆదిత్య ఎల్-1 ప్రవేశించిందని ప్రశంసించారు. చంద్రుడి దక్షిణధ్రువంపై దిగిన తొలి దేశంగా భారత్ రికార్డు సృష్టించిందన్నారు. దేశంలో 5జీ నెట్ వర్క్ వేగంగా విస్తరిస్తోందన్నారు. జి20 సమావేశంలో భారత్ విజయవంతంగా నిర్వహించిందని కొనియాడారు. కొత్త పార్లమెంటు భవనంలో తొలిసారి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. కొత్త పార్లమెంటులో తన తొలి ప్రసంగం అని తెలిపారు. రక్షణ రంగం, అంతరిక్ష రంగంలో కొత్త ఆవిష్కరణలు జరిగాయన్నారు. నారీశక్తి వందన్ అధినీయం బిల్లును ఆమోదించుకు న్నామని, నారీ శక్తి వందన్ అధినీయం చట్టం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33 శాతం స్థానాలు కేటాయించామని ఆమె చెప్పారు. ఆసియా క్రీడల్లో భారత్ తొలిసారిగా 107 పతకాలు గెలుచుకుందని, ఆసియా పారా క్రీడల్లో కూడా భారత్ 111 పతకాలు సాధించిందని ముర్ము ప్రశంసించారు. భారత్‌లో తొలిసారిగా నమోభారత్ రైలును ఆవిష్కరించామని, పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా భారత్ ముందుకెళ్తోందని స్పష్టం చేశారు. దేశంలో కొత్త క్రిమినల్ చట్టాన్ని తీసుకొచ్చామని, ఏక భారత్ శ్రేష్ట్ భారత్ నినాదంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. ప్రపంచంలోనే



అత్యుత్తమ బ్యాంకింగ్ వ్యవస్థలో భారత్ ఒకటి అని, ఆత్మనిర్భర భారత్, మేకిన్ ఇండియా మన బలాలు అని, రూ.4 లక్షల కోట్లు వెచ్చించి దేశమంతా తాగునీటి వసతి కల్పిస్తున్నామని, ఉజ్వల కనెక్షన్లు పది కోట్లు దాటాయని వివరించారు. కరోనా సమయంలో 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ అందించామని ముర్ము గుర్తుచేశారు. ఏడు లక్షల ఆదాయం వరకు పన్ను లేకుండా చేశామన్నారు. సామాన్యులకు భారం పడకుండా పన్ను సంస్కరణలు చేపట్టామని స్పష్టం చేశారు.


### రామమందరి ప్రాణప్రతిష్టకు

# వ్యతిరేకంగా దీక్ష

### మణిశంకర్ అయ్యర్ కూతురు వివాదాస్పద పోస్ట్

### జాంగ్‌పుర రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆగ్రహం

**న్యూఢిల్లీ,జనవరి31(వెలుతురు):** అయోధ్యలో రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠపై సోషల్ మీడియాలో కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్



కుమార్తె సురణ్య అయ్యర్ చేసిన పోస్ట్ వివాదం సృష్టిస్తోంది. రామమందిరం ప్రాణప్రతిష్ట సెర్మనీకి వ్యతిరేకంగా తాను నిరసనకు దిగనున్నట్టు జనవరి 20న ఒక ఫేస్‌బుక్ పోస్ట్‌లో సురణ్య పేర్కొన్నారు. దీనిపై దక్షిణ ఢిల్లీ జాంగ్‌పుర రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. పోస్టింగ్‌ల విషయంలో సంయమనం పాటించాలని, లేదంటే వేరే కాలనీకి వెళ్లాలని సురణ్యకు రాసిన ఒక లేఖలో సూచించింది. శాంతిని కోరుకునే లొకాలిటీలో శరణ్య అయ్యర్ 3 రోజుల నిరాహార దీక్ష చేస్తామనడం, విద్వేష పూరిత ప్రసంగం చేయడం దురదృష్టకరం. ఈ లొకాలిటీలో చాలామంది సర్వం కోల్పోయి ఇక్కడకు వచ్చిన పాకిస్థానీయులు ఉన్నారు. ఇలాంటి తరుణంలో ప్రజల మధ్య అపోహలు, విద్వేషాలకు తావిచ్చే చర్యలకు దిగకుండా మంచి సిటిజన్‌గా ఉండాలని మేము కోరుకుంటున్నాం. రాజకీయాల్లో మీరు మంచి అనుకున్నది చేయవచ్చు. కానీ, మీరు మాట్లాడే మాటల వల్ల కాలనీకి చెడ్డపేరు రాకూడదు. ముఖ్యంగా ఈ తరహా ప్రకటనలు, పోస్టులు చేసేటప్పుడు సంయమనం పాటించాలని మిమ్మల్ని కోరుతున్నాం' అని అయ్యర్ కుమార్తెకు ఇచ్చిన నోటీసులో ఆర్‌డబ్ల్యూఏ విజ్ఞప్తి చేసింది. సురణ్య అయ్యర్ చర్యను మణిశంకర్ అయ్యర్ ఖండించాలని, అలా చేస్తే తాము సంతోషిస్తామని ఆర్‌డబ్ల్యూఏ ఆ నోటీసులో పేర్కొంది. అయోధ్యలో ప్రాణప్రతిష్టకు నిరసన తెలుపుతామని చెప్పడం ఉత్తమాభిరుచి కాదని, ముఖ్యంగా సొసైటీకి, కాలనీకి ఏమాత్రం మంచిది కాదని తెలిపింది. ఆర్‌డబ్ల్యూఏ విజ్ఞప్తిని కానీ, కాలనీ ప్రజల మనోభావాలను కాదని నిరసన తెలపాలనుకంటే మాత్రం దయజేసి వేరే కాలనీకి మారాలని కూడా సూచించింది.

### భువనగిరి లోక్ సభ టికెట్ కోసం..

# తీన్మార్ మల్లన్న దరఖాస్తు

### భువనగిరి గెలిచి సోనియమ్మ రుణం తీర్చుకుంటా..

### అవకామిస్తే భువనగిరిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తా..

### కాంగ్రెస్ ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్న

**హైదరాబాద్,జనవరి31(వెలుతురు):** తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ కాంగ్రెస్ నుంచి భువనగిరి ఎంపీకి సీటు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు గాంధీ భవన్ లోదరఖాస్తును ఇచ్చారు. కాంగ్రెస్ టికెట్ ఇస్తే భువనగిరి నుంచి గెలిచి రాహుల్ గాంధీ రుణం తీర్చుకుంటానని చెప్పారు.



దేశ, రాష్ట్ర వ్యాప్తంగా హస్తానికి అనుకూల పవనాలున్నాయి.. ఈ సారి కాంగ్రెస్ తరపున భువనగిరి లోక్ సభ టికెట్ ఇస్తే గెలిచి రాహుల్ గాంధీ రుణం తీర్చుకుంటాను. భువనగిరి లోక్ సభ పార్లమెంట్ పరిధిలో మాస్ ఫాలోయింగ్ ఉన్నందుకు గర్వంగా ఉంది. అందువల్ల కాంగ్రెస్ అధిష్టానం ఈసారి తనకు పార్టీ తరపున ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తుందనే గట్టి విశ్వాసంతో ఉన్నాను. బుధవారం భువనగిరి లోక్ సభ సీటు కోసం గాంధీ భవన్ లో దరఖాస్తు చేశాను. చాన్నాళ్లుగా ప్రజా సమస్యలు,గత బీఆర్ఎస్ వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు చేశాను. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గడీలను బద్దలు కొట్టగల్గాను. మున్ముందు బీఆర్ఎస్ ను భూస్థాపితం చేసేందుకు ఒక బాధ్యతాయుతమైన పదవి ఉంటే బాగుంటుందని భావిస్తున్నాను. అందువల్ల హైకమాండ్ భువనగిరి టికెట్ ఇస్తే.. భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానని తీన్మార్ మల్లన్న వెల్లడించారు.

### హామీలను నెరవేర్చడంలో

# కాంగ్రెస్ విఫలం

### ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విమర్శలు

**హైదరాబాద్,జనవరి31(వెలుతురు):** రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయ్యిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. కందుకూరు మండలం గూడూరు, మాదాపూరు గ్రామాల్లో బుధవారం పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శంకుస్థాపనలు. ప్రారంభోత్సవాలు చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డిసెంబర్ 9న రైతుల ఖాతాల్లో రైతు బంధు డబ్బులు వేస్తామని చెప్పి ఇంకా వేయలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలపై భౌతిక దాడులకు పాల్పడడం దారుణమని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పల్లె ప్రగతి ద్వారా నిధులను మంజూరు చేసి గ్రామాల అభివృద్ధికి కేసీఆర్ ప్రత్యేక చొరువ తీసుకున్నారని వివరించారు. విద్యా, వైద్యానికి నాటి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితా హరి నాథ్‌రెడ్డి, ఎంపీపీ మంద జ్యోతి పాండు, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# వైసిపి రెబల్ ఎమ్మెల్యేలకు మరోమారు నోటీసులు

### 8వతేదీ స్పీకర్ ముందు హాజరు కావాలని ఆదేశాలు

**అమరావతి,జనవరి31(వెలుతురు):** వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అధికారులుమరోసారి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపుపై లిఖిత పూర్వక వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ మేరకు వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలు ఉండవల్లి శ్రీదేవి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలకు బుధవారం మరోసారి నోటీసులు జారీ చేశారు శాసనసభ అధికారులు. వైసీపీ గుర్తుపై గెలిచి.. విప్‌ను దిక్కించిన నలుగురు ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని ఆ పార్టీ చీఫ్ విప్ ప్రసాదరాజు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో.. ఇప్పటికే విచారణకు రావాల్సిందిగా అసెంబ్లీ అధికారులు సదరు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. సోమవారం నాడు విచారణకు హాజరైన ఎమ్మెల్యేలు.. వివరణ ఇచ్చేందుకు తమకు కొంత గడువు కావాలని కోరారు. ఇందుకు నిరాకరించిన స్పీకర్ మూడు వాయిదా తరువాత నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే.. మరోసారి నోటీసులు జారీ చేశారు. ఫిబ్రవరి 5వ తేదీ లోపు లిఖిత పూర్వకంగా వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఫిబ్రవరి 8వ తేదీన ఉదయం 11 గంటలకు స్పీకర్ ముందు హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు. కాగా, మొన్న జరిపిన విచారణలో కొంతమంది సభ్యులు.. తమకు పంపిన సీడీలు, పెన్ డ్రైవ్‌లు ఓపెన్ కావడం లేదని



చెప్పినట్లు నోటీసుల్లో పేర్కొన్నారు అధికారులు. మళ్లీ ఎమ్మెల్యేల పరిశీలన కోసం పెన్ డ్రైవ్‌లు, సీడీలు పంపుతున్నామని స్పీకర్ కార్యాలయం పేర్కొంది. వీటిని ఓపెన్ చేయడంలో ఎలాంటి సాయం అవసరం అయినా శాసనసభ కార్యదర్శి కార్యాలయాన్ని సంప్రదించాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. విచారణకు ఖచ్చితంగా హాజరవ్వాలని ఎమ్మెల్యేలకు నోటీసుల్లో స్పష్టం చేసింది స్పీకర్ కార్యాలయం.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com